శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీరస్తు

విదురనీతి

ఇది

కడియపులంక గ్రామవాసియు

అమలాపురము హైస్కూలునం

దాంధ్రోపాధ్యాయుఁడునగు

మల్లాది సూర్యనారాయణశాస్త్రిచే

రచియింపఁబడి,

కలావతీముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె,

రాజమహేంద్రపరము.

Copy Right.

1902.

Preface.

The great Telugu poet 'Thikkanna' the translator of
ie famous Epic 'Mahabharata', has, for some reason or
ther, left out a portion of 'Uthyogaparva' known as
'ithuranithi' or 'the precepts of Vithura'. It is, however,
code of practical morals replete with wisdom, containing
rinciples of guidance to the various classes of the Hindu
ommunity. At the instance of some of my friends, I have
ndertaken to fill up this gap in the Telugu Bharatha and
ersify the instructive portion of 'Vithuranithi' in the full
ope that it will receive the encouragement it deserves
rom the reading public and the wellwishers of Telugu
iterature.

Moreover, suitable Telugu text books for the 3rd, 4th
nd 5th forms are not many and with a view to add to their
umber meeting all the requirements of the said classes, I
ave published this work with the confidence that the
Department will appreciate my labour and accord permission
o introduce it in recognised schools as a text book for the
lasses for which it is intended, as an incentive, for further
fforts on the part of those like me who work in the field of
vernacular literature.

M. SURYANARAYANA SASTRI,
Assistant Telugu Pundit.
B. H. School
AMALAPURAM.

పీఠిక.

ఓవిద్వచ్ఛ్రేష్ఠులారా.

ఈవిదురనీతియనునీతికావ్యము శ్రీమహాభారతోద్యోగ పర్వమునందలి ప్రజాగర
పర్వాంతర్గతమగు నొకభాగము, దీనిం దిక్కనసోమయాజి కథాసందర్భమునసారముగా

దీనిఁ దెనిఁగించుమనప్పుడు గ్రంథవిస్తరభయమువలన సంగ్రహము చేసెను. అర్థినిం దెనిఁగింపుమని నామిత్రులు కొందఱు ప్రోత్సాహము చేయుటచేఁ దెనిఁగింపసాహసించి పునరుక్తంబుల విసర్జించుట మొదలగు మార్పులతో హూణభాషాధ్యేతలగు బాలురకత్యంతోపయోగం బగునటుల సాధ్యమైనంతవఱకు సులభశైలితో నిర్దుష్టం బగునటుల రచియించితిని. అయినను ప్రమాదపతిత దోషంబులు గలవేని వానిం దెలియఁజేసిన గుణగ్రాహులగు పండితవరుల కత్యంతానందంబుతో వందనంబు లర్పించుచు పునర్ముద్రాపణంబున సవరించుకొనుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు బుధవిధేయుఁడు
వల్లాది సూర్యనారాయణశాస్త్రి

శ్రీరస్తు.

విదురనీతియను నీగ్రంథము నేనామూలాగ్రముగ విమర్శించితిని. ఇందలి కవివరుని కవితామార్దవమును సాహిత్యసారమును తేటతెల్లములగుచున్నవి. ఈకవి సంస్కృతాంధ్ర వ్యాకరణముల నెఱిఁగియుండుటచే నిందలి ప్రయోగములు కవిజనాదరణీయములై యుండును. ఈయన బ్రహ్మశ్రీ చర్లబ్రహ్మశాస్త్రులవారి యొద్దవిద్యాభ్యాసమునొందియు కవితాలతయంకురించి నానాఁటఁగొనసాగి యీతద్గ్రంథకుసుమగుచ్ఛముఁ బ్రసవించినందుకు నాబాల్యమునందీయన నెఱిగినను మిక్కిలి సంతసించుచున్నాఁడను. ఈగ్రంథము ప్రవేశపరీక్షకుఁ గోరువారికి నవశ్యముగ స్వీకరణార్హమగునని నేను చెప్పెదను. దొరతనమువారును దీనినంగీకరించవచ్చును. పెక్కువ్రాయుటవలన సాధ్యమేమి కదా.

[illegible] శేషాద్రి రామశాస్త్రి
[illegible] విద్యాశాల ప్రధానపండితుఁడు

శ్రీరామసహాయము.

సీ. శ్రీయుతవల్లాది శిష్టకులోద్భవుండగు సూర్యనారాయణశాస్త్రి సుకవి
తెనుఁగున విదురనీతిని వ్రాసె [illegible]
జదివిమనంబునఁ జాల సంతసమందితి పాఠశాలల యందుఁ [illegible]
ముగ దీని వాడినఁ బాలురు ముదమున తరగతులను [illegible]
ననితలంచెద శైలియందును రచనను బహుసంభావింపఁ బాలురకుం
దగు లాభకారియై [illegible] విద్యాధికారులు [illegible]
శాలలదీనిని జదివింపఁగాఁ జేసి యిట్టిగ్రంథరచనకుం [illegible]
బ్రోత్సాహమిడి లోకమునకు నుపకారంబు గలుగునట్లొనరింప [illegible]

తే. సర్వసర్వంసహా చక్ర శాసనుండుఁ
గొఱంతలను దీర్చి మేలొనఁగూర్చువాఁడు
భక్తజనపారిజాతమై పరఁగువాఁడు
నీశ్వరుఁడనుగ్రహించి రక్షించుఁగాత.

అమలాపురము బోర్డుహైస్కూలు }
౨౦-౧౨-౦౧ }

చెన్నాప్రగ్గడ లక్ష్మీనరసింహము.
సహాయోపాధ్యాయుఁడు

శ్రీరామ

మల్లాదివంశ్యకవిసత్తమసూర్య పూర్వనారాయణాఖ్య విదుషానుకృతాద్యపద్యై
రాన్ధ్రీకృతా విదురనీతిరియం విదధ్యాద్విద్యార్థి వర్గముద మాత్తగుణాస్తదోషా
యతః॥ మృదుమధురపదాఢ్యా, జాతివృత్తా విపరిణతాపి మనోక్తనీతిరేషా॥
రసికవిబుధయారనోత్తరాలఙ్కృ శిశువిత తేరుప కర్తుమాన్ధ్రివాచి॥

పేరి సుబ్రహ్మణ్యశాస్త్రి,
సంస్కృతపండితుఁడు.
B. H. School.
AMALAPURA

ప్రస్తుతం అమలాపురము హైస్కూలులో సహాయాంధ్రోపాధ్యాయులుగా నున్న బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిచే రచియింపఁబడిన విదురనీతియను పుస్తకము మేము మూలాగ్రంబుగాఁ జదివితిమి ఇయ్యది నిర్దుష్టమగు చక్కని శైలితో చదువరులకు నీతిదాయకముగా నున్నది. ఇక్కవి సంస్కృతాంధ్రంబులయం దారితేరిన పాండిత్యము కలవాఁడు ఇక్కవి మాకు సతీర్థుండగుటచే నేతత్పాండిత్యము మేము విశదముగా నెఱుంగుదుము పాణినీయ వ్యాకరణమునందుఁ గూడ నిక్కవి కృత పరిశ్రముఁడగుటఁ జేసి నున్న వ్యాకరణవిరుద్ధంబులగు పదంబులును లేకమిగుల నిర్దుష్టముగా నున్నదని నొక్కి వక్కాణించుచు నింక నునిట్టి లోకోపకారంబులగు గ్రంథంబులొనర్ప గ్రంథకర్తకు మిగుల బ్రోత్సాహ మొసఁర్చుచున్నారము.

ఇట్లు
కాళీసహస్రాద్యనేక సంస్కృతప్రబంధ కర్తలును
దేవీభాగవతాద్యనేకాంధ్ర ప్రబంధకర్తలును
శతావధానులునగు
తిరుపతి వేంకటేశ్వరులు.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః.

విదురనీతి.

ప్రథమాశ్వాసము.

శ్లో. శ్రీసజ్జ్ఞానమనాదికర్మభవదా బ్రహ్మాండసృష్టిస్థితి
ప్రధ్వంసేషువిధాతృకేశవమహేశాఖ్యైర్జగద్భ్రాంతికృత్
ఆనందాత్మకమద్వితీయమమలం పృథ్వ్యాదిభూతాత్మకం
ధ్యాయామ్యద్య ముముక్షుగమ్య మఖిలవ్యాససంగ్రహం బ్రహ్మతత్.

క. శ్రీపాణినీయపారగు, నౌపనిషదముఖ్యభాష్యయజమానుదయా
రూపునినన్నప్రదుఁజ, ల్లోపాఖ్యబ్రహ్మగురువరోత్తముఁదలఁతున్. ౨

క. శ్రీరామునకున్ సముఁడగు, శ్రీరాముఁడు వెంకమాంబసీతకుసమయా
భూరిదయన్బతిభక్తిని, వారినిమాతాపితృత్వభక్తిభజింతున్. ౩

ఉ. ఏమునికావ్యకన్యఁగనె నీభువినాసుతవేదరూపుఁడౌ
నేమునిపెంచెఁబ్రేమఁ బదునెన్మిదికోశసమంబులొప్పఁగా
నామెగనయ్యెదానెయొగి నర్థమలంకృతు లిచ్చియే కవి
స్వామియునట్టునాశుభవువ్యాసునిఁగొల్చెదఁ గాళిదాసునిన్. ౪

క. భారతమాన్ధ్రించినపుం, భారతిరూపులనుగొలుతు వాగధినాథున్
నారాయణసముఁదిక్కన, గౌరీశోపము నరణ్యఘును నెఱ్ఱకవిన్. ౫

షష్ఠ్యంతములు.

క. శ్రీమంతునకున్ శాంకర, దామోదరరూపునకును దమశమగుణవ
ర్ధామునకు న్నిత్యునకుఁద్ర, యీమంత్రజ్ఞేయునకుమహీనాథునకున్. ౬

అంకితము.

క. అతిసూక్ష్మాణూనునకున్, క్షితిధరవృద్ధునకు సర్వజీవాత్మునకున్
గృతినిసమర్పించెదనే, నతిసంతోషంబుతోడ హరిహరపతికిన్. ౭

వ. అని యిష్టదేవతా వందనంబు లొనరించి నా యొనర్పంబూనిన విదుర నీ
యను నీతికావ్యంబునకుఁ గథాక్రమంబెట్టిదనిన.

క. శ్రీసూర్యమండలాంత, ర్వాసా మానీశహృన్నివాసా సుఖలీ
లాసాదితబహువేషా, యాసర్వజగద్వికాసహరహరనాథా.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లని చెప్పందొడంగె.

శా. శ్రీమంతుండు చతుస్సముద్ర పరిఖోర్వీస్వర్గరక్షైకసు
త్రాముండమ్ ధృతరాష్ట్రుఁడార్యశతపుత్రప్రాభవుండున్ దశా
శామధ్యైకయశుండు యాచకజనాశాకల్పకల్పుండు సు
స్థేముండై సభలోన సంజయునిఁ బిల్పించె పాండవాపత్తుఁడై.

వ. అంత బద్ధాంజలియై యేతెంచి చెంతనిల్చియున్న సంజయునితో ధృతరా
ష్ట్రుం డిట్లనియె.

సీ. ధర్మతనయుండు దమ్ములు ద్రౌపదియును
వనవివాసంబున జ్ఞాతవాసమోలిఁ
గడపి యభిమన్యుముఖ్యులఁ గలసి పివప
వచ్చియున్నారు వారు పప్లావ్యమునకు.

క. నీవట కేగి యుధిష్ఠిరుఁ, బావనిఁ బార్థుని గవలఁ బాంచాలివర
జ్యావాసచింతవోవఁగ, సేవించుచు సంజయుండ సేమమడుగుమీ.

వ. అనిపలికి సముచితంబుగ నగదంబును జవాశ్వంబులనిచ్చి యుక్కపొమ్మనిన
నంత సంజయుండు.

క. అనవము నెక్కి యుధిష్ఠిరుఁ, గరుణాకరుఁ గృష్ణుఁ జూడఁ గలిగెను నేఁటిం
బ బసితిపుణ్యంబనుకొని, యరిగెను పప్లావ్యమునకు నధికోత్సుకుఁడై.

సీ. అరిగి రథము డిగ్గి యచ్యుతుఁ గని మ్రొక్కి యతనితోఁ డాసి ధర్మసుతుని సభకుఁ
బోయి పాండవపాదములకు మ్రొక్కుచు వారి చెంతను గూర్చుండి సేమమడిగి
తా వచ్చినట్టి వృత్తాంతమంతయు విన ధృతరాష్ట్రుని కింగాఁ దెల్పె నంత
ధర్మజ కేశవుల్ నకుఁ జెప్పినమాటలవి విని యానతినందరథము

గీ. నెక్కి హస్తిపురంబున కేగుదెంచి, రాజునకుఁ దెల్పదను కొలువుచ్చునుచు
పెనతె సంజయుఁడంత నావిభుఁడుమదిని, గాఢ్యజజ్ఞానచే రేయిగడుపలేక.

గీ. సంజయుం డేమి చెప్పెనొ సభను బలుక
ననుచు మదిలోనఁ దలపోసి యతిజవమున
విదురుఁ దోడ్తెమ్ము నిరతమ్ముని వేగఁ బనిచె
ద్వారపాలకు నొకనినంతట భటుండు. ౧౦

చ. విదురుని యింటి కేగి కురువీరుని పంపున సంజయోక్తిఁ దా
నెదఁ దలపోసి కౌరవమహీపతి యుత్తదభీక్షణాప్తుఁడై
నిదుర యొకింత లేక నను నీకడ కంపెను నానతండు సం
మదభరమొప్ప నిల్వెడలె మానవనాథునిఁ జూచువేడ్కతోన్. ౧౧

వ. వచ్చి రాజగృహంబు సొచ్చి దౌవారికముఖంబునఁ దనరాక నెఱింగించి లోని
కేఁగి చింతాక్రాంతుం డగు నారాజునకు దండప్రణామంబు గావింప నాధృతరాష్ట్రుం
డు దీర్ఘదర్శి యగు నమ్మహాత్మునిఁ దన చెంతను నిలిపి యిట్లనియె. ౧౨

ఉ. ధర్మజుపాలికిం జని కృతజ్ఞుఁడు ప్రాజ్ఞుఁడు సంజయుండు స
న్నిర్మలచిత్తవచ్చి కడు నిందలొనర్చి యజాతశత్రువా
క్కర్మముఁ జెప్పకుండ జననాకది గ్రాహ్యముగామి నంతటన్
జర్మము గాల్చుచున్న యది జాగరమున్ గలిగించుచుండెఁ జుమ్. ౧౩

ఉ. పాండవు నొద్దకేగి మనపాలిటి కాగతుఁడైన సంజయుం
డొండొకమాట యేమి సభఁ గూడు నటంచు శరీరమంతటన్
మండుచునుండె హృద్వ్యథయు నిద్రయొకింతయు లేమిఁ జేసి యో
పండితభూమిమర్త్య యెన నా భద్రముగంటివె చెప్పుమేర్పడన్. ౧౪

వ. అనిన విదురుం డిట్లనియె. ౧౫

చ. ఇలబలశాలితోడ నెదురేగెడు హీనబలుండు నన్యకాం
తల నెదఁ గోరువాఁ డపహృతస్వుఁడు చౌర్యసమర్థుఁ డన్న వీ
రలు గతనిద్రులౌదురు ధరావర యుంటివె వీరిలోన న
న్యులధనమున్ హరింపఁ దలఁపుంచితివే కత మెద్ది మేల్కనన్. ౧౬

క. అనవిని ధృతరాష్ట్రుండనె, విను కౌంతేయాగ్రజోక్తి వినకునికిం జిం
తను జెంది ధర్మము నీతిసిం జర్చించియు పర్వ తెలియం జెప్పుమా. ౧౭

చ. అనవిదురుండు పల్కె సకలావనినాథుఁడు ధర్మశీలి యం
డును శుభమూర్తి స్వచ్ఛయశుఁడున్ జితసత్యుఁడు ధర్మరాజుగా

ప్రథమాశ్వాసము.

ననినినురాజ్యమూనుటకనర్హు నిఁగామదిఁదానెఱింగిస
త్త్వనయదయాన్వితాస్యపరుఁడై భువినీకిడిగాసి నొందఁడే. ౧౭

సీ. శకునిరాధాత్మజాత దుశ్శాసనాగ్ర, జాతదుర్యోధనాది శీర్షంబులందు
రాజ్యమిడి సిరిఁగోరఁగౌరవమహీశ, తలఁచితివికాని చెల్లదధర్మజగుట. ౧౮

క. తనుఁదానెఱుఁగుటయోరిమి, యనుభేదలకిడుటవేగ మెందమియునుతే
నినరులు తగరిపదనికి, వినుజ్ఞానము లేమిదాని విధమెట్లన్నన్. ౨౦

చ. జనహితకార్యసంతతిని సల్పుచుగ్రోధముగర్వముబ్బసి
గ్గనుజనవింద్యసేవనముతప్పితబుద్ధియు నాత్మసంస్తవం
బను నివివేకదానపరుఁడై సదయుండును శ్రీద్ధధానుఁడౌ
జనుఁడిలఁబండితుండని ప్రశంసకునెక్కును కౌరవేశ్వరా. ౨౧

చ. పరధనలోలుపుండు భయవంతుఁడు వృథ్యసమృద్ధివిఘ్నసం
భరితుఁడుగాక యెవ్వఁడుస్వమంత్రితమంత్రణ కార్యసంతతిన్
బరులకెఱుంగనీక తనపాలిటికార్యముఁ జక్కఁజేయునా
నరుఁడిలఁబండితుండని జనంబులుమెత్తురు కౌరవేశ్వరా. ౨౨

ఉ. ఏమనుజుండు పండితసమీడ్యుఁడు సంస్కృతిసాగరంబునన్
బాములనెన్ని జెందిన విపక్వమనస్కుత ధర్మమర్థమున్
గామముకంటెశ్రేష్ఠమనిగాంచి మదిన్విడనాడకుండునో
యామనుజుండు తత్త్వవిదుఁడంద్రు జనంబులుమానవేశ్వరా. ౨౩

క. మీరివపనులకొడంబడ, కేరినినిందింపకాత్మ హితకార్యములన్
సైరించుకొనెడుపూరుషుఁ, డారయునైహికసుఖంబు హస్తిపురీశా. ౨౪

చ. వినుటగురూక్తవాక్యమును వేగముఁజెందకసావధానతన్
వినియదిమానసంబున జపించుటపిమ్మట తత్పదార్థముం
గనుటయుదానఁగార్యమనఘుంబుగఁజేయుటప్రష్టఁడయ్యుఁబ్రా
మునువచియింపకుండుటివి ముఖ్యగుణంబులు కౌరవేశ్వరా. ౨౫

క. పోయినదానికిఁదాఁదల, పోయడశక్యార్థములకుఁబోఁపాపదలన్
బాయదుధైర్యమదీనుల, రోయదుతత్త్వజ్ఞుఁడగుననుండు మహీశా. ౨౬

గీ. ఆదనిదిసాధ్యమిది యసాధ్యంబటంచుఁ
దలఁచివర్తించుఁ గార్యమధ్యమున నిలువ

దరనిమిషంబునైన నిరర్థకముగాఁ
గడపఁడిలఁ గోవిదార్యుఁడు కౌరవేశ. ౨౭

చ. గురుహితబాంధవోత్తములకున్ హితమాత్యవిభూతిదాయకం
బౌటులకుఁ గీడొసంగనిదియున్ దగుకార్యముఁ జేయుచుండి త
న్నొరులు నుతింపనుబ్బక దురుక్తులఁ బల్కినఁ జింతలేక లో
తనయఁ గనీక గాంగసలిలాశయభంగిఁ జరించు నాఢ్యుఁడున్, ౨౮

మ. ధరనూహించి తుదన్నిభూతముల నస్థైర్యంబు గానెంచున
న్నరుఁడున్ గర్మములందు యోగమును సన్మానించు వాఁడన్నిటన్
సరసోపాయ మెఱుంగువాఁడు మృదుభాషాశాలితత్కాలవా
క్ప్రసరణుండౌ కవీశ్వరుండసును యశస్స్ఫూర్తిన్ బ్రకాశింపరే. ౨౯

గీ. నీతిశాస్త్రంబు పఠియించి నీతులెల్ల
బుద్ధివశ్యంబులుగఁ జేసి బుధజనేష్ట
మార్గమునఁ బోవుచుండెడు మానవుండు
పొందు నిహపరసౌఖ్యము లవనిలోన. ౩౦

క. అనఘితవిద్యుఁ డతిశయ, ఘనుఁడు సజస్మాదికర్మకలితుండును నే
రని యొత్తునెత్తు పేదయు, వినుసీరలు మూర్ఖులందుర్ చేతలు ధరణిన్, ౩౧

ఉ. ఆత్మార్థంబుఁ బరిత్యజించి యితరార్థాసక్తుఁడౌ మర్త్యుఁడున్
స్వామి యాశ్రితకార్యభాగమున మిథ్యాలాపము ల్వల్కువాఁ
డాత్మస్థత్వ మెఱుంగకుద్భ్రమలఁ బోరాడంగఁ గాల్దివ్వువాఁ
డాప్తజ్ఞానుసరున్ త్యజించి యితరున్ బ్రార్థించువాఁడున్ ఖలుల్. ౩౨

ఉ. శత్రువు నాత్మమిత్రునిఁగ సజ్జనుఁ గాఁ మదిఁ గాంచు మిత్రునిన్
శాత్రవబుద్ధిఁ జూచి కటుశాసనపాత్రునిఁ జేయు సజ్జనా
మిత్రములై కృత్యముల మెచ్చును బండితమైత్రిఁ జేయఁడో
క్షత్రియవర్య తాదృశనృశంసుఁడు మూర్ఖుఁడు గాక పోవునే. ౩౩

గీ. తల్లిదండ్రులకతి భక్తిఁ దర్పణాది
కృత్యములఁ జేయనట్టి నిర్ఘృణుఁడు దేవ
పూజఁ జేయనివాఁడును పొందుకలయు
నట్టి చెలికానిఁ బొందని యతఁడు ఖలులు. ౩౪

ప్రథమాశ్వాసము.

ఆ. పిల్వఁబడక పరునికొల్వునకేగుట పల్కఁబడకమున్న పల్కుటయును
మేలుమఱపతికిని మేలుఁజేయుటయును, మూఢగుణములివ్వి భూమినాథ.

క. తననపవడిఁ దానెఱుఁగక, జనములతప్పులను వెదకఁ జనువాఁడును భూ
మిని శక్తిహీనుఁడైను, దనతకోడంబడెడువాఁడు జడులు నరేశా. ౩౬

శా. ధర్మార్థాదిహితంబుగాని తనచిత్తంబారయన్ లేక ని
ష్కర్మండై యలభ్యము క్రియదలోఁ గాంక్షించువాఁడెల్లను
ష్కర్మప్రీతులఁ గాచి సజ్జనుల నాశాసించు మర్త్యుండుని
ర్ధర్మున్ నిర్దయుఁ గొల్చుచున్నతఁడు మూర్ఖస్వాంతులోకేంపా. ౩౭

మ. ధనమైశ్వర్యము విద్యయుంగలిగి సద్దాక్షిణ్యుఁడై బంధుని
ర్ధనులన్ బ్రోచుచునుండువాఁడెకను స్వర్గప్రాప్తివాఁడేయశో
ధనుఁడౌ గాకయొకండతాఁగుడిచి సస్వస్త్రంబుఁదాఁ గట్టి భృ
త్యాళికే బిచ్చము వెట్టనట్టి మనుజుండుర్వీన్ యశంబొందునే. ౩౮

ఆ. చేటుగలుగుపనులఁ జేయునొక్కఁడు దాని
ఫలము ననుభవింత్రు పదుగురిలను
ఫలముఁగొనినవారు పడయరు పాపంబు
పనినిఁజేయువాఁడె పడయునధిప. ౩౯

గీ. వినుము విలుకాని చేఁతిదౌ విశిఖమొకనిఁ
జంపుగుఱుతప్పకుండినఁ జనినఁ జనును
నీతిశాస్త్రజ్ఞుఁడగువాని నీతిమతియొ
చెఱచు రాష్ట్రంబు రాజును సేనతోడ. ౪౦

సీ. మొదట కృత్యాకృత్యముల బుద్ధిచేఁ గని సామాద్యుపాయ సత్సాధనముల
శత్రుముఖ్యులవశీసంచారులుగఁ జేయుటంకన్ ద్వగాది పంచేంద్రియములు
విజయించుటయు సంధి విగ్రహాదులమదిఁ దలఁచుట వెలఁది జూదంబు వేట
పరుషవాక్యము దండపారుష్యము దూషణమును సేయు వ్యసనములను

గీ. దిగులకుండుటయును రాజధర్మములివి
యిటులవర్తించునట్టి నరేశ్వరుండు
పొందు నిహపరసౌఖ్యములుపదమిందున
గాన నిటు పోవఁగాఁదగుఁ గౌరవేశ. ౪౧

గీ. విషములైన నుడింపంగ విధులు గలవు
తూపు గాయంబునకు మందు దొరకుఁ గాని
మంత్రివిప్లవమున కిలమూలు లేవు
రాజు వదిపాడుచేయు సరాష్ట్రకముగ. ౪౨

గీ. మధురవస్తువు తినుటయు మార్గమందు
నడచుటయు గూఢ కార్యచింతనము జనులు
నిద్రవోయెడుపట్టున నిద్రలేక
యుండుటయు గూడ నొకనికి నుర్విలోన. ౪౩

క. సరిలేనిది సంసృతిసా, గరతరణంబునకు నావ కడు సేవ్యముని
ర్జరపురికిని సోపానం, బరయఁగ సత్యంబు వినుము హస్తిపురీశా.

మ. శమమే తేజము సద్యశం బొసఁగు నాశాంతంబె దుశ్శత్రుని వ
శ్యముఁ జేయున్ సుగుణంబొసంగు మిగులన్ సామర్థ్యముం గూర్చు నా
శమమే భూషణమౌను హస్తినగరీశా భూమిలో నట్టి శాం
తముచే వర్తిలునట్టి వానికి సమస్తంబున్ గరస్థంబగున్. ౪౫

మ. పరమాధర్మవ్రతమంగళప్రదము సర్వశ్రేష్ఠమౌ శాంతమున్
సరసంబుత్తమమైనవిద్య మదికిన్ సంతోషదంబయ్యెడున్
బరధర్మంబగు నాయహింస సుఖసంప్రాప్త్యర్థ్యమౌ నన్నిటన్
ధరలోనం జెడునక్షముండసమిబాధారాగ్ని తుల్యంబుగాన్. ౪౬

గీ. అతిపరాక్రమశాలిగా నట్టిరాజు
నధికదేశంబు తిరుగని యట్టివిప్రు
నిద్దరిని వీరి నణఁగించు నిధరిత్రి
ప్రసవమగు పాము గ్రుడ్డుల మెసఁగుకరణి. ౪౭

క. వినునరుఁడు రెండువిధముల, జనవంద్యుండనఁగఁ బరఁగు జగతీనాథా
వినఁదగినపల్కుఁ బల్కుట, జననింద్యంబులను జేయఁజనకుండుటచేన్.

గీ. పెద్దకోరిక గలిగిన పేదకార్య
సక్తచిత్తుఁడుగాని సంసారికార్య
సక్తుఁడౌ యాచకుఁడు శాస్య శాసకుండు
వీరలన్నిటఁ జెడుదురు విను నృపాల. ౪౯

ప్రథమాశ్వాసము.

గీ. శమముతోఁ గూడి సత్యమార్గమున నడచి
పాలనము సేయుచుండిన ప్రభువరుండు
రిక్తుఁడయ్యును దనకున్న రీతిఁ బేద
జనులకిడువాఁడు సుగతికిఁ జనుదు రధిప. ౪౦

క. న్యాయముతప్పక పొందిన, యాయమునకు రెండుత్రోవ లరయవలయుఁ దాఁ
జేయుట పేదకు దానము, సేయుకునికి యధికధనికి శ్రీమంతుం డా. ౪౧

క. అర్థులకు దానమొసఁగని, వ్యర్థజనిన్ విత్తపూర్ణు నధిపతీ నిదప
స్వార్థకము గాని దేహిని, నిరసునిన్ జనములెల్ల నిందింతురిలన్. ౪౨

క. యోగాభ్యాసముచే గత, రాగుండగు యతివరుండు రణభూమికిను
ద్వేగముగా శత్రులకెదు, రేగి మృతుండైన వాఁడు నినభేదులుగా. ౪౩

చ. అమరఁగ సామమూలమున సాప్తులఁ జేయుట యుత్తమంబు దా
నమునను భేదమూలమున నమ్ములఁ జేయుట మధ్యమంబు యు
ద్ధమున జయించి శత్రువుల దాసులఁ జేయుట నీచమీ యుపా
యముల సమాశ్రయింతురు ధరాధిప యుత్తమ మధ్యమాధముల్ ౪౪

క. తనుఁ గొల్వనట్టి భార్యయు, తనపనులం జేయనట్టి దాసుఁడు దుర్నీ
తిని నడుచుకొనుచునుండిన, విను సంస్కృతికంటె వనము వే శ్రేకఁ దే. ౪౫

చ. పరవనితారతంబునకుఁ బాల్పడఁ జేయును గామ మున్నఁ గ్రో
ధరసము గల్గినన్ సుజనతం జెలిమిం దొలఁగించు లోభ మో
పరధనచౌర్యపద్ధతి కుపాయకరంబగు గాన నాశక్య
న్నరకపథత్రయంబు నరనాథ త్యజించుట యుత్తమంబగున్ ౪౬

ఆ. ఆధిపత్యముకంటె నతిసౌఖ్యదము పుత్ర, సంపద కధికమౌ సంతసంబు
శత్రుపరిత్యాగసమమైన కరుణయు, గాన రావు మహిని గారవేశ. ౪౭

క. తనుఁ గొల్చువాని నెప్పుడు, తనయందతిభక్తి గలిగి తనరెడువానిన్
నిను శరణమొందనానని, యనువానిం గావనొప్పు నధిప నరునకున్. ౪౮

క. బలవంతుఁడైన రారా, జిలమంత్రముఁ జేయ బుద్ధిహీనులతోఁ జం
చలశీలులతో రణభీ, తులతో స్మిత తరళజనులతోఁ దగ దధిపా. ౪౯

గీ. అధికసంపన్నుఁడైన గృహస్థునింట
జ్ఞాతియగు పెద్దయొక్కండు సత్కులీనుఁ

డగుసమీపస్థుఁ డొక్కఁడనర్థసఖుఁడొ
కండునన పత్య సోదరియుండవలయు. ౬౦

గీ. తపముసేయుట మానంబుదాల్చుటయును
జన్నమగ్నులు నిల్పుట చదువుటయును
చిత్తమునసెట్లు తలఁచి తాఁజేయుచుండు
నట్టిఫలముల నటయిచ్చునవనినాథ. ౬౧

గీ. దేవసంకల్ప మతిశాలి భావములను
బండితనయాఖ్య నాశనపద్ధతులను
దెలియఁజెప్పెను వజ్రికి దేవగురుఁడు
వానిఁగొన్నిటిఁ జెప్పెదవసుమతీశ. ౬౨

చ. జనకుఁడు తల్లియాత్మకుఁ కృశానుఁడు సద్గురుఁడన్న యుట్టియై
దనలముల న్ బ్రయత్నమున నర్చనసేయుచు దేవభిక్షుస
జ్జనపితృదేవతాతిథుల సంతత తృప్తులఁజేయుచున్నయా
జనుఁడు మహీశ్వరా విమలయశంబును గాంచెడు నిందునందునున్ ౬౩

గీ. వినుము కౌరవ నాథ యివ్విధమునొకటి
శత్రుమిత్రులు మధ్యస్థజనులు పేద
యాచకుండును దాసుండు ననఁగపీర
లైదుగురు రాజు సెప్పుడు నాశ్రయింత్రు. ౬౪

క. నరునకుఁ బంచేంద్రియునకు, నరయంగా ఛిద్రమొకటి హరియించుటఙ్ఞా
నరసంబెట్లనసలిలము, హరియించినకరణిఁజర్మ యంత్రము వలనన్. ౬౫

ఆ. నిదుర తునికిపాటు బెదురును బనిజేయ
నలవుకినుక మాంద్యమనఁగనిట్టి
యాఱుగుణములెప్పుడు నైశ్వర్యకాముండు
విడువవలయును కురువీరవినుము. ౬౬

చ. చనువుల వేఱ్పు నేరుపదిచాలని యొజ్జయు జారభార్యయుం
జదువనియట్టి ఋత్విజుఁడు సాధుల బ్రోవని రాజునూరిలో
నెనగల గోపకుం డడవికేగెడు నాపితుఁడన్న యాఱ్వురి
న్వదలుట యొప్పుభిన్నమగు నావను వారిధిఁ ద్రోసినట్లుగాన్. ౬౭

ప్రథమాశ్వాసము

క. పురుషుండొంటు తెలుఁగుల, నరయు యశంబెట్లనంగ నధికత్వమయుక్కా
బరనింద సేయకుంటుట, వరదానము నిజము స్మృతియు పౌరుషమధిపా. ౧౮

గీ. ఆర్తకరియగు విద్యయర్థాగమంబు
వశ్యపుత్రుండు ప్రియయగు భార్యరోగ
హీనతయు సత్యభాషణ మిట్టివాఱు
గుణములతిసౌఖ్య కరములు కురుమహీశ. ౧౯

ఉ. చోరులు వైద్యులర్థులును సుందరులుం బ్రభువుల్ సుధీవరుల్
వీరలు పూరితార్థమద వేష్టితమానుష రోగబద్ధసం
సారవిశేష కాముకవి శిక్యవివాద జనాతి మూర్ఖ బ్రహ్మ
చ్ఛారణజీవులైమదిని గాంతురభీష్టము కౌరవేశ్వరా. ౨౦

క. గోవులఁగాచుటఁ బ్రభువుల, సేవించుటఁ జెలిమిఁ గృషినిఁ జేయుటఁ బత్నీ
భావము గాంచుట విద్యల, భావంబుం గనుట శ్రద్ధఁబడయఁగవలయుక్.

మ. జననిక్ జాయను నావడాతను సదాచార్యుక్ భిషక్ శ్రేష్ఠునిక్
జనముల్ గొందఱు నిందసేసెదరిలక్ జాయక్ వయఃకామనా
శనముందీరము నర్మముక్ సకల శాస్త్రంబుల్ నిరోగత్వముం
గనియాహాళులెంతకైన నొడిరొయ్యక్ సిద్ధులౌదుర్గదా. ౨౨

గీ. స్వగృహవాసంబున నప్రవాసమప్పు
లేమి సత్సహవాసంబు భూమికలిమి
తెవులులేమియుననవాఱు భువినరేశ
యధికసౌఖ్య ప్రదంబులటం ద్రుబుధులు. ౨౩

గీ. సంశయంబును గోపంబ సహనమవివి
చారమితరాన్న భుక్తియు సంతసంబు
లేమియననాఱు విధములు భూమినాథ
యధికదుఃఖప్రదములని యండ్రు బుధులు. ౨౪

క, బ్రాహ్మణహింసయు నర్థి, బ్రాహ్మణనిందయును మఱి ప్రపంచిశులయెడ్
బ్రాహ్మణధన హారణంబును, బ్రహ్మద్వేషంబు నరకపథమగునధిపా. ౨౫

క. మతిసుకులీనత్వదమమును, శ్రుతము పరాక్రమము మితభాషణమున్
కృతవిజ్ఞతయు నుదానం, బలికీర్తి ప్రదములందురవనీనాథా, ౨౬

క. ద్వారములుగలపుత్తొమ్మిది, ధారకములు మూఁడుసత్త్వతమముల్ రజమున్
పూరుషుఁడొక్కఁ డాశ్రితుఁ, డౌరయ శబ్దాది సాక్షులైదుగురు తగన్ ౬౬

ఆ. అనుచు నిట్టి దేహమును గృహభంగిఁగా
నస్థిరంబటంచు నాత్మలోనఁ
దలఁచునట్టి ఘనుఁడు తత్త్వజ్ఞుఁడని వానిఁ
బొగడుచుంద్రు జనులు పుడమిలోన. ౬౭

గీ. మద్యమత్తుండు నతిధనమత్తుఁడమిత
భోజనుండును బరమలుబ్ధుండు భీత
మానసుండును కుత్వరమాణుఁడనఁగ
వీర లపకీర్తిఁ గాంతురు వినునృపాల. ౬౮

శా. కామక్రోధములన్ జయించి జనసంఘస్వస్తికృత్కార్యముల్
క్షేమంబొప్పఁగఁ జేయుచున్ గుజనులన్ శిక్షించుచున్ సర్వవి
ద్యామేయాసములైన పండితుల వాక్యంబుల్ ప్రశంసించునా
శ్రీమంతుండగు రాజవర్యుఁడె సుకీర్తింగాంచు నీభూమిలోన్. ౭౦

క. మున్నొకతఱి ప్రహ్లాదుఁడు, చన్నొందసుధన్వునకును జెప్పినరీతిన్
సన్నుతపుణ్యచరిత్రా, కొన్నిటి జెప్పెదను రాజగుణములు వినుమా, ౭౧

గీ. దుర్బలులతోడఁ బోరాటఁ గొఱగుటయును
బుద్ధిపూర్వము రిపుచెంతఁ బొందకుండు
టవసరముఁ జూచి శత్రునణఁచుట మిత
బలులతో సంధిసేయుట యిలనృపాల. ౭౨

క. ఆపదలఁ గణనసేయక, యేపట్టునఁగాని కష్టమెపఁదలఁపకస
ద్వ్యాపారములందగిలిన, భూపాలుని రిపులు గెల్వఁ బోలరు భూపా. ౭౩

గీ. పనులు లేకుండ దేశముపాలుగాక
పాపబుద్ధులతో సహవాసిగాక
దుష్టగుణములనెల్ల దాఁ దొలఁగఁజేసి
సంచరించెడువాఁడు సజ్జనుఁడు వినుము- ౭౪

క. తను నొరులు పూజసేయమిఁ, గొనఁడెదఁ గోపమును జేయఁ గొనకొనఁ డర్థం
బును ధర్మకామములఁ దా, నను జేసి యథార్థవాదినరుఁడు మహీశా. ౭౫

ప్రథమాశ్వాసము

మ. మదిఁజల్లారిన వైరపావకముఁ బ్రామండింపఁజేయండుతా
ఁగాదవంజెందిన నీచకార్యములఁ గైకోఁబోడు సౌఖ్యార్థుఁడై
మదభూయిష్ఠుడుగాడు దుఃఖములనే మర్త్యుండు ప్రాపించిన న్
మదిలో సంతసమొందఁ డర్థికిడి సంతాపింప డార్యుండిలన్ ౭౬
ఉ. దేశము కాలమున్ స్వకులదేశిక భావము గాంచి వర్తిలున్
దేశము నేలువాని యెడ దిమ్మరిగాడతి మోహదంభముల్
పైశునమత్సరంబులను బాయును సంఘముతోడి వైరమున్
నాశముఁ జేయునెట్టి నరనాథుఁడు ప్రాజ్ఞుఁడు వాఁడె భూవరా. ౭౭
గీ. సములతోఁ జెల్మి సేయుట సమకులీన
కన్యల వివాహమగుటయు గారవమున
సములతో వ్యవహారంబు సల్పుటయును
సుజనసేవయు నివియశస్సుఖకరములు, ౭౮
గీ. ఇంచుకైనను నతిథికి నిచ్చి కుడుచు
నమితకార్యంబు సేసిన నల్పసుఖము
ననుభవించును శత్రువులైనఁ దన్ను
నడుగవచ్చిన నిచ్చు నెయ్యమున ఘనుఁడు. ౭౯
గీ. చేయఁదలఁచిన పని నెందుఁ జెప్పకుండు
చేయునది సర్వహితముగఁ జేయుచుండు
భూతతృప్తినిఁ జేయంగఁ బొంగుచుండు
సత్యమే పల్కు నెట్లైన సజ్జనుండు ౮౦
ఉ. జ్ఞాతుల భీతికృద్వ్యాపిన జాతులశాపవిదగ్ధపాండురా
ట్పూచ్ఛతులద్వ్యద్విపర్థితుల ఘోరులనీసుతబుద్ధిఁజావియో
భూతలనాథ రాజ్యమిడిపోవఁ జేసితివేని సూర్యసం
స్ఫీతబహు ప్రతాపత ప్రసిద్ధిని గాంతువు ముజ్జగంబులన్. ౮౧
వ. గాననీ సకలమహీతలంబు నెల్ల రెండు భాగంబులు సేసి యొకభాగంబు నీపు
త్రులకు నొండొకభాగంబు పాండుపుత్రులకు నిచ్చి యింద్రాదులకు దుర్నిరీ
క్ష్యంబగు సౌఖ్యంబు ననుభవించుచు జగత్ప్రసిద్ధ ప్రఖ్యాతిం గాంచి సుఖం
బుండుమని ధృతరాష్ట్రునితో విదురుండు పల్కెనని చెప్పిన విని పిమ్మట జ
రిగిన వృత్తాంతంబెల్లను సవిస్తరముగాఁ జెప్పుమనుటయు. ౮౨

వి దు ర నీ తి

మాలినీవృత్తము.

సకలభువనతాతా సర్వసంపత్ప్రదాతా
ప్రకటిత కరుణేశా భక్తరక్షాసునీశా
సుకవినుతచరిత్రా సూర్యచంద్రాగ్నినేత్రా
సకలదురితహర్తా సర్వరక్షఃప్రహర్తా.

గ ద్య ము.

ఇది

శ్రీమత్పరమపవిత్ర

హారితసగోత్ర; మల్లాద్యన్వయ

సహస్ర పత్ర పద్మమిత్రాభీత సకల

తంత్ర రామస్వామి శాస్త్రి పౌత్ర వేద

వేదాంత జ్ఞాని శ్రీరామావధానిపుత్ర బుధవిధేయ

రామస్వామినామధేయానుజ సూర్యనారా

యణశాస్త్రి ప్రణీతంబయిన విదురనీతి

యందు ప్రథమాశ్వాసము

సంపూర్ణము.

శ్రీరస్తు.

విదుర నీతి.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమన్నిర్జర మునిగణ, భూమీసురచింత్యమానపూర్ణానందే
చ్ఛామాత్రకృతజగత్త్రయ, మామా యానామసూర్య మండలధామా. ౧

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనిచెప్పం దొడంగె,

క. విదురయొకింతయు గావక, విదురునితో నిట్టులనియె విద్యాచ్ఛేత్తా
వుదమితసంతాపముశమ, మొదవఁగహితభాషణముల నుడిగింపఁదగున్.

సీ. నీవు ధర్మార్థ కుశలుండవు నయానయజ్ఞుండవు గాన పాపవిదగ్ధుండను
బాపకార్యసక్తుండనైన నాదుఃఖంబుపశమించునట్టుల కౌరవశ్రేయ
స్కరంబయిన సకలకార్యజాతం బెఱుంగింపుమనిన విదురుండు. ౪

గీ. ప్రియము శుభమైనఁ బాపంబు ద్వేష్యమైన
నడుగఁబడకుండఁ జెప్పుట నర్హమగును
ధార్తరాష్ట్రహితంబగు ధర్మమెల్ల
నడిగితివి కానఁ జెప్పెద ననఘ వినుము. ౫

క. వినుమీ సదుపాయంబులఁ, దనయత్నము నెఱుఁగకుండఁ దాఁగపటముచేఁ
బనులకు యత్నంబును జే, సిన నరుఁడిలఁ గార్యసిద్ధిఁ జెందును భూపా. ౬

గీ. అవని సదుపాయయుక్తమై యధికయత్న
సహితమైనట్టి కార్యంబు జఱుగకున్న
బుద్ధిమంతుండయినయట్టి బుధవరుండు
వెతలఁ జెందఁడు దానికై వినునరేశ. ౭

గీ. ఎట్టిపనినైనఁ జేయగ నిచ్చగలుగు
వాఁడు తగు సాధనంబులు గూడబెట్టి
కార్యలాభము నంతయు గాంచితనకు
ప్రజ్ఞ నరసి యొసంబడు వసుమతీశ. ౮

గీ. రాజ్యలోభముఁ జేసి ధరావరునకుఁ
దప్పుత్రోవను నడమటతగదు మునలి
తనము హరియించు కరణియండమును వినుము
సిరిని హరియించు దుర్నీతి కురుమహీశ. ౯

గీ. భోజ్యమున భోజ్యమెఱుఁగక భూవరుఁడు న
కంటకంబైన రాజ్యంబుఁ గాంత్రమింగ
నెఱుఁగక దిహింసఁ జెందును సామిషంబు
గాలము న్రమింగు మత్స్యంబు కరణి నాథ. ౧౦

గీ. పాదపముకడకుఁ బోయి తత్ఫలముఁ గోయ
ననుభవించును రసము విత్తనము వలన
ఫలముఁ జెందును గాక తాఁ బచ్చికాయ
వలన రసబీజలాభము ల్వడయునె న్నృప. ౧౧

చ. కుసుమరసంబు నొవ్వకయ గ్రోలుచునుండెడు తేటిపోలికన్
గుసుమగణంబు మాలకరి గోయు విధంబునఁ గార్యభాగమా
రసి ఫలమొందనొప్పు పరరంజన సేయుచుఁ గాక భూమిలో
వసుమతినాథ బొగ్గులకుఁ బండ్లతరుల్ తెగ వ్రేయఁగూడునే. ౧౨

గీ. అధికబలశాలితోడఁ బోరాటఁ దాను
నలుపకుండిన నష్టంబు నలుపఫలము
గాంచి యత్నింపవలయును గాని యెడల
పురుషకారంబు వ్యర్థమౌ బురుషవర్య. ౧౩

క. వ్యర్థక్రోధాయత్తుని, వ్యర్థానుగ్రహుని రాజు వదలుట యొప్పున్
వర్తనకాములు భువిని, రర్థకపుంస్త్వనిద్యజింమ నతివలకరణిన్. ౧౪

క. లఘుయత్నమునకు సాధ్యమ
లఘుఫలమగు కార్యమును దలంచు చుమదిఁదా
నఘరహితంబుగఁ బ్రాజ్ఞుఁడు
లఘువుగ యత్నంబు జేసి లభింగాచున్. ౧౫

క. నరనాథ యొవ్వఁడు బుజువుగ, నరుడెంచు చుఁ దృప్తిఁ జేయునందఱ కనుదన
స్నరసినమాత్రింబున నా, నరపతి నేకోల్పుచంద్రుఁడు నరులెల్లఁ దగన్. ౧౬

ద్వితీయాశ్వాసము

ఉ. తానధిక ప్రసన్నతమితంబుగ ధర్మముఁ జేయుచుండెడున్
దానము పెక్కు చేసినవిదల్చుచు నీచులభృత్యకోటికిన్
గానఁగవచ్చుఁ దాననలు కైవడి నిష్కారుణుండునైదయా
స్థానమువోలియుండు బరసాధ్యుఁడు గాడిలధీరుఁ డెప్పుడున్. ౧౭

గీ. మనముచేత నుద్వృష్టిఁ గర్మములచేత
సత్యసంభాషణములచే సర్వలోక
మెపుఁడు హితమ్ముగఁ జేయువో పృథివినట్టి
మానవేశునిఁ గొల్తురు మనుజులెల్ల. ౧౮

క. ఏనృపునిపరిజ్ఞఁ జూచుచు, మానవులెల్లన్ భయాబ్ధిమగ్నులగుదురో
యానరనాథుఁడె భుజముల, నూనన్ జతురబ్ధివేష్టితోర్వీతలమున్, ౧౯

ఉ. ధర్మువుతప్పకన్య వసుధాతలమొందఁగ యత్నమొప్పునా
ధర్మమెతప్పకాత్మ వసుధాతలపోషణ యత్నమొప్పెడున్
ధర్మయుతాంతరంగుని సదావరియించును లక్ష్మియొప్పుటన్
ధర్మమెయొచ్చుటన్ జయమునావినవే ధృతరాష్ట్రభూవరా. ౨౦

క. ఇలలోనున్నత్తునిపలు, కులన్నైనన్ గుత్తిడాసు కులుకుపలుకునే
నలుకకవిని సారముతా, కులనుండిపసిండికరణి లోఁగనవలయున్. ౨౧

క. పరులాడినపలుకులఁ వా, నరయుచు సుగుణంబెకొను దదన్యమువదలున్
సరసుండెట్లనఁ బోలముల, దిరుగుశిలాహారికరణి ధృతరాష్ట్రనృపా. ౨౨

గీ. పరిమళంబును జేసి గోవ్రజము నూచు
బ్రాహ్మణులు గాంత్రు వేదశాస్త్రములవలన
రాజులెల్లను గాంత్రు చారవ్రజమున
చక్షువులచేతఁ జూతురు జనములధిప. ౨౩

గీ. పశువులకు జలధరంబులు బాంధవులధి
పతులకెల్లను సచివులే బాంధవులిలఁ
బతులు బాంధవులగుదురు పడఁతులకును
వినుము బంధులు వేదముల్ విప్రులకును. ౨౪

సీ. ధర్మువు సత్యవర్ధనమున వర్ధిల్లునభ్యాసమున విద్య యతిశయిల్లు
నిర్మలత్వంబున నెగడు సౌందర్యంబు వృత్తిచే వంశంబు వృద్ధికెక్కు

ధాన్యరాశియుఁ గొలతం జేసి పెచ్చిల్లునైశ్వర్యంబు బ్రతుకువ్యాగ్రామమునను
పోషణంబున గోసమూహంబు రాజిల్లుఁ బతిభక్తినుతిఁ గాంతురతివ లెల్లఁ

గీ. గానఁగులవృత్తి విడిచిన మానవుని
వచ్చినో రాజ కడజాతి వానికైన
వంశధర్మంబు విడచుట పాటిగాదు
ప్రాజ్ఞులకు వేఱమతియుఁ జెప్పంగవలెను. ౨౫

గీ. పరులధనము నధికబలము రూపంబును
జదువు యోగ్యతను యును సతతసుఖము
జూచి యెవఁడు మది నసూయఁ జెందునో వాఁడు
మనమునందుఁ గుంది మడియు నధిప ౨౬

గీ. చేయఁదగని పనులఁ జేయుట చేయంగ
వలయు కార్యములను వదలుటయును
అదనువిడి రహస్యంబు సెప్పుట యివి
లేనివాఁడు వ్యాధిలేనివాఁడు. ౨౭

క. ధనమును జన సాహాయ్యం, బును విద్యయు మదము డెచ్చు మూఢులకిల స
జ్జనులకు విపరీతముగాఁ, గనన వియోదమమునిచ్చు కౌరవనాథా. ౨౮

గీ. కౌరవేశ్వర వినుమెట్టి కాలమునను
బనికి నైదైనఁ దనకుఁ దోట్పాటు కొఱకు
బుధులచేఁ గోరబడినట్టి మూఢజనులు
తమ్మునధికులుగా మది దలఁచుకొంద్రు. ౨౯

క. సజ్జనులకు బాంధవులక, సజ్జనులకుఁ గానిగతి విచారింపంగా
సజ్జను లేకురు నాథా, యిజ్జగమున దుర్జనంబు లేర్పడ రెపుడున్.

గీ. కలిమిగలవాఁడు పంచభక్ష్యములఁ దినును
మధ్యముండిలఁ దనకున్న మాత్రమనుభ
వించుచుండును లేనట్టి పేదవాఁడో
గంజియే త్రాగి బ్రతుకును గౌరవేశ. ౩౦

ఉ. మేదిని సర్వసంపదల మీఱెడువానికి నుత్తమాన్నమే
కాదదియింపుగాఁ దినినఁ గాదది జీర్ణముగాని భూమిలో

చీదలఁ గట్టియున్న మాలభించినదానిని వారుజిహ్వకున్
స్వాదువుగా భుజింతురు నృపాలక చూచితె తారతమ్యముల్. ౩౨

సీ. జీవనమువలని భయమును జెందుఁ బేద
మధ్యముండును జెందును మరణభయము
యోగ్యహృదయుండునైన వరోత్తముండొ
పరువుపోకకుమిక్కిలి భయము జెందు, ౩౩

క. ఇంద్రియములను జయింపక, యింద్రియకృత్యములయందు నీహ గలుగు భూ
మీంద్రులు లోకమునణఁతురు, చంద్రాదిగ్రహములు డులచాడ్పున భూపా

క. తనమనముఁ దనకు వశ్యము, గనుఁగొనక స్వమంత్రితోడ కలహముఁ కెందున్
మనుజాధిపుఁ డతఁ డరులకు, నవిశమ సాధ్యుండు గాడె యవనీనాథా. ౩౫

చ. మనము జయించి యింద్రియసమాజము వశ్యముఁ జేయువాని దు
ర్జనము లెదుర్కొనన్ సశరచాపము గా నెదురేగువాని నే
పనుల నుజేయఁబూనన వి బాగుగ నారసి చేయువాని ధీ
రుని భజియింత్రు మంత్రులు సిరుల్ పగవారును బాంధవుల్ నృపా. ౩౬

క. ఆరదము దేహంబశ్వము, లరయంగా నింద్రియంబు లాత్మ డుపువాఁ
డురథికుఁడు పురుషుఁ డందురు, నరవరపండితులు వినుమనడ షెసు విధముల్.

క. ప్రథమము వశ్యునిఁ జేయుచు, రథచోదకు వానిచేత రథ్యంబులన
త్పథమున నడపించెను నా, రథికుఁ డె సుఖి యౌను లేక రథి యరవియగున్.

మ. పరమార్థంబును ధర్మమున్ వదలుచున్ బంచేంద్రియాయత్తుఁడై
సరిగా నర్థమనర్థమున్ మఱియు కష్టంబున్ సుఖంబున్ మదిన్
జరబాధన్ స్వజయంబెఱుంగని మృతప్రాయున్ మనుష్యాధిపున్
సిరి ప్రాణంబు ధనంబు భార్యయును సంసేవించునే భూవరా. ౩౯

క. వలలోఁ జిక్కిన బలవ, జ్జలచరములు త్రాళ్లు కొఱుకు చాడ్పున భూపా
బలకామక్రోధములను, ఖలగుణములు జ్ఞానగుణము ఖండించుఁ దగన్. ౪౦

సీ. ఇంద్రియంబుల యోగి జయింప కాత్మ
కర్మములబద్ధుఁడై మోక్షగతిని జెంద

నటులనింద్రియవశ్యుఁడౌ యవనిపతియు
నాధిపత్యమువలన నిరాకుఁడగును. ౪౧

క. వినుదుర్జన సాంగత్యం బున సజ్జనులకును గీడుపొసఁగును శుష్కేం
ధనములఁగలసినయార్ద్రేం, ధనములుదహియించుకరణిధరణీనాథా. ౪౨

క. అనసూయత్వము శౌచం, బును సత్యం బార్జవంబు మౌనమును స్థైర్యం
బును బ్రియభాషితశాంతం, బనునివి సజ్జనులయందు నలరారున్నృపా. ౪౩

గీ. ధర్మపరిపాలనంబున ధరణిపతులు
ధర్మశుశ్రూషవలనను బడఁతులమిత
శాంతచిత్తంబువలన సజ్జనులుభువిని
గౌరవముగాంచుచుందురు కౌరవేశ. ౪౪

మ. చలముం బాలిమి నెయ్యముం బగయుఁ దేజంబున్ యశోహానివృ
ద్ధులయంబుల్ వెరవుల్ విజృంభణము బుద్ధిస్థైర్యముం గల్గునున్
గలుములేములు లగ్గులెగ్గులును బుణ్యంబుల్ మహాపాపముల్
బలుకన్ వచ్చును గాననింపొసఁగ సంభాషింపఁగా నొప్పెడున్. ౪౫

చ. పరశుకృపాణలూనమగు పాదపమేధితమై చిగుర్చు న
త్వరశరవిద్ధమూర్ఛితుఁడు ప్రాణమువెండియు జెందు లోనికిం
జొరినశరవ్రజంబు కడుసూక్ష్మతఁదీయఁగవచ్చుఁగాని దు
ర్భరపరుషోక్తిశల్య మెదఁబాటిలిన న్మరలింపవచ్చునే. ౪౬

గీ. వదనమునుండి వెడలు దుర్వాక్యశరము
లితరమర్మములంబడి యొలుఁగఁబడిన
మానరాజ్యంబులకు హానియౌను గాన
బండితుఁడు పరుషోక్తులఁబలుకఁదగదు. ౪౭

చ. సకలనదీసముద్రములస్నానజపుణ్యమునొక్కవైపునన్
సకలజనంబు మెచ్చుకొను సంచరణంబును బెట్టి త్రాసులో
నొకదెసఁదూప రెండవది యొయ్యన వ్రాలును గాన రాజ నీ
వు కొమరులన్ సుమార్గమునఁ బోయెడువారిని జేయుమేర్పడన్. ౪౮

నేమో కారణముండు మీస్థితియు నాకీక్షింపఁ గృద్ధంబులౌ
పాముల్ గూడినయట్లు తోఁచెడును సంభాషింపుమీతథ్యముల్. ౬౫.

క. అనఁ బుత్రుండనె నాకీ। తనికనుపణమొకటికలదు దానిం దీర్పన్
నిను మధ్యవర్తిఁ జేసితి। మి నిజంబే పల్కుమయ్య మేధదలిర్పన్. ౬౬.

క. అన విని ప్రహ్లాదుండున్। విను మాత్మజ విప్రవరుఁడు విచ్చేసె జనం
బున నర్ఘ్యంబును పాద్యం। బును దెమ్మని చెప్పు నంత భూదేవుఁ డనెన్. ౬౭.

మ. అసురాధీశ్వర హృద్యఖాద్యములు పాద్యం బర్ఘ్యముల్ ద్రోవలో
న సమర్పించిరి మస్త్ర్యలెల్ల మఱి యత్నంబేల నే నీతఁడున్
వసుధన్ విప్రుల లేక రాక్షసుల యెవ్వా రెక్కువో యంచు మా
యసువుల్ పందెముసేసికొంటిమట సత్యం బొప్పఁగాఁ బల్కుమీ. ౬౮.

గీ. అనఁగఁ బ్రహ్లాదుఁ డనె సుధన్వాఖ్యుతోడ
బ్రాహ్మణశ్రేష్ఠుఁడవు నీవు ప్రశ్నమేమొ
దుర్గ్రహంబగు నాకుఁ బుత్రుండొకండు
సందియంబిది నేనెట్లు చక్కఁపఱుతు. ౬౯.

క. అన విని విప్రుండనె నీ। ధనరాజ్యంబులను నిమ్ము తనయున కది యొ
ప్పనుగాని వివాదమునై। పున నన్యాయంబుఁబల్కఁబోలదు వినుమా. ౭౦.

క. నావుడు ప్రహ్లాదుండున్। భూవిబుధా! భువి నసత్యములు వల్కెడువాఁ
డే వెతలఁ జెందితుందునో। యావిధముం దెల్పుమయ్య యన నాతఁ డనెన్. ౭౧

సీ. జూదంబునందోడు జూదరికరణి సపత్నిపోరాం డెడు పడతికరణి
శత్రువేష్టితుఁడగు క్షత్రియుకరణి దుర్భరభారమును మోయు పురుషుకరణి
నాఁకట బాధితుఁడగు పేదకరణిఁ గుసాక్ష్యంబుఁ జెప్పు నృశంసుకరణి
నరులతో నెయ్యంబునందు నజ్ఞానిరీతి దుష్టపుత్రుల గను శిష్టురీతి

గీ. పశుధనాశ్వావ నీ విప్రపక్షమందు। న్యాయమునుబల్కనట్టి దుర్న్యాయపరుఁడు
దుఃఖమును జెందునని కోవిదులు వచింత్రు। కాన పుత్రార్థమనృతంబు కడకుఁబోకు.

మ. అని విప్రోత్తముఁ డాడు పల్కు విని పుత్రా వీని మాతాపితల్
వను నీ మాతను మించువారిలేఁడు గాన న్మించు నివ్వంశము

స్వనసంశంబునకంటె శ్రేష్ఠమగుట న్ప్రాణంబులన్ బ్రాహ్మణా
ర్థ్యున కీవోడితివంచుఁ బల్కి దనుజేంద్రుం డిట్లనెన్ విప్రుసన్. ౬౩.

మ. ధరణీదేవ మహానుభావ సుతవ స్త్రప్తాంగనాపుత్రునిం
గరుణన్దానమునిమ్ము నావ సుతుఁ డొక్కండంచుఁ బ్రార్థింప నాం
గిరసుం డాత్మఁ దలంచి సత్యమునుపల్కి వీఁడటంచున్ దయన్
హరి దాసోత్తము చేఁతిలో సుతుని వాఁ డర్పించెనో కౌరవా. ౬౪.

ఆ. కాన రాజ్యభాగ్యకాంక్షచేతను బుత్ర
పక్షపాతమునను బాంధవులకుఁ
గీడుదలఁప కన్నృతమాడకుండితి వేని
సర్వమునకు శుభము సంభవించు. ౬౫.

క. ఒరులకు లగ్గగు కార్యము । లరయం గావలయు మదిని నట్టి నరునకున్
గురువర సర్వార్థంబులు । కరామలకము విధమునను గన్పట్టు ధరన్. ౬౬.

ఆ. ఒరుల మొఱఁగి కార్యమూహించు మాయావిఁ
బ్రాఁజదువులు క్రిందఁ బడఁగఁ ద్రోయు
పక్షయుగము వచ్చు పక్షులు నీడంబుఁ
గ్రిందఁ బడఁగఁ ద్రోయురీతి నధిప. ౬౭.

గీ. చోరు జూదరి వణిజాని జ్యోతిషాగ
మాంతగు నసత్యవంతుని నాప్తమిత్రు
వైద్యు శత్రుని వ్యవహారవాదమందు
సాక్ష్యమునకొప్ప పిల్వఁగఁ జనదు భూప. ౬౮.

సీ. పరదార రతుఁడును గురుతల్పగతుఁడును జారజాతాన్నముఁ గోరువాఁడు
విషముఁబెట్టెడివాఁడు వేదనిందకుఁడును నాస్తికుండును గృహనాశకుండు
శిశుఘాతుకుఁడు శస్త్రజీవియు సోమవిక్రయియు మిత్రద్రోహకారకుండు
అనుపనీతుఁడు లంచమందెడువాఁడును శరణమొందినవానిఁ జంపువాఁడు

గీ. అమితకోపుండు కష్టంబులందుమున్న
వాని తగ్గులు నేసెడువాఁడునఁగ

వీరలందఱు నిలఁ గురువీర వినుము
బ్రహ్మఘాతుకులకుఁ బోల్పఁ బరఁగుమంద్రుఁ. ౧౯.

క. రూపమును ముదిమి సంపదఁ । గోపము ధైర్యంబు నాశకులహీనుల దు
ష్ప్రాపకము శీలమును నారీపరత హరించు నిండు క్రీడను భూపా. ౨౦.

గీ. చదువు దానంబు తపమును జన్మమనఁగ
నాల్గు నిహమందుఁ గీర్తిసంధాయకములు
సత్యమార్జవమానృశంస్యంబు దమము
ననఁగ నాల్గును స్వర్గలోకాధ్వములగు. ౨౧.

ఉ. ఎందువసింతు రార్యు లది యే సభ యా సభలోన నెల్లెడన్
బొందుగ ధర్మము న్బలుకఁ బోయెడువారలె యార్యులంచు దా
మందురు ధర్మమెద్దియు నిజాంచితమో యది ధర్మమంద్రు ని
ర్నిందము గాఁగ నే నిజము నిశ్చలమౌ నది సత్యమో నృపా. ౨౨.

క. జ్ఞానులకు గురువరుం డ। జ్ఞానులకు నృపాలవరుఁ డశక్యానుచల
స్థానవులకు దండధరుం । డానతిఁ జేయుదురు వీర లవనీనాథా. ౨౩.

గీ. ఋషివరోత్తమ శక్తియు జీవనదుల
వృద్ధియు మహాకులీనులవృత్తి రాజ
భావమును బంకజాక్షులభావ మేరి
కైన దుర్గ్రాహ్యమగుఁ గాదె మానవేశ. ౨౪.

గీ. ధరణిసురపూజకుండును దాయభాగ
ధర్మవర్తనుఁడును రిక్తదానకరుఁడు
పౌరమను జేష్టమార్గానుపాలకుండు
నైన రాజు సుఖంబునఁ నవని నేలు. ౨౫.

గీ. బుద్ధిమంతుండు సాధించు బుద్ధిచేత
బాహుబలుఁడు జయించు దోర్బలము చేత
యోగ్యుడైన నరేశుఁడు యుక్తిచేతఁ
గార్యసిద్ధిని బొందును గౌరవేశ. ౨౬.

ఉ. ధీరులు శౌర్యసంజ్వల దుదీర్ణ యశస్కులు యుద్ధమేదినీ
ధీరులు సత్యభాసురులు దేవసమానులు పాండుపుత్రు లా
కౌరవనాథ తండ్రివలె గాంచుము నిన్నును నీవు పుత్రవ
ద్వారియెడన్ ఘటించి సుఖపాలిడి పొందుము సర్వసౌఖ్యముల్. ౯౭

వ. ఇట్లు పలికిన నీతివాక్యంబులు విని ధృతరాష్ట్రుండు మదీయతాపోపశమం బగునటుల నింక నయవాక్యంబులు పల్కుమనెనని చెప్పిన మీఁది వృత్తాంతంబు సెప్పుమనుటయు. ౯౮

క. సురనరపూజితచరణా। కరుణావరణా సుమాళి కమలాభరణా
సరసీభవపతిపావక। సరసిభవామిత్రనయన సాగరశయనా. ౯౯

గద్యము. ఇది శ్రీమత్పరమపవిత్ర హారితసగోత్ర మల్లాదృన్వయ సహస్రపత్రపద్మ మిత్రాధీతసకలతంత్ర రామస్వామిశాస్త్రిపౌత్ర వేదవేదాంతజ్ఞాని శ్రీ రామావధానిపుత్ర బుధవిధేయ రామస్వామినామధేయానుజ సూర్యనారాయణశాస్త్రి ప్రణీతంబయిన విదురనీతియందు ద్వితీయాశ్వాసము.

విదురనీతి

తృతీయాశ్వాసము

క. శ్రీనిగమాంతవచోగ। మ్యానిర్మలనిర్గుణానిరామయనిత్యా
మహానీశహృదయశరణా। మానవశైలాది జంగమస్థిరరూపా. ౧

వ. దేవా వైశంపాయనుండు జనమేజయునకిట్లనిచెప్పందొడంగె. ౨

గీ. సాధ్యులకునత్రిసుతుండు హంసస్వరూపుఁ
డతిమనీషుండు సెప్పిన యర్థములైన
పూర్వకాలేతిహాసంబు బోధకముగ
గానవినుపింతు శ్రద్ధతోఁ గౌరవేశ.

మ. శ్రుతిశాస్త్రస్మృతిపాఠ తత్పరులు నీశుద్ధస్వరూపాత్మపో ౩
షితనిర్గంటిమిమాకులబు కడుసంభావ్యంబగున్ సర్వస
ద్గతిదంబైననయంబు వల్కుమనిసాధ్య వ్రాతమర్థింపన
త్రితనూజుండగుహంసుఁ డప్పలికెన్ ఏనావనోద్యోగియై ౪

క. వినుఁడీ సత్యముధర్మం। బును ధైర్యంబును శమంబుఁ బొందుచు చిత్తం
బును శుద్ధిచేసి లోకం, బును దనవలెఁ జూచునట్టి పురుషుఁడు సుధియౌ. ౫

క. తానాడు పరుషవాక్యము। మానవహృదయముల నెల్లమడియించునదూ
ర్జ్ఞానము తన్నంటఁగించును। గానమహాత్ముండు దానిఁ గర్హింపఁదగున్. ౬

క. పరుఁడెవఁడైనఁ దన్నుఁ బలుబాధలఁ బెట్టిన దిట్టికొట్టినన్
బరుసపుమాటలాడినను బ్రాణముదీయుటకున్ యత్నించినన్
గురుగతినాతనిం దలఁచి కోపములేక సహించియున్నటన్
ధరనెవఁడుండునో యతనిఁ దత్త్వవిదుండని యండ్రు పండితుల్. ౭

క. మౌనంబు వరము సత్యము। మౌనంబునకంటె వరము మధునిజనయవా
క్యానిజముకంటె వరమగు। దానికినధికంబు సత్యధర్మవచనమున్ ౮
భూమిలోన నెట్టి పురుషునిఁ గొల్చునో
గొనములట్టి వచ్చుమను జానకును

కాంచి చూడనిట్టి ధర్మంబమరులార
ప్రేమరకీటధర్మసమము గాదె. ౯

ఆ. గెల్వఁబడక తాను గెల్వక పరకోప
పశము గాక కోపపదము గాక
భూషణంబుతోడ భూషణము గూడి సరి
జూచువాఁడు దివము జూచువాఁడు. ౧౦

క. ఒరులకుఁ గఁగ భాగ్యము మాంది! నరయుచు మార్దవము సత్యము నుతయుచుఁగన్
బరిభాషించునె నండా! సరసోత్తమ పురుషుఁడం ద్రదు నయవేత్తలిలన్ ౧౧

ఆ. ఆడితప్పకుండు సద్ధీనవచనంబు
లాడుచుండెడి ఇష్టదౌత్రికార్య
సాధనంబకోరు స్వాంతరంగంబున మధ్యముండు నరుఁడ మర్త్యులార. ౧౨

క. ఉపకృతిఁ జనుమనుబరులను! నపకృతిఁ జలఁచు ననుఁ జనించు నపమర్గమునన్
గుపితుండగు నెనసిక్షా! త్రిపదము గాఁడధమరుఁడ ధీయుతుఁడగుటన్ ౧౩

ఆ. భూరిభావమునను సూక్ష్మమునీపను
ధనమునకును సత్పవమునకునైన
దుర్లభార్థములను గోడనెసిద్ధించు
ధరమహాత్మునపరిచయమున.

క. అనిహంససిద్ధులకుఁ జెప్పినవితనిత్తుత్త చెల్వవిని కురుపతియున్
వినయముతో విదురుని యడి! గెనుగొన్న కులంబులెట్లు కీర్తింపఁబడున్ ౧౪

వ. అనిన విదురుండు. ౧౫

చ. శమము తపంబు దన్నులను జన్నములాఁకలిగొన్న వారిక
న్నము సలిలంబునిచ్చుటయు నప్రతత భూషణయుక్త కన్యదా
నమును బరాభివృద్ధి సహనంబును ధైర్యమున్న యిప్పని
త్యమువదలించు సెప్పుట నరాధిప యుద్ధిమహాకులంబగున్.

క. పిత్రాచారంబును దే! దత్రియబరసంబు సత్యతత్పరతయున
న్నిత్రస్నేహము పుణ్య! క్షేత్రగమనముండు నెచట శ్రేష్ఠకులమదే ౧౬

శా. దేవబ్రాహ్మణవృత్తి చౌర్యము ద్విజద్వేషంబు తన్నిందయున్
స్త్రీవిత్తాహరణంబు భూషణనని కీప్రాణ్ధ చార్యంబుక

న్యాయికార్యము వేదశాస్త్ర పఠనత్యాగంబు సేవంశమం
దావర్తించునో దానిదుష్కృలముగా నార్యుల్ వచింత్రోన్నృపా. ౧౯

క. హితసంభాషణుడౌనుసూ
నృతవాక్యుండైనండు జేయునెయ్యమువాడే
మతిమంతుడు బాంధవుడును
హితుడును సద్గతియు సత్కులీనుడు భూపా ౨౦

క. మానసతాపమువలనన్। జాను నశియించు రూపనశియించుబలం
బానశియించును నిద్రా। హానిం గలిగించు దానికి దృష్టముకలదే ౨౧

క. వినుము మనస్తాపము చెత। మునుంగృత్యము తీర్పం బొందంబోదగ గ్రహితల్
వినిసంతసించుదురుకా। వృథాశోకము విడువుము వ్యయ్య పూనుమ వర్తా౯. ౨౨

క. జననము మరణము సౌఖ్యం। బును దుఃఖంబధిక చింత మోహము సయుశం
బును గీర్తియు గ్రాసము గవ। చ్చును ధీరుడు మోదిగాకు శోకింపంపటన్.

గీ. బలిభుజంబులు నెమ్ములప్పైజంబు
కంబులును మృగనాభుల దొకుచు బోయి
నట్లు నృత రాష్ట్ర ధార్త రాష్ట్రావళియును
బాండవులమీదికేగుట పరగుచుండు ౨౬

క. నరుడైనను విడువకెప్పుడు। పరిచయులను భక్త జనులం బాలించునోయా
నరునే మూపవలంతును। బరిచర భక్తాళి విడువ భయపడుసున్నృపా॥

గీ. పరిచరుండెవ్వడధిపతి భావమరసి
సర్వకార్యంబులను వేగ జక్కజేయు
హితముకర్తవ్యమును బ్రతికింపునైన
పల్కుబల్కును వానిని బాపవలయు ౨౯

గీ. ఏవ్వడాజ్ఞప్తుడై కార్యవిహాసడించు
నెదురుపల్కుదురభిమాన మెపుడలంచు
ప్రాతికూల్యంబుగా నెప్పు వరగుచుండు
వానిశీఘ్రంబుగా రాజు వదలవలయు. ౩౦

క. చురుకుందనమును జెలివియు
కరుణయు పుంస్త్వంబు బలము కాంతియు దృఢవా

క్షుద్రసహాయ్యంబులు సెలగాడు
కరుఁడొప్పెడు దూతయంద్రుసు నయవేత్తలిలన్. ౫౧

క. పరగృహమున కతివేలం। బరుగందగదంగణంబు నందునిశిన్ని
ర్దరపోవందగ దధిపతి। వరియించిన కాంతవలవవలదు నృపాలా. ౫౨

గీ. సిగ్గుగల్గెడు భూపతి సేవకుండు
పుత్రుఁడును భ్రాతనష్ట విభూతికుండు
బాలపుత్రులుగల్గెడు భర్తృహీన
వర్జనీయులు వ్యవహారవాదమందు. ౫౩

గీ. స్నానసంధ్యావిహీనుండు సర్వవైరి
యమిత్రభోజనపరుఁడు మాయావచుండు
జీవహింసకుఁ డనృతోక్తి జీవనుండు
వీరిఁ జేర్పంగఁదగదు నివేశమందు. ౫౪

క. కృపణునిఁ బరనిందకునిన్। విపినంబులఁదిరుగువాని విద్యాహీనున్
గృపలేనివానిధూర్తుని। నెపుడును యాచింపఁ గూడదిలఁగురునాథా. ౫౫

క. ధనమున జనసాహాయ్యము। జనసాహాయ్యమున ధనముసంసిద్ధించున్
ఘనమొక్కటి దాని నెడఁబా। సిననొక్కటి పొందరాదు సిద్ధముభూపా.

క. పసుగురకు శుభదమునుబనా హృదయంబున కిష్టమైనకృత్యంబును జే
యఁదొడఁగి నారాయణునిన్। మదిదలఁచినసిద్ధమగును మానవనాథా. ౫౭

క. కులవృద్ధియు పౌరుషమును। బలముపరాక్రమముకృషియు పాండిత్యంబున్
గలనరునకు బ్రతుకుంగడ। వలనిభయంబుండ దెప్డువసుధాధీశా ౫౮

ఆ. సూతసుతుఁడునీదు సుతశతంబును పాండు
పుత్రపంచకంబు పొందిమైత్రి
సాగరాంబరంబు సర్వభూతలమును
గలసియేలుట్రొప్పు గౌరవేశ. ౫౯

ఉ. కౌరవనాథ నీసుతులు గౌరవమొప్పఁగ పాండుపుత్రులం
జేరిని భూమినేలు బడిసేయుచునన్య భయంకరంబులౌ
శూరజనుల్ మృగేంద్రములు క్రైవడితామువనస్వరాష్ట్రులై
[illegible] ౬౦

చ. బలములలోఁ గనిష్ఠమగు బాహుబలంబు ద్వితీయమౌను మం
త్రులబలముల్ తృతీయమగు రొక్కము బల్మి పితామహాది పూ
ర్వులబల మోధరాధిప చతుర్థము వంశబలంబు పంచమం
బులమతిశక్తి యాఱవది యెక్కుడు చూడ యథాక్రమంబుగన్. ౬౧

గీ. శ్రేణిమచ్చికలందు నారీరతి ప్రి
సంగములయందు వేదశాస్త్రములయందు
శతృలందును సుఖమంచు సర్వమందుఁ
బ్రాజ్ఞుఁడగువాఁడు నచ్చికఁబడయఁడధిప. ౬౨

క. ఉరగము పావకమును కే, సరియున్ మతిశాలియైన జ్ఞాతిసుతుండున్
నిరుపమశౌర్యులు కతమున, బరిహాసింపంగఁ దగరు పార్థివముఖ్యా. ౬౩

చ. అనలము డాగియుండి సకలాగమగర్భములందు వాయుపీ
డనమున జలించి చెడుకుట్టంబుల రాపిడిచేఁ బ్రదీప్తమై
వనము దహించు రీతి శమవంతుఁడు శూరుఁడు బుద్ధిశాలి జ్ఞా
తినరుఁడు వైరదీప్తుఁడయి తీవ్రముగన్ బరిమార్చు దాయలన్. ౬౪

క. లతలెట్లు వృక్షముల సం, గతిఁ జెందక పెరుగవట్టు కౌరవవరనీ
సుతులట్లె పాండుభూపతి, సుతసాంగత్యంబు లేమి సుఖపెంపరిలన్.

వ. అనిచెప్పి వెండియు, ౬౬

గీ. పెద్దలేతెంచుచుండిన బిడ్డవాని
ప్రాణములు మీఁదికెగయును భ్రమమమందు
నెదురుగాఁ జేగి యంఘ్రులకెఱఁగి తిరిగి
ప్రాణములు వాఁడు చెందును పార్థివేంద్ర. ౬౭

క. ఏవాఁడు లోభి ధనికుఁడు, భూవిబుధులకన్న పానపూజలు సంగం
డా వానినార్యజనములు, జీవచ్ఛవమనుచు భువివచింతురు భూపా. ౬౮

ఆ. బ్రహ్మచర్యనియమ భంగుఁడౌ వైద్యుఁడు
కల్లు త్రాగువాఁడు గర్భహంత
శ్రుతులనమ్మువాఁడు చోరుఁడు క్రూరుఁడు
నతిథులైనను దగదర్చింప. ౬౯

గీ. లవణమన్నంబు పాలు తైలంబు పెరుగు
తేనె మాంసంబు ఫలములు తిలలు గుడము
నేయి రక్తాంబరంబులు నీరము లివి
విక్రయింపంగఁ దగ దెప్డు విప్రులకును. ౭౦

ఆ. హోమములొప్పముల ను నెగ్గులగ్గలస్తుతి
ధిక్కృతులనుఁ దుల్యదృష్టిఁ జూచి
లోపరహితుఁడయ్యుఁ గుంపని వాఁడునై
చెలఁగు భిక్షుకుండు శ్రేష్ఠుఁడధిప. ౭౧

క. నీవారాన్నాదుఁడు సురో, గావిష్టుండగ్ని కార్యయతుఁడును సురభూ
దేవాభ్యాగతసేవా, భావుండగు తాపసుండు పావనుఁడధిపా. ౭౨

క. అనసూయుండు క్షమియుం, డును మధుర శ్రావ్యవాక్యుఁడును ధననియమం
బును గుప్తదారుఁడును స్త్రీ, జనమునకున్ వశుఁడుగాఁడు జగతీనాథా.

ఆ. సకలధర్మములకు సాధనభూతలు
ధర్మభక్తిపరలు పావనగుణ
లింతులు గృహమునకు నిందిరాతుల్యలు
గాన నెప్పుడు సతులఁ గావవలయు. ౭౪

క. ఏవాని మంతనంబులు, భావింపఁగ రావొ బంధుపరమిత్రులకే
నా వాఁడు పెద్దకాలం, బీవసుధ సుఖంబుగాంచుఁ బృథ్వీనాథా. ౭౫

క. వనమందుఁ గాని హర్మ్యం, బునఁ గాని మహీధరప్రపృష్ఠమున నైనన్ని
ర్జనగృహమందైనను మంతనమూహింపంగఁ దగును ధరణీనాథా. ౭౬

ఉ. మంత్రణమాచరించునెడ మందులు గొందఱు రాజకీయ దు
స్తంత్రములందుఁ దేరనియ శక్తులు గొందఱు దుష్టమానసుల్
మంత్రులు గొందఱుండెదరు మంత్రధనంబులఁ గావ దోషముం
గాంత్రు నృపాలు రట్లగుటఁ గాంచి యమాత్యపదంబు నీదగున్. ౭౭

క. వేదాధ్యయనము సేయని, భూదేవుండఖిల కర్మములకున్ వలెసం
ధ్యాదుల నెఱుఁగని మనుజుఁడు, మేదినిమంత్రిత్వమునకు మేల్కాఁడధిప

సీ. స్థానవృద్ధిక్షయజ్ఞుండు సంధివిగ్ర
హాదిషాడ్గుణ్యవిదితాత్ముఁడనవనింద్యు

తస్వభావుండునగుమంత్రితనరశేనేని
సర్వభూతలమధిపతి సాధ్యమగును. ౭౯

క. ధనకోశము నెఱిఁగి తనం, తనదాఁగృత్యములఁగని ముదంబును గోపం
బును గాని వ్యర్థపుచ్చని, జనపతి కేవశ్యమగు నుర్వీతలమెల్లన్, ౮౦

క. చామరమున ఛత్రంబున, నామమున మహోన్నతాసనంబున ముటమున్
భూమీశుఁడొందిహితవి, ప్రామాత్యులతోడ ధనములంచఁగవలయున్.

క. సతిమతిఁగనుబతిపండిత, మతి నెఱుఁగున్బండితుం డసుమంత్రులమతిభూ
పతి యెఱుఁగును భూమీశుల, మతిభూమీశుండెఱుంగుసమనుబాధీశా,

గీ. శత్రుశేషంబు గలిగించు సర్వకాల
సర్వదశలందున పకృతినుర్వి గాన
వధ్యుఁడైనట్టి శత్రుండు వశ్యుఁడైన
వానిఁదప్పకచంపంగవలయు భూప, ౮౩

గీ. వృద్ధబాలాంతురాతిథి విప్రులందు
గోపమునుంచుటకూడదు కోపిదునకు
ఖలహితంబగు నన్యాయకలహమందు
వాంఛవదలుట్టవలయును వసుమతీశ, ౮౪

గీ. బుద్ధివలనధనంబును బుద్ధిలేమి
నఖిలదారిద్ర్యమ్మునువచ్చు ననఁగ రాదు
కలిమిలేములుగతజన్మకర్మఫలము
లగుటజనులందుఁ బ్రత్యక్షమగుటకతన. ౮౫

గీ. ప్రియవచుండు కృతజ్ఞుండుభృత్యపాల
కుండు దక్షుండు సకలార్థకోవిదుండు
నైన భూపాలకుండు హీనార్థకోశుఁ
డైనజనులెల్లస్వాధీనులగు దురధప, ౮౬

గీ. నూఱ్వురాత్మజులకు నోమునోచితేని
పెద్దకొడుకనునట్టి దుర్ప్రేమచవలి
జనులకహితుండునగు సుయోధనునివర్జ
నీయుఁగాఁజేయఁబాడియానీకుదేవ, ౮౭

ఆ. చెడుటకన్నసుఖమగు సిరిసిరియందురె
సంపదన్సుఖమగు క్షయము క్షయమె
చెడఁగనుండె నీను సిరిపెద్దకొడుకుచేఁ
గానవానివిడుట కార్యమధిప, ౫౯

వ. అనినధృతరాష్ట్రుండు,

క. నయమానుజ్ఞానముధర్మము, దయతోఁ జెప్పితివి గాని తనయుని నెడఁబా
సియునికిమ్మతి నాకునుడుప, వోయతో ధర్మస్థితోఁ జయమా యనుమనుక్తిన్‌.

వ, అనినసతండును,

ఉ. పాపపుబుద్ధివారి నపవాదకులన్ ధనవృద్ధిగర్వులన్
గోపభయుతాంతరంగులను గొండెము సెప్పెడివారలన్ బర
స్త్రీపరులన్ శోత్రాత్ములను క్రీడయొకింతయు లేనివారినిన్
భూపరిపాలకా వినుము పోలదుపొందులఁ బొందు చెప్పెదున్ - ౬౦

క. గుణహీనులైనదాయలె, రణమునకుంబిల్వఁ బగరురణశూరులు స
గ్గుణవంతులు కుంతీసుత, మణులేమని చెప్పవచ్చు మానవనాథా. ౬౧

ఉ. ఏకమాటసెప్పెదన దేమనినన్ యశమెల్లదిక్కులన్
గానఁగఁజేయుమార్గమును గాంత్యమెయిందలఁపోసి పాండుభూ
జానిసుతాళితోఁ రణము సల్పక సంధియొనర్చి వారి యి
ష్టానుగతంబుగానడచు టందటికిన్ శుభదాయకంబగున్, ౬౨

ఉ. దాయలతోడఁ బొందు సతతంబును బొందిసహప్రచారముల్
జేయుచు నన్యవైరుల విశేషమదంబు లణంచుచుండినని
ర్దాయకముగా జరించుటది మంచిదియైహికపారసౌఖ్యసం
దాయకు లెంచిచూడ వసుధాధవ దాయలుగారె యన్నిటన్. ౬౩

ఉ. వారునువీరు యుద్ధమున వశ్యముగానొనరించిరేనిసా
పోరునవీరిచచ్చుటలు భోరునవీచనిసోకఁగాన్వయో
కౌరవరాజనీమనము గ్రాగెడుమంచము నెక్కుదీవునీ
గౌరవమెల్లఁబోవునటు గానఁదలంపుము సంధిసేయుటల్. ౬౪

ఉ. నీసుతుఁడా సుయోధనుఁడు నిర్దయుఁడై మును జేసెగాదెకం
తీసుతపంచకంబునెడనేరముదానినిఁ దీర్చుభాగముల్

సేసిసగంబువారికిఁ జెందుము సౌఖ్యము సత్యవాక్ తృష్ణీ.
శాసనబద్ధులౌ నరులు సౌఖ్యము నొందుట చిత్రమా నృపా. ౯

క. పాపోదయఫలకార్యము, నేపండితుఁ డెఱుఁగ దలంపఁడే పొందును వా
డేపురుషుఁడు చేయునో వాఁ, డా పాపము వలన నరకయాతనము నేయున్

క. పుత్రవిజ్ఞానంబును బండితమైత్రియు సక్రమ మొకటియు లేదు బృహా
స్పతితుల్యుని కైనన్ ధీమా, పతిధర్మార్థములు తెలియఁ బద్ధతిభువిలోన్.

క. మతిచేత బుద్ధిచేతన్, శ్రుతిచేతన్ గనిగ్రహించి సొంపుగ విదిత
ద్గతి నెఱిఁగి చూచి మనుజుం, డితరులతో మైత్రిఁ జేయ నేగఁగవలయున్

క. వినయమున దొలఁగు నపయశ, మనుపమ శౌర్యంబువలన నణఁగు ననర్థం
బును శాంతివలన క్రోధము, వినుమాచారమున దౌష్ట్యవిధము దొలంగున్

క. సుకులీనుండైనన్ దుష్టకులీనుండైన నెవఁడు సజ్జనమర్యా
దకులోఁ బడువాఁడే మైత్రికి సమ్మాన్యుఁడు సత్యధీవరులు నృపా. ౧౦

క. ఏవానిరహస్యంబులు, భావంబులు కృత్యములును బ్రజ్ఞయరయఁగా
నేవాని మనమునకు సరి, గావచ్చునొ వాని మైత్రిఁ గలయుదురధిపా.

గీ. ధార్మికుండు కృతజ్ఞుండు దైవభక్తి
పరుఁడు వశ్యేంద్రియుండు సద్వంశజుండు
సత్యవాక్యుండు మధురవాచాపరుండు
నైనమిత్రునింపు పొందునకర్త ధరాధిప. ౧౧

క. మత్తుల యెడ దుఃఖార్తుల, హత్తున నాస్తికుల యెడఁగు పురుషుల యెడ
ద్యాత్తుల యెడఁ బరబాధక, వృత్తుల యెడ లచ్చి నిలువ నెంచునె యొ

క. అతిశూరుని మతిశాలినిఁ, గృతధర్ముని సత్యవంతుఁ గీర్తిపరుని స
ద్వ్రతకరుని సద్గుణాఢ్యుని, సతతము వరియించు లచ్చి స్వయముగ

గీ. వీతిహోత్రఫలంబులు వేదములగు
సుగుణవృత్తఫలంబులు శ్రుతములగును
రతితనూభవఫలవతి రమణియగును
దత్తభుక్తఫలంబగు ధనము భూప. ౧౨

ఆ. తాపసోత్తములకు దపము బలంబగు
బ్రహ్మవేత్తలకును బ్రహ్మబలము

దుష్టమార్గులకును దుష్టతబలముం ద్రుం
సజ్జనులకుబల్మి క్షాంతియగును.

ఆ. అన్నవస్త్రహీనుఁడైన పేఁనుబోలి
విద్యరానియట్టి విప్రుఁబోలి
సంతతిరహితమగు సంగమంబునుబోలి
రాజశూన్యమైన రాష్ట్రమగును.

క. మదమును మోహంబలసత, చపలతయు ధైర్యంబుగోష్ఠియునార్ష్యయుగర్వం
బుదయూశూన్యతయననివి, చదువఁదలఁచు వానికుండఁ జనవుమహీశా,

గీ, నిత్యమొక్కటిధర్మంబనిత్యములఁసు
ఖంబుదుఃఖంబు జీవమేకంబునిత్య
మౌనుదేహంబ నిత్యంబుగానభూప
నిత్యమైన పదార్థంబనింద్యమగును,

గీ, దుష్టదానప్రభాషణదోషరహితుఁ
డతిథిగుర్వగ్ని దేవతాద్యర్చకుండు
స్నానసంధ్యాపరుఁడును సత్యభాషి
యైనవిప్రుండు బ్రహ్మైక్యుఁడౌను నృప,

క, వేదాధ్యయనకరుండును, గోదేవబ్రాహ్మణార్చకుండునుయజ్ఞా
గ్న్యాదికరుండును రణాని, ర్భేదితుఁడును రాజుస్వర్గప్రవిష్టుండధిపా,

క, అవనీసురార్చన పరుఁడౌను, వ్యవహారన్యాయవర్తివైశ్యుండుజగ
ద్భవనంబులఁజూచుచుఁదా, నవరించుచు శక్తిఁగొలఁది స్వర్గముఁజెందున్

క, ఉత్తమజాతీయులఁ, దనచిత్తమునందలఁచివారి సేవించుచు దు
ర్మత్తుఁడుగాకగ్రహించుచు, నుత్తమవాక్యములశూద్రుఁడొందుదివంబున్,

వ, అనియీప్రకారంబుగా చాతుర్వర్ణ్యహితంబులగునీతుల నెఱింగించి,

క, శ్రీరామజసహితుని దుర్వైరాంతకు నఖిలధర్మ నైమష్యానిభూ
భారవహునిఁ జేయుచుఁగుం, తీరమణాగ్రజుని సుప్రతిష్ఠంగనమా,

వ- ఇట్లువిదురుండు సెప్పిన ధృతరాష్ట్రండో మహానుభావా విదురా నీవుసెప్పి
న సకలధర్మంబులవలనఁ జాంచిత్యలయ్యెందుఁబక్షపాతంబుగల్గనగు దుర్యో
ధనునియందుఁగల్గప్రేమ వారించుచున్నది; ఇంతకుఁజైనంబును వినాయటి

యేరికైన శక్యంబె ఎట్లయినను గానిమ్ము నేను దైవంబునే నమ్మితి
నని చెప్పెనని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె నదియు,

క॥ సకలాంధ్రానిత్యా, యకళంకయశస్వలయ నిరాధారపిపి
లక్షముఖ్య బ్రహ్మాలయ, యకలంకానందరూప హరిహరనాగా॥

—*గద్యము*—

ఇది.

శ్రీమత్పరమ పవిత్రహారితసగోత్రపా
ల్లాప్యన్వయసహస్రపత్రిపద్మ
మిత్రాధీతసకలతంత్రిరామ
స్వామిశాస్త్రిపౌత్ర వేదవే
దాంతజ్ఞ శ్రీరామావ
ధానిపుత్రబుధవిధేయ
రామస్వామినామధే
యానుజసూర్యనా
రాయణశాస్త్రిప్ర
ణీతంబయినవిదుర
నీతియందుత్పతీ
యాశ్వాసము
సంపూర్ణము.

BHAMINEEVILASAMU

TRANSLATED

From the original Sanscrit of

PANDITARAYALU *alias* JAGANNATHAKAVI

BY

BULUSU PAPAYYA SASTRI.

FIRST EDITION.

COCANADA:

PRINTED BY S. RAYULU, AT THE BALASARASWATI PRESS,
AND PUBLISHED BY THE AUTHOR.

1902.

Price. Rs. 0-4-0.

Copy-right.

భామినీవిలాసము.

ఇది

పండితరాయలను బిరుదుగల జగన్నాథకవిచేత

రచియింపఁబడిన సంస్కృతగ్రంథమునుండి

బులుసు పాపయ్యశాస్త్రిచేతఁ దెనిఁగింపఁబడినది.

మొదటికూర్పు.

కాకినాడ:

శ్రీబాలసరస్వతీముద్రాక్షరశాల.

1902

వెల రు. 0-4-0.]

[కాపీరైటు.

శ్రీ

పరబ్రహ్మణేనమః॥

కృతిసమర్పణము.

ఉత్పలమాల.

శ్రీహరిసేవ యా నెరులసేమముకై తనువొప్పగించుటం
చూహానెఱింగి సంతతపరోపకృతివ్రతమూని ధన్యుఁడై
శ్రీహరిపాదపద్మములచెంతకుఁ జేరినసాధుమూర్తికిన్
శ్రీహరికిన్ ననున్ దనయశేముషిఁ బెంచినమేనమామకున్.

శ్రీరస్తు.

భామినీవిలాసము.

౧ భాగము.

ప్రాస్తావిక విలాసము.

తే గీ. శ్రీపరబ్రహ్మము నుమదిఁ జేర్చి డిల్లి। రాజరాడ్దత్త పండితరాజబిరుద
యుతజగన్నాథకవివిరచితము భామి। నీవిలాసము నిప్పు డాంధ్రీకరింతు.

క. ధారుణి నతిమధురంబును। సారస్వతజలధిమథన జనితమునగు మ
త్సారకవిత్వామృతమ। వ్వారిగ సుఖమొసఁగు నానువారలకెల్లన్. 1

తే. మత్తకరులెల్ల నాశాంతవృత్తులయ్యెఁ। గరిణులు దయాస్పదములు, మృగమ్ములసమ
శీలములు; భువి నెవరిపై సింహ మిపుడు। ఖరనఖమ్ముల పాండిత్యగరిమఁ జూపు? 2

మ. మును పుత్ఫుల్లసహస్రపత్ర వితతిప్రోద్యత్పరాగోత్కరం
బున సౌరభ్యముఁ గన్న నీటను సరోముఖ్యంబున న్మానసం
బున నున్నట్టి మరాళిభర్త యిపు డెప్పోల్కిన్వసింపంగ నే
ర్చును భేకాకులమైన పల్వలమునన్ బ్రోన్మిశ్రపంకాంబులన్. 3

ఉ. తూరుపుఁ బట్టు దప్పి గొని తొందరచూపులతోఁ జకోరముల్
కైరవముల్ వికాసమును గాంచెడి, మారుఁడు విల్లు దాల్చెడిన్
వారిరుహాస్యలన్విడిచి పాఱఁగఁ జూచెడి మాన, మిప్పు డో
నీరజసూతి, చందురుని నీరదపంక్తుల నేలగప్పెదో. 4

ఉ. ఓ వికచాంబుజంబ, మదమొప్ప భవద్విగళన్మరందముల్
ద్రావెడి భృంగ మింపగు విధంబున ఝుమ్మని పాడుఁ గాక; నీ
తావుల నెల్ల దిక్కులను దానొక కోర్కియులేకయే కడు
న్వ్యాపఁగ నేగు వాయు విఁక వేఱువిధంబగు చుట్టమౌఁ గదా. 5

క. నిను విధివశమునఁ జేరిన। దనిభృంగము నెడలఁ, గుటజమా, యవమానం
బును జూపకు; మధుపూరిత। వనజాతంబులకు నద్ది బహుమాన్యమగున్. 6

క. అలికులసమాకులంబై। యొలమావి తలిర్చు వఱకు నెందేనియుఁ, గో
కిలమా, నీరసదివసం। బులను వనాంతరమునందుఁ బోయికడపుమా. 7

క. రసమెఱుఁగని కొంగలచేఁ। బొసఁగెఁ దిరస్కారమనుచుఁ బొగులఁగ నేలా?
భసలములు మధురసజ్ఞము। లెసఁగుతఁ జిరజీవులగుచు నెపుడుఁ గమలినీ. 8

క. అతినీచమైతినను చున్। వెతనొందకు మెప్పుడుగాని, పెనుకూపంబా;

సతతము సరసహృదయమవు, నితరగుణగ్రాహివగుచు నెనసెదుగానన్.
క. ఘనమధుసంభృతవికస । ద్వనజాతమునందుముందు వాసరములు వే
ఱ్ఱనుగడపినభృంగమునకు । మనసెట్టులుకుటజమునకు మరలెనో, యహహా!
క. ఓమలయజమహీరుహమా, । నీమహిమము నెవరు పొగడ నేర్తురు భువిలో?
నేమియన, విషముఁ గ్రక్కెడు । పాములఁబోషింతు సౌరభంబు వెలుచుచున్.
క. కనఁగలరేమెవరును, జం । దనభూమిరుహంబ, యుష్మదలఘుమహిమమున్?
నినుఁ బాతనముగఁ దీసెడు । జనులకుఁ, బొడియయ్యు, నిడుదు సౌరభపుష్టిన్.
క. ఓరాజహంస, నీర । క్షీరవివేకోద్యమంబు సేయకనీవే
యూరకయుండిన, నిలనె । వ్వారుభవత్కులమొనర్చు పనిసేయుదురో.
క. జనులోకకొంపఱు, వెలికిన్ । సునిశితకరవాలధారచొప్పున సహికం
బెనుబూరులగుచుఁ, గేవల । మనుపమకరుణాప్రపూర్ణులై యుందురులోన్.
క. అరవిందమ, తేంట్లుభవ । న్మరందమును దనివిదీరఁ ద్రావిమొఱయుఁగా,
కొఱుఁడు ప్రవీణుఁడు లేఁడిలఁ । బరిమళములు దెసలనెఱపఁ బవనునికంటెన్.
చ. వేగముసేసుదీక్ష మగువేసఁగియెండలనెండ, వేడిచే
నెగఁగనెద్ది తావొకద యీపయిఁ బాంథుల, కన్మనోవ్యథ
ల్లాగుచు, మార్గమధ్యమునఁ గ్రాలుకొలంకులజీవనంబు లే
యాఁగదధన్యముల్, తలఁపనంబుధిజన్మమదేలకాల్పనా?
క. కొలనా, నీవెండినఁ, బ । క్షులుగగనతలంబుఁ బట్టుఁ, గూజద్భృంగం
బులు సేరురసాలమును । మ్మ్రల, నీకనతిదీనమీనములగతియేమో.
క. జలజిని, మధుపమునందుం । బలెవాయువునందు సౌరభవిలోభంబుం
దలఁపకు; ఘనుఁడయ్యును, లో । కులమోదముకొఱకె, యాచకుండతఁడయ్యెన్!
క. మాలతి, మానముఁ బూనకు । మాలలితరుతుల్ మిళిందమాలాపింపన్;
చాలుమువదాన్యగురువులు । మాళిన్సురతరువులెంతొ మన్ననదానిన్.
. మలయజమా, గుణనిధివై । చెలఁగునినున్ జేరరానిస్థితిఁ ద్రోయుద్విజి
హ్వాలునుంభరించెదవు, మా । కలవియొయెన్నంగఁ దాపకొన్నత్యంబున్.
క. ఘనసాక్షిలముఁ జిరినేవ, రో । సెను మధుపంబెల్లయొడలఁ జెట్లన్నయు, నీ
కెనవాయు న్నాకూమ్మను గ । న్గొనఁ జాలనిదయ్యె నెంతనను, రసాలంబా.
క. గరపరిమళకక్షపూరి । కరించుసురతరులవిరులఁ గాలూనిలయు, నీ
[illegible] । [illegible]ముల, నోమునకరంబు, ధన్యంబు, సహకార.

క. పావనమయి వింధ్యజనగ। నీ వెండుచునున్న యప్పుడేనియు, నేఁడా,
భావింపుతడవు తగునే। మోపీథులఁ బాయు నీరము న్లోఁగొనుటల్. 23

క. ఫలపత్రపుష్పలక్ష్మి। న్వెలయఁగ నినుఁ గాన మెపుడు, పృథుకంటకసం
క్షులనిండియుండు వేఁయా। ఫలతోఁ పన్నిన్నుఁ జేరఁ జను, నో తుమ్మా. 24

క. కోకిలమా, నీవివ్వని। నేకంబవు, కూయఁ బోకుమీ మధురముగాఁ
గాకులు నిష్కారణంబులు। నీ కాపద సేయకుండ నిజకులశంకన్. 25

క. తరుకులశోభంగాల్చుదు। ధరఁ బ్రాణులకార్తిఁ గూర్చితగు మంచున నే
సురుచిరగుణముంగని, భూ। ధరరాజమ, శిరమునందుఁ దాల్చెదు దాసన్. 26

క. కలభంబా, నినుఁ జేరిన। యళినవమానింపఁ బోకుమా యెన్నండున్;
ఇలదానమహితవంతా। వళి ములు నద్దాని నెత్తి పైఁ బెట్టుకొనున్. 27

క. సురగరణీరుహ సుమనః। పరిమళ సేవాఖిలార్థపరిపూరణమై
పరఁగెడి తేఁటికిఁ గుసుమాం। తర సేవనమిది విడంబనము కేవలమున్. 28

క. కోకిలనికరము నడిగెను,। లోకంబున నెల్ల తరువులుం గనె నైనన్
నీకెనఁగనలేదయ్యెను। మాకందమహీరుహంబ, మధుపం బెందున్. 29

శా. ఆరామాధిప, స్వల్పతోయములతో నైనం, గృపాత్ముండవై,
ఘోరంబైన నిదాఘకాలమున నీక్షోణీజమం దీవు చె
న్నారం జేసితివెట్టి పుష్టి, యది సేయం జాలునో కోకజలా
సారంబుల్ నలుదిక్కులన్నె యపు వర్షావారిదం బేనియున్. 30

మ. ధరనిస్సారము; దిక్కులంబొదివె వాత్యల్; చండమార్తాండము
ద్భరమయ్యెన్; మతిహీనుఁడయ్యెను వనీపాలుండు; సంపంగికి
న్మగు భూమి న్లయ పంబెసర్వమిటు, లైనన్, దోఁపఁ జేసెంబయో
ధరవర్యా, యమృతంబుఁ జిల్కెడి నినుం దా బ్రహ్మ యెందుండియో. 31

మ. విగళద్దానమిళన్మిళిందమగు కుంభిప్రాత మెచ్చోటని
ల్వఁగలేదో భయలోలనేత్రమయి పూర్వ, మ్మాలు కన్మౌక్తిక
మ్మగు ద్వారమ్మున నిప్పు, డమ్మృగకులాధ్యక్షుమ్ము సింహమ్ము సద్
ర్గగతే మ్మాట, నయో, సృగాలములు సంరావంబు గావించెడిన్. 32

క. తరులన్నిటియెడఁ దుల్యా। దరుఁ డైవనపాలుఁ డెచ్చవయ వకుళమునం
బొరయింపఁ, డైననదిసుమ। పరిమళముల దెసలనళిరవంబుల నింపున్. 33

చ. వలమగు ప్రమానుబంధననిబద్ధము; గొమ్మలు మొంటుదిట్టలున్,

నిలయమగమ్యపర్వతము; నీకుభయంబెటు? గాని, యీవన
జ్జ్వలనుఁడు, జ్వాలలంబలుపువాఁడు, కృపారహితుండు, ఘస్మరుం,
డెలుకదరించునామనమునందొకరుండు, మహీజరాజమా. 34

చ. జలజహితుండు గ్రీష్మమునఁ జండకరంబులమండఁ జేయఁగా,
జలదమ, నిన్దలంచుచును జాతకమెట్టులొ దీర్ఘవాసరం
బులుగడపెన్; లభించితివి పుణ్యమునన్, నడిగండ్లరాల్చని
స్తులకృపఁబూనితే, నెవరితోనిఁక నిప్పుడుసెప్పనొప్పనో? 35

క. పరిగళితలతాతతియై। తరునికరముదావకీలదగ్ధముగాఁగన్,
గిరిశిరములఁగురిసెదు, జల। ధర, మెండుగ, నేమిశ్రీమద మొప్పి, కహహా! 36

క. ముసుభీకరగర్జితముల్। విని, పాంథుఁడ, మనమునందు వెఱపందకుమీ;
వినవో, జగదార్తివారణ। మునకుంజీవనమొదానముం జేయుఘనున్? 37

చ. నిరుపమమోదమునీచలువ, నీదగుకీర్తి దిగంతవర్తి, త్వ
త్పరిమళమున్ త్రిలోకవిదితం, బయినన్, వినుమొక్కమాట, యీ
నరగుణపంక్తిసెల్లవిషపావకకీలలఁ గ్రక్కుకోటరాం
తరసముపాశ్రితోరగవితానము మ్రింగుఁ, బటీరభూజమా. 38

తే. గీ. లేదవేత్రు; దాక్షిణ్యములేదు; ప్రీతి। లేదు; సంగతియైనను లేదొకింత
అట్టులయ్యును, నున్నతుండైన ఘనుఁడు। తాహరించును లోకులతాపములను. 39

చ. రమణీయమైన, నిర్మలసరస్సునఁబుట్టిన, నిందిరేశుహ
స్తమునవసించినన్, సురలఁదావులరంజిలఁ జేసినం, బర
న్యములగుసద్గుణంబులిఁక నన్నియుఁ గల్గిన, నబ్జమా, ద్విజో
త్తమమగుహంసయందు రతిఁదాల్చిన నున్నతి యద్దియౌఁజుమీ. 40

ఉ. తీరమునందుదొర్లెడిని దివ్యమణుల్ వడిగ్రావపంక్తితో,
నీరచరాళితోడ హరినిద్రను జెందును నీజలంబునన్,
క్షీరమహాంబుధీ, యిటుల నీయవివేకము నీమహోన్నతిన్
ఆరసినిందసేయుదునొ, యట్టులుగాక నినున్ స్తుతింతునో? 41

క. ఏలాయీరత్నంబులు?। ఏలానీలాభ్రసదృశ మీనీమేనున్?
ఓలవణాంబునిధీ, చోరఁ। జాలదు నీనీరుతృషితజనములనోరన్. 42

ఉ. ఇంతటినీరసంపదవహించియు నార్తులతృష్ణ దీర్పవో
క్కింతయు నిష్ఠవేగపడవేని నిదాఘమునందుఁ బద్మినీ

కాంతుఁడు సర్వలోకములుఁ గాల్చుచునుండ, సరోవరంబ, నీ
వెంతయుఁ జిక్కిపోయి, యపుడెవ్వరి తృష్ణను మాన్పనేర్తువో? 43

క. అలిగెదవు, లేనియెడలం। బలుకుదు నే నొక్కమాటఁ, ద్వద్యాచకుఁడౌ
జలదుఁడు విడిచిన నీరం। బుల నేనియు నీవు విడువవు, మహాంభోధీ. 44

తే. గీ. వానకాలపువేళ, గంగానదీప్ర। వాహమునుఁ జేరఁ జనునిను సలనపనము,
గానియట్టానిముందు రంగత్తరంగ। తతులఁ బ్రకటింతు, పదినీకుఁ బగదుసుమ్ము. 45

చ. అమరులు నందనమ్మున సురాగసుమంబుల, నెట్టియానఁ బ్ర
క్తములగువానినే, యెపుడుఁ దాముసు మూర్కొనుచుండ్రొయ మ్మిళిం
దము మధుకాంతుఁ జేసి, నిను దైవవశంబునఁ జేరినంత, లో
భముఁ బ్రకటింతువేని, నిను, పారిజమా యిఁకనేమి పల్కుదున్. 46

తే. ఎంచలిమృణాలముల్ భుజియించి, జలముఁ। బీల్చి, యంభోజములను సేవించినావొ,
అట్టికాసారమునకు నేమైనమాఱు। మేలు గావింపఁగలవె, మరాళసత్వ? 47

మ. భ్రమరంబా, మధుమాసవాసరము ప్రారంభంబునం, దేనిపు
ష్పములందాడుచుఁ బాడుచుత్సవముమించం జేసితో, యారసా
లమహీజాతము, దైవయోగమున, లీలం బాయ, మర్యాద వే
గముగా వీడుదువేని, తుచ్ఛమిఁకఁ నీకంటెన్ మఱేదిమ్మహిన్? 48

మ. హరిణీసంఘములోన నీవు గురుగర్వాంగుండవై యిష్వనాం
తరమందేటికిఁ, గృష్ణసార, విహృతిన్గావింతు? నిర్భిన్నకుం
జరకుంభోద్గతనవ్యమౌక్తికవిరాజన్మార్గమైనట్టిభీ
కరపంచాస్యవిహారభూమి యిది నిక్కంబంచు నూహింపుమా. 49

క. పేరాఁకలినవసియు, గజ। వైరియగు మృగాధిపుండు, భయరహితంబై
చేరువఁ దిరుగుచు నున్నను,। సారంగకులంబు నెట్లు చంపఁగ నేర్చున్? 50

క. కరికుంభంబులఁ జీలిచి। ధరఁ బన్మౌక్తికవిభూషితం జేసినయా
హరి నేఁడు చెప్పఁ గలుఁగునె। హరిణంబుల యెదుటఁ దనపరాక్రమ, మకటా. 51

మ. కరియూథేంద్ర, మదాంధలోచనుఁడవై, కార్కొన్న యిక్కానసాం
తరభూమిన్ వసియింప కొక్కతుణమైన న్నిలిఁక, నెన్నెచ్చెలీ,
హరినాథుండు మహత్తరోపలనికాయంబు న్నఖాగ్రంబులన్
ద్విరదభ్రాంతినఁగల్చి భూధరగృహన్నిద్రించుచున్నాఁడిటన్. 52

క. గిరిగహ్వరములఁ దిరుగకు। గురుగర్వముతోడఁ, జంటతూనయయిన యా

హరిశిశువులేచినన్, భువి। కరిణీశేషంబెయగును, గజశాబంబా.

చ. భువినినిసర్గమార్గమున భూరుహసంతతిఁ బెంచుచున్, నిజో
పవనమునన్ వనీవిభుఁడుపాఁతెనుదా; వకుళంబునొక్కఁటన్
ఎవఁడెఱుఁగంగనోపు నది యేకొసనోపడియుండి దిక్కులె
ల్లవికచమంజరీసురభిళంబులుగా నొనరించునంచెపన్?

ఉ. ఏయదియిట్టటుంగదల నెల్లెడఁ దుంగతరంగవిభ్రమం
బాయతమందరభ్రమణమన్భ్రమ దిక్కరిమానసంబులన్
జేయునొ యట్టిరాఘనము స్ఫీతతిమింగిలభక్షణక్షమం,
బేయెడసల్పుఁ గేలిఁగలహించి పయోనిధిఁబాసియేగినన్?

ఉ. కాననమందుఁ గొంతగజఖాదితమయ్యెను, గొంతమంచునన్
స్యానతనొందెఁ, బక్కినదియూష్మమునన్ ఖరభానుతప్తమై
మ్లానతనొందె, మూలఁబడి మంగళసౌరభమెల్లదిక్కులం
దీనెడియాలవంగలత నేర్చె దవానల, మక్కటక్కటా.

ఉ. మానితదేవలోకసుషమాకరమైతివి, కల్పభూమిరుట్
స్థానమవున్ శచీంద్రసుకృతంబుఫలంబవునైతి, సత్యమే,
కాని, సతంబు, నందనమ, ఖాండవమేర్చిన పావకుండుదూ
రానమెలంగుఁగాకయని ప్రార్థనసేయుదురాప్తులవ్విధిన్.

చ. జనులుస్వకీయకార్యముల సంపడినుండి ననున్విహంగఁద
ల్పునగొనముక్కునంబొడిచి పోయెదఁ బంజరమున్ దొలంగినే,
ననుచుశుకంబభీప్సితమయామృతమానుచునుండ లోసకిం
జనియెను హస్తిహస్తసదృశంబగు సర్పవరేణ్యు, మక్కటా!

ఉ. శైలతటంబులన్మెలఁగు చంచలచిత్తమృగంబులార, మీ
రేలతరంగసంకులము నీతటినింజొరఁబూనినారు? పా
తాళముఁ జేరె నిండె ద్విరదప్రభు వుచ్ఛలదంబునిర్భరా
లోలములైన పెన్సుడులలోఁబడి గండశిలావిధంబునన్.

ఉ. ఓమృగరాజశాబమ, మదోత్కటకుంజరబుద్ధిదిక్కులం
దేమిటి కాగతింబరుషదృష్టినిగిడ్చెదు? త్రాగుస్తన్యము;
క్షామములైన సర్వభువనంబులతాపము నెల్ల నార్చుచున్
శ్యామవినూత్నమేఘమిది సల్పుచునున్నది ధీరగర్జలన్.

క. జలధరమ, ధీరగర్జలు। సలుపంగాఁబోకు; మదగజములను బుద్ధిన్,
నెలగడచిననాగర్భము। చలించుచున్నయది నాదుజఠరములోనన్. 61

క. కొనగోళ్ళ మత్తగజముల। ఘనగండస్థలులఁ జీల్చుకౌశలము నే
ర్చినహరి హరిణంబుల కే। మని తెలుపంగలదు తనపరాక్రమ, మకటా! 62

చ. అమలజలంబులం జనితమై యువతీముఖసామ్యమంది, దై
త్యమథనుహస్తమందమరి, తావులదేవముదంబు సేసి, కా
వ్యములకు శంబరారికఖిలార్థమవై, తగునీ, కహో, పయో
జము, మధుపాళిఁ బ్రీతికొనసాగినచో, నిఁక నేమియందునిన్. 63

క, కరిరాజ, కనులమోడిచి। యుఁ సుఖమున నిట్లునిద్రనొందెద వేలా?
పరిణామవిషమమగు కే। సరితోఁ బగ హెచ్చుచున్నజాడం గనుమీ. 64

తే. తగని తొందరతోఁ బండితప్రకాండ। వదనములనుండి మాటలావలకుఁ బోవు;
పోయెఁబో మఱి వెన్క కెప్పుడును రావు;। సమదదంతావళముల దంతములపగిది.

మ. కలశాబ్ధిం జననంబు దారత త్రిలోకకఖ్యాతి, మావాసమున్
విలసన్నందనమందుఁ దావి దివిషత్తృప్తిప్రదం బిట్లుక
ల్పలతానామకదాతృముఖ్యగుణముల్ సర్వోత్తమంబుల్ సుమీ
కలదే నొక్క వివేక మర్థివరకాంక్షల్ దీర్చుచో నెంతయున్. 66

ఉ. నమ్మినప్రాణికోటుల ఘృణారహితాత్మతఁ ద్రుంతునంచు డెం
దమ్మునఁ జింతపూనియనుతాపమునొందకు, వ్యాధ; దొడ్డ తే
త్రమ్ముల, రాజసన్నిధులఁ, దార్క్యనరే, నినుఁబోలె గూఢభా
వమ్ములతోడ, సాధుగణవైరిజనుల్, ఖలు, లెంచ నెంతయో. 67

తే. మధురవాగ్గుంఫనముల నమ్రతవలిర్చ। సాధుజనులనమ్మించి వంచనము సేయు
వారినిన్ భరియించెను, పాఱిపోయె। నీవివేకంబుగూడ, భూదేవి, తల్లి. 68

చ. అనుపమమౌ జగద్ధితమయం బగుమానసవృత్తి, కేవలం
బనుపమితంబగు స్మృతియు నద్భుతవాగ్రచనావిలాసముల్,
అసితరసాధ్యమౌఁ గృతియు, నాకృతియు న్సుమనోమనోజ్ఞమౌఁ
జనులలఁ బండితోత్తముల సర్వము మాటల కందరానిదై. 69

క. ఘనుఁడగు మనుజుండిడుముల। నెనసియును నపూర్వమహిమ నిలఁ బ్రకటించున్
అనుపమపరిమళమును నెఱి। ఘనకాలాగురువు దహనమున దగ్ధంబై. 70

క. లలితగుణాన్వితులగుని। ర్మలచిత్తులయటుల కూడ రమణీయమె యౌ

వెలయును రమ్యంబై పరి। మళభరితంబైన కుంకుమము కాంచంబున్. 71

శా. కేళీలుంఠితశారదానగరలక్ష్మీమండితుల్ పండితుల్
గాలిన్ బ్రౌఢసరస్వతీసదననిర్యత్క్లేశచోరుల్ జడుల్
బ్రేలన్ జాలిన నెత్తిఁ ద్రొక్కు ఫణిరాడ్వేదండసింహంబుల
గ్రాలన్ బాలశకుంతముల్ శశముఖ న్యాయంబులున్ జెచ్చెరన్. 72

క. గుణవులపరుషవచనములఁ। దిరస్కృతిని జెంది మహిమఁ దేలుదురు జనుల్;
వరమణులు సానదఱుగక। నరనాథుల శిరములందు నన్ మెలంగవుగా- 73

తే. చందనము వహియించును జండఫణుల। దీపమాలఁ దాల్చు మషీపటలముఁ
బూర్ణచంద్రుండు కళంకము నుధరించుఁ। బృథివిపతి భరియించును బిశునజనుల- 74

క. కోరంబడకయె సుజనుఁడు। దార చరిత్రమున జగముఁ దనుపును; శశియె
వ్వారడిగినఁ దనకరములఁ। గైరవిణీకులమునకు వికాసంబొసఁగున్- 75

క. పోసినపాలం బోలె। జ్జేసినమేలడ్డులేక నెఱిఁగుడిచియు వే
వేసమకట్టును జంపుట। కై సర్పసమానుఁడయినఖలజనుఁ డిలలోన్. 76

చ. విడిచివివేకమున్ బరిఢవిల్లఁ బఠించి నుతుల్ సహించిక
ట్టిడుమలు దుర్లభంపుఁబదమేనిఁకఁ గూర్చితివాఁడటన్ దిరం
పడియుపుడమ్మహోపకృతిపంక్తిఁ దలంపక క్రూరచిత్తుఁడై
యొడవవిరోధభావము వహించిన నెవ్వనికేమి చెప్పదున్? 77

తే. జగములో మానవు లపాయశంకఁ జేసి। దూరమున నే పరిత్యజింతురు సతంబు
ఖలజనునివానికపటము కారణమున,। విషముకతన నాశీవిషవిభునిఁ బోలె. 78

తే. స్వార్థమణఁచి పరార్థసంసక్తియందు,। నెనసి గుణభూతవస్త్వభేదైకత్రాస్తిఁ
దనరనంతస్స్ఫురితమైయుదాత్తమహిమ,। తత్పురుషవతంసము సమగ్రతఁ దలిర్చు 79

తే. జనుఁడు, వంశజుఁడును గుణశాలియైన। జెందుఁ బూజను సంగవిశేషమున సె;
అవనిఁ దుంబీఫలాపేతమైనవీణ। కట్టిమహిమను గాంచదుగా చె యెపుడు. 80

క. ఒకదోషమున్నచో, గుణ। నికరము గలవస్తువైన నిందం జెందున్,
సకలరసాయనమహితా। త్మకమయ్యును బాడుకంపుమై నుల్లిసలెన్. 81

క. తానాపదపాలయ్యు। న్మానకమేల్సేయుసుగుణమహితుం డెపుడున్;
దీనికి మూర్ఛంబడిమృత। మైనట్టిది పారదం బుదాహరణమగున్. 82

మ. వనసీమన్విహరించుచున్ శశకడింభంబు న్వెసం జూచితో
డనభీతాత్మకమై భయంబులను జెందంజాలు ప్రాణేశు చెం

తను జేరంజను సీత, రావణునిచేత న్నిహతయై, ఘోరదం
ష్ట్రినిశాటాలి పరీతయై వివశయై ప్రాపించెడిన్ దుర్దశన్. 83

ఆ. వె. బీరమెంతో పలికి వేల్పుల యెదుట, ము। క్కంటిసేయ వింటిరెంటుటయును,
వేల్పుచెలులకనుల విందగు మరుమేను। కాలిబూదియయ్యెఁ గంటిమంట. 84

తే. శాఖిశాఖలు పేశలాశనములగును,। చీత్కృతి పరంపరలు సుభాషితములగును.
తీవ్రనఖదంతదళన మాతిథ్యమగును;। తగునుగదయిది మర్కటాధముల సభల. 85

ఉ. ఏయదితర్క? మచ్చుతుతి? యేయదితీర్థము? విష్ణుభక్తియే;
యేయదిశాస్త్రి? మెద్దివిననేగునొ ద్వైతతమం, బదేసుమీ;
యేయది మేలొనర్చెడి సుహృత్పర? మాత్మమహావబోధమే;
యేయదిదుఃఖమిచ్చి యలయించెడి శత్రువు? దుష్టవాసనల్. 86

క. ఎవయందు సాధుత్వముదు। ర్జనుఁడిల వేదాంతవిద్య సకలమెఱిఁగినన్,
వనధింజిరమగ్నంబ। య్యును మైనాకంబు మృదుతనొందని మాడ్కిన్. 87

క. పరమెపుడును నైర్గుణ్యము,। ధరగుణగౌరవముఁ దాల్పఁ దగదెవ్వారున్;
పెరుఁగు నితరభూనిరుపహారో। త్కరము, పటీరద్రుమంబు ఖండితమె యగున్. 88

ఆ. వె, అలసరోపసర్పణానంతచింతాహు। తాశనజ్వాలచ్ఛిఖాశతమున
నంటఁ బడని యంతరంగంబు లొప్పార। బ్రతుకుసాధురీతిఁ బావనములు. 89

క. తనగుణసంతానముచే। తనువివరంబులను గప్పిదాఁచుచు, శూన్యం
బున, నైతము గుణవత్త్వ, మ్మొనరించుచు, సుజనుఁడొప్పు నూర్ణాయుగతిన్. 90

క. ఖలజనుఁడు సుజనతూలం। బులఁ బ్రోచుటలోననగ్నిఁ బోలినవాఁడౌ,
న్యలదుఃఖచిహ్నానార్పఁగ। నిలవాయునిభుఁడు, పొగడ నెవ్వండోపున్. 91

క. పరగుహ్యనిగూహనత। త్పరము, గుణియు, లోకవాంఛితము, నౌలలితాం
బరముం బోలిన సుజనో। త్కరమున్ ఖలజనుఁడు మూషికమువలెఁ జెఱుచున్. 92

ఆ. వె. స్వచ్ఛమహితకీర్తి సౌరభ్యలశునంబు,। శాంతిశిశిరతా కృశానుమూర్తి,
సదయ భావకుసుమజలనరమార్గంబు। ఖలుఁడు, సుజనదుఃఖకారణంబు. 93

తే. పుష్పఫలపత్రచయభారమును వహించి। శైత్యపీడను ఘర్మరుజన్ భరించు,
నన్యహితమున కాత్మదేహంబునిచ్చు,। నట్టితరువును దెలతు నౌదార్యగురువు. 94

క. కాలాగ్నిన్ ముద్దుగొనన్,। వ్యాళాధిపుఁ గౌఁగిలింప, హాలాహలముం
గ్రోలం, జూతురు, దుర్జను। నోలిన్వాకపడుచుకొనఁగ నూహించుజనుల్. 95

క. కనఁబడనీదు వివేకము,। వనవము, దుర్మదము, సేవాదలకడు నెం

డిన చేలవిడిచి యుస్నతి। నెనసి గిరులపై నురారన్భత్తి నెలపుటన్. 96

ఆ, వె. అవనిగిరులు గురువు, లంతకంటెను నుర్వి। గుర్వి, దానికంటె గొప్పజగము,
అంతకును మహాత్ములగువారు గురుతరుల్, । వారుస్థిరత విడరు ప్రళయమునను. 97

తే. విత్తవములాక సంబున విత్తినట్లు। వాయువున రమ్యచిత్రముల్ వ్రాసినట్లు,
గీటులను నీటిమీఁదను గీసినట్లు,। ఖలునిపట్ల సత్కారము సలుపుటెల్ల. 98

క. వానరమున కేయూరం। డేనియు వక్షమున హారమిడుచో, నదియు
ద్దానిన్నాకను మూర్ఖుఁ। బీనాసనముగను మణిఁచిపెట్టుకొనుఁగదా. 99

క. మలినుఁడవు జన్మకుఁడవుఁజ। పలుఁడవునయ్యు, నెటు, రాగవతియును విలస
జ్జలజాస్యయు సరసయునై। వెలయు సరోజినిని నీవువిడిచెదు, భ్రమరా? 100

క. ధనికవ జనుఁడుతనకై। ధనముఁగొనన్నోము మలినతంగనుటరుదే?
వనధికడజల మొసులకై। నను గైకొను మేఘుమెల్ల నల్లనివగుఁగా. 101

గీ. జన్మమన్నను దుగ్ధసుశైలమందు;। జాతియన్నను గాత్రంబు, సంగమన్న
భుజగములతోడ; నైనను, బొందితీవు। స్వగుణగణమున మహిమంబు, జంపనంబు.

ఉ. ఏమిటికో మహాత్మ గడియింపఁగఁ బూనెదు సద్గుణంబులన్?
నీమహిమాప్తికేని, విను నేనువచించెద నొక్కసత్యమున్;
ఏమహనీయవస్తుతతి యెంతయు శోభనమైయెసంగునో
యీమెయి వెంచుచున్నకలి యెప్పుడు దానినెమిత్రింగెడుంజుమీ. 103

గీ. దెసలుపొగగవిమ్మనట్లొప్ప, దేహమగ్ని। వోలె పళితాబ్జములు వాయువులు పనింపఁ,
గోవెలకు నిన్నువిడిచిన, నోవసంత,। సౌమ్యతామ్రపళామ్రగుంజద్విరేఫ. 104

క. కరటిభ్రమమునగిరుల। న్గరివైరి మహాప్రతాప నఖరాగ్రములన్
ఎరకయి చీల్చియు మాంసముఁ। బొరయదుప్రతికూల దైవమున నించుకయున్. 105

ఆలకించి గర్జితము, నిశాచరజాత। మయ్యుఁ పల్లవరంగట హరికిశోర
ముఖుక వేవేగనంగంబులాదుగమడిచి। యించుకయు నడిగాకుండఁబొంది యుండు

క. ఖల, దివ్యమతీ, యేమని। పలుకుదు నీసుగుణపక్షపాతంబును; ని
ర్మలతమగుణ సాధుజనం। బుల, క్రొయిమ్ముఁ బచలు, మఱచిపోవన్నండున్. 107

క. ఖల, నీచరితము విద్వాం। సులయెదుటన్నిష్ఠయించుచుం జెప్పెదఁ, గా
క, లహాతకఘాధిధమునఁ। దెలిపినదేచాలు, దుర్మతీ, పాపాత్మా. 108

క. [illegible] । వానలము, సుశీలభూరుహాగ జేంద్రంబున్,
[illegible] । హానిల, [illegible]. 109

క. ఖలులయిన వారలెంతయు । వలఁతులు సాధుహితకార్యభంగమునందున్,
ఇలనిర్దోషుల ప్రాణం । బులను హరింపంగ సర్పములుకుశలంబుల్. 110

క. నాలుక సెగమున నిల్పి । వ్యాళింబన్నగుఁడు ఖలులవదనము లందున్,
ఏలా, కాఁపున్నన్, జనుఁ । డీలుగు, నదిముట్ట, మంత్రిహీనుండగుచున్. 111

క. ఒనరించితి వీవెంతయు । ఘనకార్యము, మంచిపేరు గడియించితి, వో
యనుఁగుఁజెలికాఁడ, దీవిం । తును పద్దయు నేనునినుఁ బ్రతుకునన్నాళ్లున్. 112

క. నిరతపరకార్యపరుస । త్పురుషులపలుకులు సుధామధురములు, మనముల్
శరనిధిగంభీరమ్ముల్, । శరదిందువికాస నిర్మలంబులు యశముల్. 113

క. పునుగుజ్జీవితముగఁ జే । యును జైత్రుఁడు వచ్చనుచ్ఛిరోపహతరుత్,
మ్మునితలఁచుచున్నకోకిల । మును వ్యాధుండేసె హృదయమున నొకకోలన్. 114

క. సురుచిరగుణహీనుండగు । నరుఁడు మహాంబరుఁడయినను శోభింపం,
డరసినయంతనె శోభా । స్ఫురితములగు పూలవెలుఁగు బూరుగుభంగిన్. 115

గీ. బురదలేక కొలను పొలుపొందు నెంతయు, । సభవలిచ్చు పిశునజనులఁదొలఁగి,
పరుషవర్ణములను బాసి కావ్యమువగు, వెలయుమనసు విషయములను విడిచి. 116

క. పరఁగాస్యమ్ములలోకో । త్తరతత్త్వమెఱుంగువాఁడు తఱచుండఁడు; పు
ష్పరసమ్ములు నుగ్గమ్ముల । నొరయఁ డెఱుంగంగలఁడె మధుపమొక్కఁడు దక్కన్?

క. సరజస్కయు ఘణియును బాం । డురనప్త్రయుఁ గంటకావళులుగలదియునై
పరఁగెడి కేతకి, నోమనసా, । కరమా, సేవింతువె, ట్లకట! సిగ్గిఁడినై? 118

క. తానమ్ములేనిరాగము । మానములేకున్నయట్టి మానవపతియున్
దానమ్ములేని పంక్తియు । జ్ఞానములేనట్టి యతియునుసములీ ధాత్రిన్. 11

గీ. నరులసద్గుణగణమది యొరులవలనఁ । గాక తనయంతనే వన్నెఁగాంచు నెపుడు;
గట్టిగానొక్కచెప్పిన కారణమునఁ । దెలియవచ్చును కస్తూరివలపుతలఁప. 120

క. పొరయుచువినీ గర్వమ్ముం । బరిమళరాజమగు సౌరభముగలపంచున్,
గిరిగుహ దాఁగినదీనున్ । బొరయించుచు వండ్రినిదియొహో, కస్తూరీ. 121

గీ. దుర్మతులఁబాయఁగాఁ జేయు, నిర్మలముగఁ । జేయుఁజిత్తంబు, ఘనతిమాయఁ జేయు,
మఱియు భూతదయను గడు నెఱయఁ జేయు, । సుజనసంగతిఁ గనరానిశుభములెవ్వి?

క. నిరతము పరోపకృతిత । త్పరములు విమలములునగు నెపల్ గలుగుమహా
పురుషులపలుకులు మందుల । కరణిన్ దోఁచెడిని మొదలఁ గటువులయికడున్. 123

గీ. తేఁటిపాటువలెఁ బొందుపాటులందు । పనసుతుల్ వినఁబోవమిన వినవుమునను.

పలుకులం జెవినేలుచుఁ బరగుచునట్టి । లవనియందు కులమికాక్కానసని తలంగు- 124

సీ. మృతుఁడై బ్రతుకుట, లోభిత్యాగ మిచ్ఛఁగనుట, । జారిణిస్వకాంతునం దనురక్తయగుట,
పాము సాధువై యుండుట, పాలసుండు । చెలిమిఁ బలుకుట యు, నపూర్వగుణులు ధరిత్రి
గీ. ఎంతయుత్తమపురుషుల యింతులకును । లేదు విశ్వాసమనునది లేశమేని;
రాజవల్లభయయ్యుఁ గైరవిణిమధుప । గణముతో రమియించును గాదె యలరుచి. 126

క. ఆహాగంబుకి దెయ్యె సౌఖ్యం । బిదె, వరుగంబడి యొసంగ నించుక యైనన్,
నచింగ నసత్స్వాంబున్, । గడవం గారాదు విధి, యకట మనుజాలనున్. 127

మత్తకోకిల. చండదోర్యుగకుండలీకృతచాపదండవినిర్గమత్
కాండఖండితశత్రుమండలుఁ గాంచి నిన్ను రణంబునన్,
ఖాండవాటవి మండఁగా నృపతి గాండివుండయి నిచ్చలో
పండపండితుఁ బాండుసూను నెపం బలంపఁ దెనంటిలన్ ? 128

క. పండితముల మంజాగతిన్ । ఖండితపృక్కంజముల వికాసముఁ గూర్పన్,
మండితనిస్పందమలు, చండాంశులసత్కరములు, సౌఖ్యము లిడుతన్. 129

భా మి నీ వి లా స ము.

2. భా గ ము.

శృంగారవిలాసము.

క. కలుగవొకప్పుడు రాహువు । వలని భయమ్మను గళంకపాండుత్వమ్ముల్,
కలయఁ గన్పట్టు, నోనె । చ్చెలి, నీ నెమ్మోము ముగ్ధజిగి మెండొందగున్. 1

క. నీమెయిమార్దవముకడన్ । దామరలతిపరుషములు, మృణాలము లైనన్
గోమలములుగా, వరయం । దా మెంతటి వెన్నెలింక ననకిసలయముల్ ? 2

క. నలినాయతలోచన శ్రమ । జలకలితకపోలతల విచలకాంచనకుం
డలమగుపశావిశేషము । దలఁచిననిపుడును నెవన్ ముసంబిగురొత్తున్. 3

క. చేరుము మనిమాపునఁ, గ । స్తూరీతిలకమిడి, సౌధతుంగాగ్రంబున్
స్మేరాననవయి, చెలి, యల । రారంగు ముఖములు, వెలుఁగు నాశాముఖముల్. 4

గీ. అకట ! పాయంతనాం బుహోభనమున । యారుపరమంపహసిత, మాయూఁ పులును,

ఆకలంకవిషధరమసురాననంబుఁ, । దలఁపనామదినిపుడు సుస్మారమొసవు. 5

క. గురులకుఁ బ్రొద్దునఁ బ్రొక్కెడి । వరవర్ణిని, వారు, పుత్రవతివగు, మనఁగా,
సధరస్మితమోదపూర్ణా। దరమైకడగంటఁ గెలనదయివారు బ్రియున్. 6

గీ. గురుజనుల భీతిచేతనన్నరయునపుడు। పుట్టుచున్నవ్యాకులతనుబూని యొప్పు
హరిణనృశయరవిడిన తామరలఁబోలి । మెఱయుకన్దోయి, నక్కటా! మఱవ నెపుడు-

క. సుమతీ, యనుక్రమమునం । బరామలకామ్రదాడిమశ్రీఁ గొనియు
స్మరురోజమ్ములు గైకొనఁ । గదిరెడిశుండాలశాబఘటసంపత్తిన్. 8

గీ. నీలనీరేజదళనేత్ర, నీయురోజ । పాళిజంబీరఫలముల లీలనేలి,
భాసమానసునస్తకుంభములనణఁచి, । స్వర్ణభూమిధరంబుతో స్పర్థపూను. 9

క. జలజాయతాక్షి, నీచె । క్కిలియుత్తరదిశయటంచుఁ గీర్తింతుమదిన్,
లలితాలకమగునటరా । జిలునురువై శ్రవణలక్ష్మి చెన్నదలిర్పన్. 10

గీ. వేకువవెలుంగుఁ గనుఁగొని విడినపోక । ముడినిజేఁ బట్టి పొన్నును విడువఁ బోవు
పోలఁతిమిన్నపొందామరపట్టఁ బోలు। పొక్కిలిమెఱుంగునామదిఁ దక్కెదిపుడు.

గీ. ఆటపేక్కలోన బోటికత్తియలందు । నడరి నాదుపల్కులనుకరించు
చున్నముగుదవన్నెనుండి నామాటల । వినిమెఱుంగుఁ దీవవిధమునొందె. 12

గీ- చనుటకైనేను నట్టిదోసంబుఁగట్టి । కల్లకోపముతోడఁ గేకలిడుచుండ,
నశ్రుమయమైబాష్పపూరితనయనకమల । యొలతాంగిననుంబతిమాలఁ దివిరె. 13

గీ. మృగవిలోలవిలోచన పృథ్విలాస। మంతరంగంబుఁ జోరకుండు నంతవఱకె,
స్మృతులుశాస్త్రముల్ పురాణమ్ములు వెతకివెతకి। పడసినట్టివివేకంబు స్వస్థమగును.

గీ. పతియరుగుదెంచెనని చెలులపల్కుటయును। గడపలోనికి నచ్చెరువడుచువచ్చి
వెన్నెలవితాననెపుడు నాకన్నదోయిఁ, ' జల్లఁబఱుపంగలదొ మృగశాబనయన? 15

క. అనినగడపైన తోషనె। దినాంతమున గడపవంక దృష్టినిలిపినేఁ
జనుదేరఁగ నపుడారసి। యనంతరము రమణివికసితాననయయ్యెన్. 16

గీ. ఇట్టికెంగేలఁ జనుమొనముట్టి తొలఁగి। దన్వరిగినట్టి ప్రియుమోము దమ్మివంకఁ
గొమ్మకెంపలరారెడు కొనలనొప్పు। కనులఱెప్పలవాల్పక కాంచుచుండె. 17

క. గురుజనపరివృత యయ్యున్। గరితనను నళీకగండకండూయనత
త్పరయై హేమలతాసుం। దరభుజమరదోఁపఁ గాంచెఁ దాఁగడగంటన్. 18

గీ. గురుజనుల కపసుంపఁగ, సరసిజాత। కోరకమున నే నల్లనఁ గొట్టుటయును,
అతిసహసంపలయుగమించుకంపిగవలఁ। గనుబొమల్ వాంచిననుఁగాంచికలఁతనొందె.

ఉత్సాహ. వినతిసేయఁ గన్నుదోయి వెలయఁ గెంపులెంతయున్,
ప్రణతిసేయ, నయయొ, బాష్పవారిధారలొల్కెడిన్,
జనఁగఁదంగ, నకట, ప్రాణసంశయంబు దోఁచెడి,
వనితరో యెఱుంగనీమనం బదెట్లు దేఱునో. 20

మ. కరుణాహీన, మృషాభిభాషణవిదగ్ధా, వీడుమీ కౌఁగు, నా
కరయంగ్రొత్తలెనీదుకూరుములు, హా, నమ్ముచున్నదాని, న్నిరం
తరబాష్పాకుల, ముక్తభూషణయు, నాతన్వి, న్ననుపింపనే
ర్తురె నీవొక్కఁడు దక్క నాకొరులె నాద్రుమున్, భద్రనిద్రాయిటన్ ? 21

గీ. తీరమందునఁ గోమలి స్మేరముఖము, । నీరమందున వికచసరోరుహంబు,
నారసి మరందపలుబ్ధముగ్ధాళిపోత, । వారమిచటికి నచటికిఁ బరువులిడును. 22

క. అంబురుహనయన ప్రియునవ । క్షంబునఁ దనసవతిరత్నసర మొప్పినది
హ్నాంబుఁ గనితోఁచనె భుజా । గ్రంబున నున్నట్టి తనకరముఁ దీసికొనెన్. 23

గీ. తలఁప, జిర, మీనదానమత్కంధరంబు, । దరనిమీలితలోచనసరసిజంబు,
నధికనిశ్వాసభారఖిన్నాంగకంబు, । అంగనాసంగమంబు పోయదు మనసంబు. 24

గీ. అలిఁ పోయి రెండుయామములకు వచ్చి । ద్వారమంతమూఱువేయనెప్పు
నన్నెఱింగి తరళనయనలోపలినుండి । వచ్చె మెల్లమెల్ల నచ్చిభంగి. 25

చ. హృదయమునందు శైవలమునిమ్ములఁ దాలిచి, సారెసారెకున్
బదములు హస్తముల్ శిరముఁ బ్రక్కకుఁ బ్రక్కకు నెత్తినైచుచున్,
బెదవులు తామయైప్రియునిఁ జేర్కొనుచుండఁగ, లక్ష్మ్యమోదును
న్నదియిదిబోటికత్తియల యక్కటికన్మను జిమ్మచూడ్కికిన్. 26

గీ. తలఁతు, నిందుండియేసిజనిలయమునకు । నేగిగురుపతివృషద్రైన యింతిపదన
కమలమును, బరివర్తితకంధరమ్ము । నానతభ్రూలతము, దరహసితముతము 27

చ. మలయభుజంగమోష్వమితమారుతపోతము లంతకోపమ
మ్ములుపడ తెంచుచున్నయవి; పుష్పితబాలరసాలశాఖపై
సలలితరీతిగానములు సల్పుచుఁ బ్రాణముగ్రోలుచున్నవి
యళియును; జీవితాశయికనారయనాకెటుగల్గుఁ దెల్పుమా. 28

క. జీవితముంగొనువాఁడవు । గావున హాలహలశుల్యఁ గానెంతునినున్;
ఏవెడఁగుజనుఁడుపలికెను । నీవుసుధాకరుఁడవనుచు, నీరజవైరీ? 29

గీ. పఱచుపెట్టిపావురమును బట్టి, బలిని, । నఱచుమగసాస్వమునకు మంచ్చిలినస నిల్పు

నన్నుఁగని మెల్లమెల్లనఁ బిన్ననవ్వు। చెన్నలరుమోముపమ్మినంచెను వెలంది. 30

గీ. ఎపుటనున్న దెసలయిరుల నడంచును,। గాకఁ గ్రాగువారికాక నార్చు
నీదుమోము వెలుఁగు, నెలఁతలతలమాని। కమ్మ, తమ్మిసొబగు పన్ను నేయు. 31

క. చనుదోయి నడుమ నాగో। ర్మానగొక్కులఁ బులకలెగయఁ, బొడఁగనుచుంజ
వ్వని, జాలకమున మోమిడు। ననుఁగని, తలవంచితత్క్షణమయిలుసొచ్చెన్. 32

క. ననఁబోఁడితనకపోల। మ్ముమునస్వపనానుకూలముగ నిడిహృదయ
మ్మునవాంఛలి నాఁడు సుతాం। మునియనుపమరాజ్యవిభవమును గీప్సించెన్. 33

క. ముహురర్థితనిద్రాంత్య। ప్రిహరాప్తిత సుతనుగండపాళింగేలన్
దహిసంటునంతఁ గరుణా। విహీనుఁడయ్యెన్, గటా! రవియునామాఁదన్. 34

క. పరిశీలితనిఖిలశ్రుతి। పురాణములఁ దాపశాంతివొషమనుకేళీ
భరఖిన్నసుతనుముఖసం। కరుహాస్యగ్రుచిరతరనకారమునబలెన్. 35

క. అవలీలనీకపోలము। లవలీపళములను గోమలతముద్దగొనన్,
గవిసెనుమహాభయమ్ము। లవళాంభోజాతబంక్తులకు నల్లదలన్. 36

గీ. యానానోద్గమమునను లజ్జాన్వితములు। శౌర్యబలశీలసౌందర్యసస్పృహములు
నైజనకపుత్రిలోచనాంభోజరుచులు। మొగిడె వికసించె శ్రీరామమూర్తియందు. 37

క. గిరిశునిచాపంబెక్కిడి,। పరితాపంబార్చిబంధువర్గంబునకున్,
నిరపాయంబుగసీతం। బరిణయమగునొక్కయిక్కమాయం, దకటా! 38

గీ. వరునిచేదృఢబాహుపంజరమునందు। నొంటగ్రహియింపఁబడిన నవోఢవధువు
బెదరి, యప్పుడ వలఁబడ్డపిల్లలేడి। కరణిఁ, గంపించుచున్నపగ్గలముగాను. 39

క ఆనిబిడనుపనిషదమృతముఁ। బూనిబిగీతార్థమఖిలమునుమది, నకటా,
వినం, జంద్రవదనను। న్మానససదనమును విడిచినదవదు పయిక్రిన్. 40

క. అకరుణహృదయా, ప్రియతమ,। యిఁక నేనినుఁ గవలిపోననీయనటంచున్,
వికలాంతరంగయైచెలి। సకియకరాంబుజముఁ గొనివెసంబ్రిలపించున్. 41

క. చిల్లరగవ్వలకొఱకై। చల్లిమ్మంబొంగ్రుగ్రుంకు సమయమునఱకున్
ఇల్లిల్లుఁ దిరుగుగొల్లల। పిల్లికు హదిసీలమణిలభించెం ద్రోవన్. 42

గీ. మొనసిరూపొరుచిని బాపుకొనఁ దలంచి। హరిముఖాంబుజలావణ్యమానునంత,
నకట, స్వశరీరసహితమానఖిలజగము। నందునరవిందలోచన కరుచిప్రస్తె. 43

గీ. నీకునెమ్మేను స్వర్ణసన్నిభమటంచుఁ। బ్రేలు, టక్కటా, నిజముగఁ జెలితనము;
ఆహతాశముతాను హుతాశునంచుఁ। బడు నెపథనత్తులారోహఘాగ్రమునందు 44

గీ. పలుమఱును నుత్సుకత్వమునలనమేళి । నమ్ము, నిగ్గుకపోలవిలాసమునకుఁ, జెంగు
లోచనాంభోరుహములపంక్తులు వెలంగుఁ । గరము తిరుగాలలవిక్షేపసంగములను.
గీ. వనరుహవిలోచనల కుచద్వంద్వమునకు । గౌరవమ్ముగల్గించి యాఘనముగఁ జెంగు
తరుణపురుషుల ధైర్యమాదరవివేక । హీనమా, యిది క్రమముగ్గ వచ్చినట్లు సుసిరు. 46
క. పలుకులతీయఁదనంబున్ । విలసద్గతివిభ్రమములు వలయింపుచుదిమి
క్కిలియున్ సారసదళనయ । నలుబాల్యము జాతిజావ్వనము పొందినపూపన్. 47
క. నిరవధికమ్మగుశోభా । గరిమంపనరారుపాలఁతికన్నులు పసరుం
దరళిమలై తాముపర । స్పరవీక్షానంపవిరహభారమునవలెన్. 48
క. ఉవిదగురుపరివృతయయి యున్న వేళ । వ్యాప్తి కాంతకలనములతో ప్రవేశుఁబోవు
నసునివారించెఁ దరళితనయనకమల । స్థైర్యవనయుం త్రిశూల్కిసహ్వంపుపమున. 49
క. నయనాంచలవిక్షేప । మ్మయినను ముస్నెపుడు సయిపనక్షిగి సమునం
బయియున్నవల్ల భుఁడుమెయి । మెయిఁజేరిచియలముకోన్న మున్నదయింటిజె, 50
గీ. ముదితమానముచేఁ బెడమోము వెట్టి, । సప్రవోవుచునున్న దానిస తిసలుసు
కంధరాబంధముత్థితకరమునొప్ప । నిలిపెఁ జెక్కిలిపిక్కసునకు చేసిరుము స. 51
క. నయనపరిప్లుకమల । ద్వయమం పలిలోభమునను పరిశీలిత ప్రత్యం
బయి నీలలాటమందువె । లయు నళికస్తూరికాతిలకపంభమునస్. 52
క. గురుజనులు రాత్రియొట్లో । వరుచెంతకుఁ జేర్చునంత, వసుగృహంపుటసుం
దరలోచన, యిఁకనెయ్యది । జరగఁగలదోయనితలంచు జంకుచునపలోన్. 53
శా. చింతాక్రాంతమనస్కఁడంగజాఁడా, నీచేటుల్ విపీనసచ్ఛిశ,
లాకంతుండుం బ్రణయాకులాత్ముఁ, పదియొల్లంబోనవిస్తృతా, లాం
కాంతారత్నమ, విన్నవింతునిదియొకంతకఁ సుదీయా క్షమ
న్నింతేఁ, గోపమునూనుమీ, వపనమున్వ్రతాంపుఁ దోడించపకే. 54
చ. శ్రుతులనలంకరించుకొనునో మొదలన్ వ్యథమొందుగల్పి
తకృతిసహితంబుగా మొగముఁ ద్రిప్పుస్పగిస్పృశపాణిపద్మ కే
ష్టితములఁ బూర్వపుణ్యచయసిద్ధములన్ సుఖయించునీజగ
న్నుతిపదమైన జన్మమునునన్ గరిమన్, లలితాంగకంపనా. 55
మ. అరుదెంచెన్నళి, నిండువెన్నెలలతోనా శాంతలంశంబు, సుం
దరులింద్లొం దనవుల్ విభూషణములన్ ధరియించునప్పుడు, ప
లవో, నీమానముమానవిష్పూనను నల్కజేసి, దెమ్మాల్లి! తా

మరలేఁదూఁడులకన్నసన్నమగునీమై గ్లానిమైఁ దూలెడిన్. 56

చ. వెడలెడువేళ నింటఁ గలపెద్దలుమంగళవాక్పరంపరల్
పలుకఁగఁ గేళిమందిరగవాక్షమునన్ముఖపద్మముంచియూ
ర్పులనధరంబువాడఁగ, సరోజతటంబున నశ్రులొల్కఁజం
చలమగుచూడ్కి బాలిక నిజప్రియునారయుచున్న దక్కటా. 57

గీ. ఎపుడువల్లభుండుదృష్టి పథమునకుఁ। గ్రూరదైవఘటన దూరమయ్యె,
నపుడెమొదలుగామదంగంబు లెల్లను। స్వీయకృత్యములను జేయఁ జొరవు. 58

గీ. నిదురయుండిపె నాకునిన్న దూరాగత। వల్లభుండురాత్రియెల్లఁ గథల,
మిగులఁ బలుకనోప, మిన్నకుండుము। చెలీ, నీదుజిహ్వలోహనిర్మితంబు. 59

గీ. ఎపుడుసూతునొక్కయేణీవిలోచనా। స్నిగ్ధనయననీలనీరజంబు
విగళదశ్రువారిబిందునిరోధసం,। త్యక్తతరళభావతారకంబు. 60

క. ఆనలిననయననాకున్। గానంబడదేని లక్ష్మణా యిఁకనేలా
యీనిశ్చేతనజీవిత। మీనిష్ఫలమైన విశ్వమెల్లన్నాకున్? 61

క. రమణీమణి యిలుసొచ్చుచు। గమనాజ్ఞాలేశలాభకౌతుకమైమా
ర్గమున నిలుచు తరుణనికా। యముపైఁ గృప నయనజలరుహములం బఱపెన్. 62

ఉ. జానకిఁ గానకంపికలుషంబొనరించితినే దురాత్ముఁడన్,
మానిని, యక్కటా, బ్రతుకునాననుఁ బాసి? సుశీలకోటిమో
మేనెటు సూడనేర్తు? ననునేమనువారొకొవారు? రాజ్యమం
భోనిధిలోనముగ్గినను మున్గఁగని, మ్రింగనొల్లఁ బ్రాణముల్. 63

క. రమణుండుసపత్నినిశాం। తమునుండి నిశాంతమందుఁదనుఁ జేరుటయున్
రమణికినయనాంబుజకో। ణములన్ గెంజాయతత్క్షణమయుదయించెన్. 64

క. వినతిన్ దయితుండు క్షమా। పణముఖ్యపదమ్ములైన పదముల వ్రాలన్,
వనరుహదళలోచనలో। చనశోణితకాంతులపుడె శాంతములయ్యెన్. 65

క. లలనలతాలిమి నెల్లం। గలఁచెడిశ్రీకృష్ణరూపుఁ గన్నయువిడబి
ట్టలుక, చిరాగస్స్మృతిమాం। సలమయ్యును, దారిఁబట్టె క్షణకాలములోన్. 66

క. అతివరో, పాంథుండను మ। త్ప్రతికూలుండయిన రాజువలనన్నాకుం
దతభీతియిపుడు సముప। స్థితమయినది వసతినొసఁగితీప్పవె దాసన్. 67

క. మలయానిలమనలమ్మను। విలసన్మణిమంటపమ్ము విపినము నయ్యెన్,
లలనారత్నము తాని। ర్జలమీనమ్మయ్యె, విరహసంతాపమునన్. 68

క. కాలాగురుద్రవమ్మున్ । హాలాహలమని తలంచు నత్యంతమ్మున్,
నీలోత్పలమాలికన । వ్యాలికవ్యాలాళియనుచు భావించు మదిన్. 69

క. రమణుని సంకేతనిశాం । తమునకుఁ బోనైతి దుష్టదైవోపహతిన్,
రమణీ, జగతీశుఁడున । న్నమశరుఁడిపుడేమి సేయునో కద, యకటా! 70

క. విరహవ్యాకులమతియై । తరళాయతనయన, దయితదయితాయని, నం
దురుచున్ జూచును, జెంగటి । కరుదెంచిన, నతనిఁబరిచయము లేనట్లే 71

గీ. జాబిలియడంగు, వెన్నెలచాయమాయుఁ
గలువగుంపెల్ల మాలిన్యమలముకొనును
దెసలవెలుఁగొప్పుఁ, జెలులు సంతసముఁ గందు,
రువిద, నీమోము దమ్మి తెల్వొందునేని. 72

చ. కరువలిచందనద్రుభుజగప్రవరోచ్ఛ్వసితంబు పోలికం
గరమును వేఁడి వీచెడిని, గన్నుల నేర్చెడిఁ దావ్రుచూత, మీ
పరభృతమున్ హాలాహలము వైచెడిఁ గూజితకైతవంబునన్,
దరుణి, మృణాళమృద్వి, యసుధారణమే గతిఁ జేయనేర్చునో. 73

చ. గరితలచిత్తముత్సుకముగా నొనరించుచు రాత్రి వచ్చె, నే
కరణిని నాయెదన్నలుఁ గల్గనో కోయిఁక మాన, మంచునం
బురుహదళాయతాక్షి తలపోయుచునుండఁగ నంతలోపల,
న్స్మరనృపునాతపత్రమొయనన్ శశిబింబము దోఁచె వెల్గుచున్. 74

ఉ. ప్రాణవిభుణ్ ప్రభాతసమయప్రభఁ గన్గొనకుండఁ జేయగాఁ
బూనితదీయనేత్రముల మూసితిలీలఁ గరద్వయమ్ముతో,
నైనన తం డెఱింగె వికచాంబుజమంజుసుగంధబంధురం
బైనసమీరణంబున సహస్రకరోదయ మెంతొ నూటిగా 75

గీ. దవ్వునన్ విస్మయస్మితంబు, కొంత । దతియఁ దరళంబు, బిసనితాంతకాంతి,
గురులయెదుటికే నేగ హ్రీఘూర్ణతార । కంబు నయ్యె మృగీదృశకన్నుదోయి. 76

గీ. పులకితకపోల మిట్టె నేముట్టుటయును । లోనలేనగవొప్పు విలోలనయన
వదనసరసీరుహము మోడ్చి పలికినట్టి । తేనెలొలుకుపలుకులనెట్లు తెలుపనగును.

ఉ. ఎవ్వఁడు మున్ను నిన్ను సృజియించెనొ రాజుగ, నొకశాని నీ,
యవ్విధిన్ప్రష్టతన్ దనసమస్తబలంబును బాసియుండుటన్,
బువ్వుఁటుతుంటునాఁ బరఁగు నూత్నవిధాత్యఁడు నిష్కళంకమయా

జవ్వనియాననమ్మొక కొసంగెడి నిష్ఠ త్రిలోకరాజ్యమున్. 78

ఉ. ఎప్పుడు గానవచ్చె నిఖిలేక్షణకర్షణకార్మణజ్ఞమై
యొప్పెడి నంతసూనుమధురోజ్జ్వలరూపము, నాఁటనుండియున్
గప్పెఁ గపోలమున్ ధవళకాంతులు, దీర్ఘములయ్యె శ్వాసముల్,
దప్పెను ప్రవృత్తి, కులతామరసాయతలోచనాళికిన్. 79

చ. కులసతి శౌరిపేర్మి ముదిగొల్లల మాటలనాలకించి, వే,
పులకలు ఘర్మవారియుఁ గపోలతలమ్ముననంకురింపఁగాఁ,
దెలుపుసవిస్మయమ్ముగ సుదీర్ఘవిషాగ్నులఁ గ్రక్కుచున్న చి
ల్వలయొకిమీని పెన్పడగపై నొనరించిన తాండవక్రియన్, 80

గీ. బాల్యముక్రమమ్ముగా జాఱఁ, బడతిమేనఁ
గంతుఁ డఖిలేశుఁ డరుదేరఁ గడఁగి, పసుప,
నపుడె యమ్మృతేందు సరసీరుహములుమంద
హాసముఖలోచనముల తాదాత్మ్యమందె. 81

గీ. అతివ శైవలశయ్యాశయానయై, న। వీనసీతాంశులేఖ చందానఁ గాంతి
శేషయై, చెంతకేగుదెంచినను మధుర। వీక్షణమ్ములనే గారవించుఁ బ్రియుని. 82

క. జితపల్లవ మగునధరము,। నతిలంఘితచంద్రబింబమగు నాస్యం, బ
ప్రతిమమగు మేనుఁ దెలుపవు। సతియీజలజాతభవుని సర్గమటంచున్. 83

చ. ఒకక్షణమేమియో వపరు, నొక్కక్షణంబుభజించుమానము
న్సకలపదార్థమండలమునన్ నిగిడించును శూన్యదృష్టి, యం
గకములఁ బట్టుగానఁ, దధికంబుగ శ్వాసముఁ జిమ్మురావణుం,
డకట, మహీసుతావిరహజాతిన్ గడున్ వికలాంతరంగుఁడై. 84

క. ఉదయించెఁ, జంద్రబింబము,। గదిరెన్ వగపపుడె విరహిగణములకెల్లన్,
ముదమెసఁగె ముదితలెవ్వని। ముదలతలన్ దాల్తు రట్టిపూవిల్తునకున్. 85

గీ. అంబువాహముదయమగు నంతఁ గజ్జల। మలినమయ్యె గగనమండలంబు,
రక్తమయ్యె పథికరాజియుల్లము, మాన। వతికపోలపాళి పాండువయ్యె. 86

క. తిలకింపుము కాసారము। జలరుహసంవృతము నసదృశము నిద్రాసన్,
జెలికాఁడ, మిన్నకుండుము,। లలనలనయనములు నన్నలందురఁ జేయున్. 87

గీ. అలుకమానవిప్పుడైనను, భామిని,। యుదయమయ్యెని దెపయోదమాల,
అనుప్రియోక్తులావరారోహనయనాబ్జ। కోణశోణరుచులఁ గొల్లవెట్టె. 88

గీ. సుందరీ, నీవదనము మందహాస । కందళితమునుగని, యరవిందమనిమి
లిందసందోహముఁ, జకోరబృందముతోఁగ । విందనియు, డెందమందునానందమందు.
గీ. హాసమనరాదు రుచిరవికాసమిద్ది, । ముఖమనఁగరాదు సురభిళిపుష్పమిద్ది,
స్వర్ణఫలయుగ్మమిది స్తనద్వయము గాదు, । భ్రమరభజనీయ లతయిది రమణి గాదు.
గీ. ఖండనాభిముఖహతభూపతివిభిన్న । మధ్యవివరోన్మిషన్నభోమలినభావుఁ
డుగ్రకరములభువినేర్చుచుదితుఁ డయ్యె । వీఁడెరవి, చంద్రుఁడనుమూఢుఁడేఁడివీని?
గీ. లలనకనులస్వరూపంబు నలువుఁ దెలుపుఁ । గాదదిహాలాహలంబు నిక్కంపుసుధయు;
కానిచోఁ దన్నిపాతనమైనతోనె । యేలయునవపూరుషావళిసోలు, నలరు? 92
గీ ఎందుమధుకరంబో, మృగమో, విలోచన । మో, యొకండువెలయుచున్నదట్టి
యిదిపయోరుహంబో, మృగధరమండల । మో, మరాళయానముద్దుమొగమొ. 93
క. సువిరళముక్తాతారవు, । ధవళవిభారాశిభాసితదుకూలజ్యో
త్స్నవు, వదనపూర్ణశశిబిం । బవు, రాకవు, నీవువాస్తవము, లలితాంగీ. 94
గీ. అప్రతిమరూపనీర, లోలాక్షిమీన, । నాభికావర్త, నీలవేణీభుజంగ,
సత్పురుషనికురుంబమజ్జనపదంబు, । నైనయిత్తరుణీధుని యధికవిషమ. 95
క. రమణీ, నీవదనసరో । జమునన్ శోణాధరాంశుసంభిన్నములై
విమలతమదంతకాంతులు । రమణీయమ్ములగుఁ గేసరమ్ములమాడ్కిన్. 96
క. లలనా, కేసరములెభా । సిలునీదంతావళీరుచివ్యాజమునన్,
అలకచ్ఛలమున మకరం । దలాలసములౌమిళిందతతులు సెలంగున్. 97
గీ. ఆప్రఫుల్లనీరజాయతలోచన । తాఁదిలోత్తమావిధమునఁ బరఁగ,
నెదఁదలంచిచూడ నిమ్మర్త్యలోకంబు । నాకలోకమల్లె యయ్యెనాకు. 98
లలన, మృగనాభిపంకాంకమలికతలము । నందుధరియించి యున్ననీయాననంబుఁ
గాంచియానందమంది ఱెక్కలనువిప్పి । నోరుసారించుఁ జిరముచకోరవితతి- 99
ఎట్లునీరరుహముహిమముచేతను, దివ । సమ్ముచేతనెట్లు చంద్రబింబ,
మట్లుకినుకచేత నందమెడలుచున్న । యది లతాంగి, తావకాననంబు. 100
క. చలదళిజలజము పోలిక । నలరెడి యాతరళలోచనాననముఁ గన
న్గలిగిన, నిఁక నాకాపూ । విలుతుఁడలుగనిమ్ము దానవెఱపేమిటికిన్? 101
క. అమృతమయమూర్తి యగునా । ప్రమదకు దంభోళికఠినభావునసున్మి
త్రముగాసృజియించినయ । క్కమలభవున్ వికలహృదయుగా నెన్నఁదగున్. 102
గీ. ఫాలతలమునందుఁ గాలేయ తిలకంబు । దిద్దియున్ననీదుముద్దుమోము

రంగెసంగునంతరాసు ప్రభృంగపు। ల్లాంబుజాయితంబు కంబుకంఠి- 103

గీ. కాంతినద్వితీయుఁ గానిన్నునీవెభా। వించుకొంచుసంతసించెదేల?
ఎన్వఁడిమ్మహామహీమండలమ్మెల్ల। నరసినాఁడు, శీతకిరణమూర్ధ- 104

గీ. అసితచేలాంచలావృతమై చెలంగు। హరిణశాబకలోచన యాననంబు
యామునగభీరనీరపూరాంతరమున। వెలయు మృగలాంఛనప్రతిబింబమట్లు. 105

గీ. తామరసలోచన కపోలతలమునుండి। కుచతటమ్మునఁ బడుచూర్ణకుంతలమ్ము
మించుశశిమండలమునుండి మేరుశిఖరి। పైకిఁ ప్రేలాడుకాలసర్పమ్ము పగిది- 106

గీ. పూవుగుత్తులవంగిన తీవెకీవు,। స్తనభరానమ్ర, యెప్పాటసాటియైతొ,
పల్లవితవల్లరియును నప్పాటసాటి, స్మయవతీ, యరుణాధరవయిననీకు- 107

క. సుమగుచ్ఛానతలతలన్। గమనీయంబైన యివ్వనముసంతతసే
వ్యమయగుఁ, గుచభరనతలగు। ప్రమదలచేనెదహరింపఁ బడదే, నకటా. 108

గీ. నాదురాకకునిర్భరానందమంది। సరసిజానన రేయెల్ల జాగరమునఁ
గడపివేకువ వదన సౌగంధ్యలోలు। పాళిబోధితయయ్యెఁ జెల్వంవదయ్యె- 109

గీ. భావనాతీత శక్తివైభవసమన్వి। తుండనిప్రసిద్ధిఁ గన్నకంతునిప్రభావ
మునఁ, దలోదరి, నీముద్దుమోముచంద్ర। భావమును గన్నదోయియబ్జతయుఁదాల్చె-

క. అరయఁగ లోచనమీనయుఁ, గరతలపాదతల వికచ కమలయు, వేణీ
భరశైవాలయు, నగునీ। సరసయయిన సుందరాంగి సరసియవుఁ జుమీ- 111

క. మందమతీ, పాంథా, యీ। చందంబున నేలనీవు సంతాపంబుం
బొందెదవు! పయోధరసే। వందడయకొనర్పు, శాంతి, వడసెదు దానన్- 112

గీ. అఖిలభువనసమూహంబునమలకాంతి। మండితముఁ జేయునయ్యతిమాత్రతన్వి
గనినజనులమనంబులఁ గలిగెసంశ। యంబువెన్నెలయోమించొయనుచునిట్లు- 113

గీ. ఉల్లసత్పాణిపదయయి యొప్పునీస్మి। తాస్యఁగనువారలకు మదులందుఁ బొడమెఁ
బల్లవితవల్లియో, యిదిఫుల్లనీర। జాతపద్మినియో, యనుసంశయంబు- 114

క. నయనాభిరామమగున,। ద్దయితామణి మోముచూచితత్ క్షణమునసం
శయమందిరి నిఖిలజను। ల్పయోజమో, చంద్రమండలంబో, యనుచున్- 115

క. కనకద్రవశోభాకాం। తనుకాంతనుగూడియున్న దాశరథింగ
న్గొనిచాతకపోతకము। ల్వనినాడెఁ దటిత్సమేతవనదభ్రాంతిన్. 116

క. వనితయనియీమె నెల్లరు। ననియెదరు జనంబు, లట్లయందురుగా, కే
మనమునఁ దలఁచెదనిదియా। వనవత్పురుషాళినోముపంటయటంచున్- 117

క. దరహాసభాసరాస్య। స్ఫురదర్ణిస్నచటఁ గాంచినవిధ్రియయిందిం
దిరములును జకోరములుం। బరతరసంతోషభరితభావములయ్యెన్- 118

గీ. ఆస్యకమలముచేదరహాసలేశ। మేనిమిషమందునీవువహింతొ, యింతి
యానిమిషమందె పంచసాయకునిచేత। నఖిలజగము జితమ్ముయ్యెనవనితలంతు. 119

గీ. యమునలో నరమున్గిబిట్టార్చుచున్న। యవిబకమ్ములు! పగఁ జేసియంధతమము
చేతభ్రమింగంబడుచుఁ జంద్రశిశునికాయ। మార్తిఁగుయ్యిడుచున్నదియనితలంతు 120

క. తరుణియురోరుహయుగళము।పరస్పరాసంగసౌఖ్యభరితంబైపే
వరతరమయ్యెఁ, దదున్నతి। భరియింపకనడుముస్రుక్కఁబడె,ననితలఁతున్. 121

క. సకియరో, వదనేందుద్యుతి। నికరమటంబర్వమునికినిఖిలజగన్మో
హాకరఘనతిమిరముభవ। చ్చికురాకృతినెసఁగుననిమదిఁ భావింతున్. 122

గీ. వనజముకుళాళికుత్తుకబంటినీట। రాత్రిపగలు దివాకరారాధనంబు
సలుపుచు విలాసవత్యురోజత్వలబ్ధి। కయితపంబాచరించుచున్నయదియొకొక్క. 123

గీ. ఓవియోగిని, తీవ్రవియోగవహ్ని। కుండమగు నీహృదయమునఁ జండతరము
గాఁదపించుచునుండెముక్తాసరంబు। ప్రియజనాసంగసుఖసమాపేక్షఁబోలె- 124

గీ. వికలుఁడుంబోలె విధినిన్ను వేక్షి సేసి। కాంతిహీనుశశిన్ రాజుగానొనర్చి
టరయ లావణ్యనిధియకాత్వదాననమున్ప। జించిపెనుమోహమందెనటంచుఁదోఁచు. 125

క. లలనా, వక్షోరుహమ। ధ్యలసద్రత్నచ్ఛలమున ననురాగసమా
కలితమ్మగు నీచిత్తము। వెలువడెఁగాఁబోలుఁ బ్రియుని వీక్షింపంగన్. 126

క. మదదంతావళిగామిని। వదనవ్యాజమ్మునఁ గువలయప్రియుఁడే
యుదయించెనొక్కొనెఱపుచు। సుధాంశుజాలమ్ము నివ్వసుంధరనిండన్- 127

క. తిమిరమ్మును కౌముదియున్। గమలమును సుధాకరుండు గంధఫలియువి
దుర్మమును నెపుడేఁ గూడిన। సమమనఁగావచ్చుఁ గళలసకిమోమునకున్. 128

గీ. నెయ్యమునఁ బ్రియుండు, నెచ్చెలీ, విడువు వి। పాదమనుచుఁబలుక సకియక ప్రుడ
కన్నుదోయినుండి కడుబాష్పధారయు। మనమునుండి మానమును దొరంగె. 129

గీ. అసమసాయకుని మహారాజ్యపట్టాభి। షేకమెటిఁగితా సుధాకరుండు
ధారుణీతలము సుధారసమునఁ బూయు। చున్నపగిది దోఁచుచున్నదిపుడు- 130

గీ. పేర్మింఖదలకభారవృతమయి యొప్పారు। హరిణశాబనయన యాననంబు
లీలఁగనిభర్మమన్మిళింపసందోహమై। తనరు నీరజాతమును స్మరింతు- 131

గీ. గురుజనములతోడ నరుగుచు దరహాస। కందళాంచితాస్యకమలముగుచు

నింతికంధరమొక్కింత ప్రక్కకుఁ ద్రిప్పి। చూచెనద్దిజగము సొచ్చిడుస్నె- 132

క. కనుఁగొనకఖంజనమ్ముల్ । ల్వనితామణికన్నుఁగవవిలాసము, రుచిరా
ననమున కస్థిరసంప । ద్వనజాతమ్మెట్లు సాటివచ్చుఁ దలంపన్- 133

గీ. చందనమ్మృణాళశైవాలమందమారు। తాంబుజోశీరములు, విరహమునఁ జేత
నమ్ముఁగోల్పోయినట్టి జనమ్ములందు। శీతలత్వములేక ప్రతీతిఁ జెందు. 134

క. దినవాథుండు ప్రభాత। మ్మునవిజకరముల స్పృశించిముకుళీభూతా
ననయగుపద్మిని కిబిబో। ధనమొనరించుచు నెసంగుఁ దతరాగమునన్- 135

ఉ. ఆనతయై నితాంతమధురాలపనమ్ముల నెంత వేఁడిన
న్మానకదూరదేశగమనంబునకే నలుకన్ గడంగఁగా,
మానినియాక్షణంబునను మార్గనిరోధమొనర్చె, నొండువి
ల్గానక వ్రేలిసన్నల మెలంగెడిపెంపుడుఁ బిల్లికూనచే.

గీ. విషమశరచాపమహిమ నిర్విఘ్నమయ్యెఁ,
బాసెఁ దిమిరముతో తెప్పపాటు జనుల;
కువిదనీమోము సుధఁజిన్కుచుండెఁ; బాండుఁ
జేలదోఁచునొ దినదినమీవిధుండు. 137

గీ. మింతురెంతయు, యౌవనవంతులకువి। వేకులకునైన శస్త్రిమ్ములేకెహృదయ
భేదనముసేయుఁ జూణాలు, విపులకపట। మయమధురలీల లసితాబ్జనయన, లుర్వి.

గీ. జవ్వనమువిలాస సదనము పూర్ణసు। ధాంశువదన కెప్పుడంకురించె,
నపుడె యువజనాళి యంతరంగములు వ। హ్నిప్రసక్తిలేకెయెరియఁ దొడఁగె. 139

గీ. కనదుకనులెత్తి, నగుచుఁ బల్కు, దిదిగాక
కనుబొమల్ గూడముడుఁచు నీకథలు విన్న,
ననిప్రియునకింతి సవతికథను వచింపఁ,
దనపయింగల రాగబంధంబు నడలె. 140

గీ. హాలహాలమువలె బడబాగ్నిఁ బోలె। వ్యాళనికరముతో మకరాళితోడఁ
గలసిపెరిఁగిన యామినీకరుఁడునరుల। కుసుఖతోడుఁగించువాఁడు గాకుండుటెట్లు?

గీ. నరునకుత్తమసత్పు పుణ్యముననబ్బు; । నామెకుదయింతురు పవిత్రులగు సుపుత్రు,
లాసుతులచేనొడవు నిత్యమమలయశము; దానశాశ్వతస్వర్గపదవిలభించు. 142

గీ. దొరయె నైనను యాచింపఁ దొడఁగునేని
తోనె లాఘవమొందు, నో తోయజాక్షి

అధరమును నేను బ్రార్థించినంతలోనె
విముఖివగుచు నిరాశఁ గావించితీవు. 143

గీ. అపుడజలపూర్ణకుంభంబు హ్రదమునుండి । తెచ్చుచున్నట్టినీదుతత్తీరకుంజ
గూఢసురతోత్సవము నెఱుంగును మనోభ। వుండు భగవానుఁ డొక్కఁడపూవుఁబోఁడి

గీ. పాంథ, నీవలెనా ప్రాణవల్లభుండు। పథికుఁ డైక్లేశములు ద్రుమావళులఁ గడపు
చున్నవాఁ, డేనుజీవించియున్నదాన,। నింతకంటెనుగుశలమింకేమిగలదు? 145

క. లలనా యేలకృశించితి?। తలపెట్టఁగనేలనీకితరకథ; లైనన్
దెలుపుము నాముదమునకై;। తెలుపంగలదింటనీసతీమణిపాంథా 146

క. వనితా, నీకుపమానముఁ। గనకెప్పుడుగానిమిగులగర్వింపకుమీ,
వనములలోనెన్నెన్నో। తనరారునుఫలభరానతల్ రుచిరలతల్. 147

గీ. క్రొత్తకాంతినింపుగులుక్కెడి నీమోము,। కన్నుదమ్ములకు వికాసమొదవె.
క్షితిఁ బయోదమయముఁ జేయుచునీలమే। ఘుంబుదెచటనేనిఁ గానఁబడెనె? 148

గీ. సంజమొదలుగరవి నుపాసనమొనర్చి। వారిమధ్యమ్మునందుఁ దపంబుచేసి
జలరుహంబదియించుక సామ్యమందె। హరిణలోచన, యిపుడు, నీయాస్యమునకు.

క. సుందరి, నీవదనంబున్,। మందస్మిత మధురముగ నొనర్చెద వేనిన్,
జందురుసామ్రాజ్యమయో,। యందెడిని సమాప్తి నిపుడ యనుచుఁ దెలియుమీ. 150

గీ. మత్తుఁ దూరకెంతో మధురముగానవ్వు,। లోననల్లనేమొ కానిప్రేలు,
నఖిలమైనజగము హల్లకాయితముగా। నెల్లయెడల శూన్యసృష్టి నెఱపు. 151

గీ. మధురసమ్ముకంటె మధురమౌనీమోవి। నునుపునాదువదనమున లతాంగి,
పట్టుకొనుము నాదుపాణిపద్మముకేలఁ। బపపపడితి, నహహ, పుపుపుపుడమి. 152

మ. అలఘూపాయము లెన్నోపన్నియెటులో హర్మ్యాగ్రముంజేరి, యం
దలినవ్యామృతఫేనకల్పసుమనస్తల్పమ్ము నందొంటిమైఁ
జెలువారన్ బవళింపలేపి, చకితాక్షిన్ స్మేరవక్త్రాబ్జ, నూ
ర్పులతోఁ గౌఁగిటఁ జేర్చురాజరమణిన్ బుణ్యాత్ముఁడిద్ధారుణిన్. 153

క. అరిగినలుగడల మధుర। స్వరములతోఁ బాడుఁ, జేరువకుఁ బరువెత్తున్,
మరలున్, గిరగిరదిరుగున్,। సరోవరములందు లాలసమధువ్రతముల్- 154

గీ. ఎంతయనురాగ భరమున నిందుసుంద। రాననము నేను సేవించినానొ, యంత
యింతితత్త్వకథయుఁ బోలెనేకరసునొ। నర్చనన్నింటినుండియు ననుపరల్చి- 155

క. వాలుంగనుగవతోని। ల్లాలెచ్చుటఁగానఁబడదొ, యయ్యది, యఖిల,

శ్రీలంబూర్ణంబయినను,। వాలాయమువనమకాని భవనంబెల్లో? 156

గీ. వల్లదలకాళిలోలవృక్షవ్వలీల। నిఖిలజనములచూడ్కుల నిలువరించి,
సంజతలిఁ గాంతునింటికిఁ జనుచునున్న। యింతిగతి యేనిమదివారియింపకుండు?

గీ. విమలరదకాంతికాంతమ్ము, వికచజలజ। సంపదపహారకమ్మును సాంద్రసుధము,
నగుయువతి మోము సృజియించి వ్యర్థుఁ జంద్రు। నేలదూరీకరింపఁ డోవృద్ధ ధాత?

క. అనురాగాఢ్యముఁ జతురము। ననుకంపాన్వితము సాధుతార్ద్రిమ్మునునౌ
వనితమనోవ్యాపార। మ్మనయముహరియించునంతరంగము, నయయో. 159

గీ. ముంగురులు వ్యాళశాబకములకు బోఁటి,। కనుగొనల్ వాడిగలసాయకములపాటి,
తానుజపలకుసాటియై తనరుబోఁటి,। సౌఖ్యసాధన మెట్లగుజగతి, నకట. 160

క. కోమలి, మాధుర్యము న। ద్రామకృపయునెందు మున్నదనరె నెపుడు, నీ
యామోమునననయ్యేవన। య్యామతియొకరీతి తోఁచుచున్నదియేలా? 161

గీ. అనిశమును జూపఱకు నయనాభిరామ। మైపొలుపుమీఱునీసస్మితాస్యమునకు
నిశివినిస్సరల్లక్ష్మియై నీరజమ్ము। నెట్లుపోల్పఁగవచ్చు నొక్కింతయేని? 162

క. సుకుమారతరములగునం। గకములనక్కొలికి విరులకలిమిహరింపన్,
వికలముఁ జేసెడిసుమసా। యకుఁడు శరావళులనాదుప్రాణ, మ్మయయో. 163

గీ. పృథునితంబభారమునవమ్మృదుపదాబ్జ। డయ్యుచున్నది త్రోవవెంటఁ జనుచుండి,
అక్కటకట, తదీయరూపాతిశయముఁ। గాంచివయ్యుచునున్నాఁడఁగలఁగిమదిని.

గీ. మధురకేతేరఁ గడఁగనమ్మాధవుండు,। ప్రాణభారార్తలగువ్రిజభామినులకు
నిండుపున్నమ ప్రలయవహ్నియయితోఁచె। మందిరాభ్యంతరమువార్ధిమధ్యమయ్యె.

చ. అలిగిలతాంగి కేళిగృహమందుఁ బరుండఁగనొయ్యఁ జేరినె
చ్చెలులనుసైగలన్ దొలఁగఁజేసి సురంటిని వీచుచున్ననన్
దెలిపియుఁ, దానెఱుంగనిగతిన్ గనుదమ్ములు మోడ్చియోసఖీ,
యలసెలివంచు నాకరము నానుకొనెంపనపెన్నురంబునన్. 166

గీ. గతియుంబాల్యమ్ముతోనె మందతనుబొందె,। మనముతోడనె రక్తమైతనరెమోవి,
మఱియునమ్ముగలోచన పిఱుఁదుపువ్వ। శరునితోడ సర్వాధికగురుతఁగాంచె.

క. కలదో లేదోయూపిరి,। సలువుపడియెఁ జూపు, పలిగొనియెనంగంబుల్;
చెలికథ మిత్రమ, యియ్యది,। తలఁపకుమతి, యొద్దియే నితరకథఁ జెపుమీ. 168

గీ. సీతచేయి శ్రీరాముఁడు చేతఁబట్టి। స్వేదకంపాన్వితంబయి చెన్నుమీఱె,
మంచుచేఁ జెనగాలిచే సంచలించు। ప్రాతరంభోరుహాంబుశోభనువహించి. 169

గీ. విద్రుమం బెంతయెఱ్ఱనై వెలయుచున్నఁ, । జివురుటాకెంతయున్నును వెలుఁగుచున్నఁ
దావకాధర, మబల, యెంతయును గ్రింద । వఱచుచున్ దంటఁదీయుచున్ శోభనము స - 170

క. పరిపూతమణిగణమ్ముగు । సురతాంత స్వేదబిందుసుమముమ్ముగను, బం
గరువన్నెఁ దనరునోసలును, । బరస్పరముసొంపుఁ గాంచు భామినియందున్. 171

గీ. అన్యపురుషస్పృశ్యాతశతారపాతికి । సలిలిజానకిప్రియయుప్పొంగుచుండె,
నన్యవనితాభుజంగినుపాభయమున । శీఘ్రముకాంతిహృదయమునఁ జేరుచుండె.

గీ. అంగములనిచ్చిపురుషులప్రాణములను । గొంచు పేదనయును దీర్చుకొనఁ, గనుంగొంగి,
అట్లుగాకవిలోచనాగ్రాంచలంబు! నోసఁగి యసుసులుగోనెటు దొంగుసుమి.

గీ. విజితమౌక్తికశ్రీయయివెలయురపన । పంక్తిసహంవాసమున జూచుభరిలుయుఁను
నాసికనుగ్రిందుపఱచుచున్నయదినీదు । ముత్తెమిప్పుడుసాహాస మెట్లుగలదొ. 174

గీ. నాసికాలంబమానముక్తాసమేత। మైనయకాంతినీయుణి యోహాసింబు
చెన్నలరుచున్నయది బుధశ్లిష్టమైన । విమలరాకాసుధాకరబింబమట్లు. 175

గీ. మరలమరల నీగౌరిమనుఁబసికొనుచు । ముగ్ధ, చటులనసగర్వముఁ బొందఁ బోకు,
స్వర్ణరాసులు ధనదంగవర్ణభాసు । లివెకనుముదొల్లుచున్నవి యింటనింట. 176

గీ. పైయులగు కవివరులు వక్షోరుహములు । తోడమాతంగకుంభములగఁ దొరయనంగ,
నాదరము మెయి నెబ్బాగినాలకింతు?। వింతులువ్యర్థబోధవిహీనలునుమి. 177

చ. కవుఁగిటఁ వల్లభన్ బొదివి, కామినికిన్ దిరస్కరించుచున్,
ధవుఁడు పరాఙ్ముఖుండయి వితాకున శయ్యనువ్రాలియుండఁగా,
సువిదయితండు నెవ్వఁగఁబొందెనోయంచును గాంచినీకనై,
కవుఁగిటఁ జేరిచెన్ దనవుకాంతుని మోమునమ్ముద్దువెట్టుచున్. 178

గీ యదితనూజునిఁదిలకించి నివనశీత । కరులఁ జేరంచవలమ్ములఁ గప్పుకొన్న
వేతలకుఁ బుష్పబాణసంజాతకంప । మునవకాంపమ్ముగాఁ బోకకుమలుమొకెన. 179

గీ. అధరసహవాసమునఁ జేసియరుణిమమునఁ । గమలలోచనరదనపంక్తి వసనుఁ గుఁగు
పడియు, నిర్మలహాసమువలనఁ దోడు । గాంచినదియయి, సురలమేచింద్రం. 180

గీ. సరసిజోదరసోదరసౌరభంబు, । సధరితసుపక్వబింబఫలాధరంబు,
మణినిభరదమ్ము, నైనయుష్మన్ముఖమున । నెట్లుతముబముగనఁబడు, నింతి, చెప్పుమ.

క. కెలననెరయసించియు వాం । ఛలుసఫలము సేసికొనఁగఁ జాలనిచిత్రో
య్యాలియరపోడ్చిననయన । మ్ములఁ గనుఁగొనుచుండె రమణముఖపద్మంబున్. 182

గీ. వదనకమలసౌరభంబును గాంక్షించి । యేగుదెంచినట్టి భృంగములను
నధరసుధనుగోరినట్టి నన్నునదల్చె । వామనయనకోపదురుషృష్టి. 183

శ్రీరస్తు.

భామినీవిలాసము.

3. భాగము.

శాంతివిలాసము.

గీ. బహుళవిషయాటవీజ్వాలజ్వలనతప్త । మైననామది శ్రీరమ్యమగుముకుంద
మధురవదనసుధాకర మండలమ్ము । నెమరను చకోరమట్లయి యెసఁగుఁగాక! 1

గీ. అధికచింతాగ్నితప్తుఁడనైననన్నుఁ । జల్లఁబఱుపుము, శ్రీనేత్రజలజసదన
ప్రాతరంభోజకాంతి గర్వమ్మడంచు । లోచనముల జగత్త్రయీరోచనముల. 2

చ. తలఁచినయంతనే జనులతాపము సత్కృపఁబాపునట్టిదై,
నిలుకడగల్గు మైజిగులనించెడి మించులఁ గూడుకొన్నదై
వెలయు కళిందజాతటుల వ్రేలునపూర్వపుమేఘమాల ని
చ్చలు మదీయచిత్తమున సంగతమై చెలువొందుఁ గావుతన్? 3

మ. యమునాతీరవనాంతరమ్మునకుఁ జాయల్ గూర్చుచున్ బ్రాణిబృం
దము గత్యాగతిఖేదమున్సతతమున్ దారిన్నివారించుచున్
గమనీయాకృతినొప్పుచున్ బహులతాగ్రామావృతంబౌ తమా
లమహీజాతము మచ్ఛ్రమమ్ములను వైళంబార్చుఁ గాకెంతయున్. 4

మ. భువనంబంతయుఁ గాంతిరూపకసుధాపూరంబునన్ నించి మా
నవతాపత్రయమెల్ల నొక్కత్రుటిలోనన్ దీర్చుచున్ నమ్రదా
నవవిద్వేషికరాన్వితమ్మగుచు బృందాకాననావాసమౌ
నవజీమూతము నా దుస్స్వాంతమున ధ్వాంతమ్మున్నివారించుతన్! 5

గీ. గ్రీష్మచండాంశుకైవడి భీష్మతాప । మయిన సంసృతిఁ దప్తుఁడనైననాదు
వేదనన్ బాపుఁగావుత వృష్ణివరుఁడు । ప్రావృషేణ్యంబయిన వారివాహమట్లు. 6

ఉ. పారములేనియీవిషయబంధురకానన మార్గఘోరసం
చారమునన్ నిరంతరముఁ జాలభ్రమించి నలంగియున్న నా
యారట మెల్ల నూర్యతనయాతటినీతటభాసమానమౌ
శ్యామతమాలభూరుహము శాంతముగానొనరించుఁ గావుతన్! 7

గీ. మన్వాపుఁ బ్రియంగులతచేఁ దమాలమట్లు । యబ్ధిసుతచే సమాశ్లిష్టుఁడైనదేవుఁ
డబ్జనాభుఁడు నాహృదయమున వెలయుఁ । గాక నామేను ప్రాలేయకాలమందు. 8

క. పాపునుగావుత నాసం। తాపమ్మును నయనములకుఁ దళసంతోషం
బాపాదింపఁగ బెంపఁగ। నోపునొకానొక్క నవపయోదాళిపడిన్. 9

శా. ఏవిష్వన్ మధురోక్తులన్ దెలిపితో, యే, స్వప్నమందేనహం
భావావిష్టుఁడనై, యలజ్జుఁడఁ, దలంపన్దాని, నట్లయ్యు, నన్
నీవాఁడంచు భరించుచుండు విటులెన్నే నేరముల్ సేసిన,
న్దేవా లేఁ డిఁక నన్ను మీఱుజడుఁడున్ నిన్మీఱు పేర్మాధ్యుఁడున్. 10

చ. అరుగుర సాతలంబునకు, నాకపురమ్మునకేగు, మేరుభూ
ధరమును నెక్కు వారిధులు దాఁటుము, కోర్కులుదీరవప్పుడున్;
బరువడి నాధివ్యాధియును బాసి సుఖంపడఁ గోరుదేని శ్రీ
హరియను నౌషధంబుగొను, మన్యములైనశ్రమంబులేటికిన్? 11

గీ. వెలవెలఁది బింగళిను నజామిళునిఁ బలితు। నేలినట్టినీ, కక్కట, యెప్పుడు గాని,
భవమరుస్థలిలోఁగాని పడుచునున్న। యేను పేక్ష్యుఁడ గానుసుమీ పయోబ్ధి. 12

చ. పలుమఱుసంస్కృతిన్ బొరలి పాలును జక్కెరగోస్తనీఫల
మ్ములుఁ జవిచూచి, తద్దివికిఁ బోయి సుధారసమాని తందముల్
గులికెడురంభమోవియును గ్రోలితి, వెందును గృష్ణనామమం
దలిమధురత్వమున్న దె, యథార్థము సెప్పు, మదీయజీవమా. 13

మ. భవరోగంబునకున్ మహౌషధము, పాపశ్రేణిభృచ్ఛేదికిన్
బవి, యజ్ఞానమహాంధకారమునకున్ భానూదయం, బార్తిసం
తతివితానంబునకున్ దవానలమహోజ్జ్వాలాళి, కైవల్యహ
ర్మ్యవరద్వారము, కృష్ణనామశుభవర్ణద్వంద్వమెల్లప్పుడున్. 14

మ. విను, మోచిత్తమ, తెల్పెదన్ హితమిదే, బృందావనిన్ గోగణం
బునుగాపాడుచునుండు నొక్కఁడు నవాంభోదాభుఁ, డవ్వానిపొం
దునఁబో కా,తఁడు పిన్ననవ్వున నెకాంతుల్ సిమ్మి మోహింపఁజే
సి నినున్ నీప్రియమైన యర్థవితతిన్ శీఘ్రింబహోకార్చెడిన్. 15

ఉ. ఏయదిలోనమగ్నమయి యెన్నఁగరానిసుఖంబొసంగునో,
యేయదికంతలగ్నమయి యేపడఁగించునో లోనిచీఁకటిన్,
దీయనకేదిదాత్త్రిశులనుతింగనునో, యదికృష్ణనామ, మా
హ్వాయముగల్గఁగా, రసన, పల్కుము నీవు రసజ్ఞవై నచో 16

గీ. పృథివిఁ జక్కని పక్షులెన్నెన్నొ కలవు, వానిలోజాతకమునంటప్రాంతి నాకు,

అప్తమేఘునిఁ దలఁపించునద్దికంటఁ । బడినఁ గృష్ణాభిధబ్రహ్మమె పడఁద్రోఁచు. 17

ఉ. ఎవ్వనిసర్వగప్రతిభ నెల్లజగంబులు వెల్గుచుండునో,
యెవ్వఁడహమ్మటంచెఱుఁగు నెల్లరకున్నిభృతావలంబమో,
యవ్విభుసంగతిన్ స్వహృదయమ్మున నెఱుంగని వారలన్యులన్
నివ్వెఱఁబ్రశ్న సేయుదురు, నేర్తు మెమర్త్యులమాధ్య మెన్నఁగన్ ? 18

గీ. హృదయమా కొల్వు గోరితే శ్రీశుఁ గొలువు, । తలఁపనభిలాషగలదేని తలఁపుమా శ్రీని,
వేడ్క యేఁ జెప్పఁ జెప్పుము విష్ణుకథల, । శ్రవలదేని నిర్వృతిన్ నిద్రవొమ్ము. 19

గీ. భవనిదాఘచండాతపబాధితులయి । బల్మినజ్ఞాననిగళంబుఁ బాయఁబుచ్చి
యస్పృహాశీతలాత్మామృతాచ్ఛసరసిఁ । జొత్తురపగతకలుషులు సుకృతులవని. 20

మ. క్రతుముఖకర్మపాశనికరంబునొనర్చుచు బంధముక్తికై,
మతశతచింతఁ జేసెడిని మానసశాంతికినై ప్రభూతదు
ర్గతిజలరాశిపారమును గాంచఁగ తీర్థములన్మునుంగు, సం
సృతిభ్రమియించుమర్త్యుఁ, డిదియెల్లఁ బ్రమాదభవంబచూడుమీ. 21

గీ. మొదట హరిపాదయుగళంబు ముద్దులాడి । యోలిజంఘలు జానువులూరువులును
నాభిహృదయంబు నాలింగనమ్మొనర్చి । యాస్యకాంతులనామది యాడుఁగాక ! 22

గీ. మలయపవనునందు నలహాలహాలమందుఁ । జెలువకురులయందుఁ జిలువలందు
మాలయందుఁ బమ్మిచూలియందొకటయి । బ్రహ్మమందు మనసు పరఁగుఁగాక! 23

గీ. అఖిలమైనజగము నస్థిరం, బందులో । మిగులనస్థిరంబు మేను మరల,
నట్టులయ్యుదానికై యెంతయోపరి । శ్రమముపడుచునుందు జనము, లకట! 24

క. దినదినమును మృత్యుముఖ । మ్మునుజొచ్చుచునున్నలోకములఁ గనుఁగొనియున్
మనస్సేమొ విషయములనుం । డి నివృత్తముగాద యిప్పటికిని, గటకటా. 25

గీ. అడఁగుఁగాక రాజ్య, మడిదముపయిఁబడుఁ । గాక, శిరముఁద్రుంచుఁగాక యముఁడుఁ;
ధర్మపథమునుండి తప్పకుండునుగాక । మన్మనంబు లేశమాత్రమేని! 26

గీ. మచ్చరంబునందు మారుతుఁ డెప్పుడు । జ్వలనశిఖలు రగులుకొలుపుఁగాక,
ఖడ్గధారవైచుఁ గాక, సుమంతయు । నోటరాదుతప్పుమాటనాకు. 27

క. తరణోపాయముగానక । యెరిసెదుదుఃఖానలమున నేలా, జీవా?
ఆరుదేరఁడె యీచేత । న్సరణిన్ శ్రీకృష్ణుఁడొక్కసారెయు నెపుడున్. 28

గీ. బహుళహస్తిఘటాదిసంపదలు నాకు । నొక్కక్షణమేనిఁ గల్గకయుండుఁ గాక !
వానిలోమున్న ధనమదిరానిమీలి । తాత్ములకుహరిపదసేవయబ్బునగద, 29

గీ. మృత్యువిదె చేరవచ్చె నిద్రించెదేల। యిటువయశ్శైశవమున భయంబెఱుఁగవైతి?
అయిననేమి నిద్రింపుము హాయిఁగెలన। మేలుకొనియున్న దిదె తల్లి మిన్న వాక. 30

క. ఘరసేనిట్టటుఁ బలుమఱుఁ। బరుగెత్తుచు నెడను బాధపడుచుఁగ నేలా!
పరమేశ్వరుండు హరి నా। శిరమందున్ సంతతము వసింపుచునుండన్. 31

క. మనసా! మనోజరిపుపద। వనజములకు మ్రొక్కు—నన్ను భవగర్తమునం
దునఁద్రోసెదేల? నశియిం। చునె యింతటితో నుబ్బు త్రశోకము నీకున్? 32

క. మరకతవసుధాధరమో,। తరుణతరమ్మగు తమాలధరణీజమొ, యుం
చరసిరి మూరమునన్ దా। శరథింగనుఁగొన్న మునులు సందేహమునన్. 33

గీ. రాము మైజిగిఁగనినవారలకు మొదట। "యమునయో యిది? కాదు, తోయము యమద్రి;
మరకతాభయొ? కా, దది మధురయగుట। యొ?" ట్లనుచు సంశయము గల్గె నెల్లరకును

గీ. తోయదచ్యుతచపలయో, ద్రుమముఁబాసి।
నట్టిలతయో, యనుచు సంశయాత్ముఁడయిన।
వానరుం, డామె దీర్ఘనిశ్వాసమరసి।
నిర్ణయము సేసెను వియోగిని యని సిదప. 35

ఉ. హీనులయింటఁ గల్మి, ధనహీనత విప్రులయింట, సాహసం।
తానము నష్టమౌట, కుజనప్రతతుల్ చిరజీవులౌట, నీ।
కా నితనంబుఁ జూచియలుకన్ గడుఁ గ్రాగుదు, నట్టులయ్యు, నే।
దీనుఁడ నీవు సర్వజగతీపతి వేమియొనర్పఁజాలుదున్? 36

క. ఏవపుఁ బుట్టువు గలమా। యావులు తామపహరింతురను వెనుకీర్తిన్
గావించితిమత్స్యమ। జీవితతికి నిర్విధమున నేమంజూపన్ 37

సమాప్తము.

బులుసు పాపయ్యశాస్త్రిచేతఁ రచియింపబడిన యితరగ్రంథములు.

---

1. భాస్కరవిలాసము. నవ్యవచనప్రబంధము. ... 0—4—0
2. ప్రియదర్శిక (శ్రీహర్షదేవవిరచిత సంస్కృత నాటికకు, తెనుఁగు.) ... 0—5—0
3. పద్యరత్నభాండాగారము (4-5 ఫారములకు డైరక్టరాఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షనుగారిచే నంగీకరింపఁబడిన పఠనీయగ్రంథము.) 0—6—0

ఈపుస్తకములుగాని భామినీవిలాసముగాని వలయువారు విశాఖపట్టణము శ్రీశారదామకుటముద్రాక్షరశాల మేనేజరుగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీ

సరస్వతి.

ఇది యొక తెనుఁగుమాసపత్రిక.

ప్రతిమాసమునను రెండవవారములో నొకసారి వెలువడును.

ఇందుఁ బ్రసిద్ధాంధ్ర పండితులు రచించిన మంచిగ్రంథములు ముద్రింపఁబడుచున్నవి. పూర్వకవీంద్రులు రచించిన పెక్కుసత్ప్రబంధములు ముద్రింపఁబడినవి, ఇప్పుడు ముద్రించుచున్నారము, ముందుముద్రింపఁబోవుదము. ఇప్పటివారు వ్రాసిన నవలలు చక్కనికథలు నాటకములు చరిత్రములు ప్రచురించుచున్నారము. అక్కడక్కడ చక్కనిబొమ్మలుగూడఁగలవు. ఇదివఱకు మేముప్రచురించిన గ్రంథములు మాయొద్ద వెలకుదొరకును. అందఱకును సులభసాధ్యములు కావలయునని వానికి వెలలుమిక్కిలి తగ్గించినాము. చందాదారులు తామిచ్చు స్వల్పద్రవ్యముతో విలువగల గ్రంథములను బడయఁగలరు. చందా సం॥ 1 కి రు. 3 లు. స్త్రీలకు, బాలురకు, గ్రామోపాధ్యాయులకు సం॥ 1 కి రు. 2 లు మాత్రమే. చందాముందుగాఁ బంపవలెను. పుస్తకములను వి. పి. గాఁ గోరవచ్చును. ఇందు దేనినిగాని వలసినవారు కాకినాడ సరస్వతీమేనేజరు గారికి వ్రాసి పొందవచ్చును.

శ్రీ

అహల్యాబాయి.

ఇది

శ్రీమతి కొటికలపూడి- సీతమ్మచే

రచియింపఁబడినది.

మొదటి కూర్పు.

చెన్నపురి:

శ్రీ చింతామణి ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1902.

శ్రీ

అహల్యాబాయి.

ఉ. శ్రీలు వసింప లోకములఁ జిత్రగతిన్ వెలుఁ గొందఁ జేయుచున్
జాలముఁ జేయ కెల్లప్పుడు సర్వజనుల్ సుఖియింపఁ బ్రీతితోఁ
బాలనఁ జేయురక్షకుఁడు నా వనమాలి సమస్తసద్గుణా
వాలుఁడు నాహృదిన్ గలుగువాంఛితముల్ దయచేయుఁ గాత్రపెన్. ౧.

క. హిందూదేశమునం గల। సుందరు లెల్లరును జదివి సుఖియించుటకై
డెందమున భక్తి వేఁడెద। వందితగుణుఁ డైన భక్తవత్సలు నెప్డున్. ౨.

ఆ. స్త్రీలు విద్య నేర్వఁ జెడిపోదు రనుమాట। కల్ల యనుచుఁ దోఁప నెల్లరకును
విశదపఱుతు నొక్క విద్యావతీచరిత్ర। సంగ్రహంబు గాఁగ సవినయముగ. ౩.

క. వ్రాయఁ గడంగితి నహల్యా। బాయి యనెడు సాధ్వి చరితఁ బండితులారా
పాయనికృపతో నీ రిట। నేయే దోషంబు లున్న నెంచకుఁ డేపన్. ౪.

క. ఉత్తములగు పండితస। త్తములకు నేలు మోడ్చి సవినయముగ నే
పొత్తమునఁ గల్గుతప్పులఁ। జిత్తమునం దిడక నన్నుఁ జెలిమి క్షమింపన్. ౫.

సీ. మానినీవిద్యాభిమానులు నాయందు దయ యుంచి తప్పులఁ దాచి దిద్ది
స్వల్పవిద్యావతి వనిత పాప మటంచు నను క్షమించెద రనునమ్మకమున
సాధ్వీశిరోమణి సతి యహల్యాబాయిసద్వర్తనము మనసతుల కెల్ల
వినిపింప వారు తద్విధమున వర్తింతు రనునాస కలిగి యీవనితచరిత
వ్రాయఁ బూనితిఁ గాని నే వరకవిత్వ। పద్ధతు లనంగఁ బరఁగెడుబహువిధంబు
లైనవర్ణనలు రసము లాది గల్గు। క్రమముఁ దప్పక వ్రాసెడుకరణి నెఱుఁగ. ౬.

క. కావున నిందలితప్పులఁ। గోవిదులు క్షమింతు రనుచుఁ గొంకక మది నే
పావన మయినయహల్యా। దేవిచరిత్రంబుఁ జెప్పెదఁ జెలువలు వినుఁడీ. ౭.

ఆ. పదియు నేడునూర్లపైని ముప్పదినాల్గ। వసంవత్సరమున సుదతి యొకతె
రాజ్య మేలె నామె రాణి మహారాష్ట్ర। దేశమందు మిగులఁ దెలివి గల్గి. ౮.

క. వనితామణి గొల్లకులం। బునఁ బుట్టి మహాత్ముఁ డైనపురుషోత్తమునిన్
దనమదిఁ గొల్చుచు సద్గు। ణ్యనఁ గల్గి చరించె నిష్టతరుణులు గలచే. ౯.

ఆ. కలను నెంచ నేల కణమె ప్రథానంబు। మొన్న దనమునుల కిని మీరలఁ దెలుపఁ
దలఁచి చెప్పవానఁ దనుశేసచ్ఛరితంబు। సాదరమున వినుఁడి సౌంగమునగను. ౧౦.

సీ. పూర్వకాలమునందు బొంబాయిదరి నున్న సాధరిడీ యనుపట్టణంబు
నానందరా వనువక్ష్మురాటుగృహస్థుఁ డొక్కరుఁ డుండె నాతనికిని
బహుకాలమున కొక్క బాలికామణి పుట్టెఁ గుల మునీతిం బురోహి యసంగ
వంశపావన సైనవరపుత్రికి నహల్య యనునామ మిడె యతఁ డనుకూల్యఁ
బెంచి సద్గుణములు పెంపొందఁగా మంచి। మార్గమందె యొంచి మగడు నెప్పుడుఁ
దాను జెప్పుమాట దాఁటి చరింపక। యొండుచున్నట్లు మాముచుండెఁ గృహ్య. ౧౧.

క. ఆనందరావుపింపే। చేనిం బంధించుపుత్రిచే బ్రహసుచుఁ బూ
ర్ణానందమయుని దేవుని। మానసమున నిల్పి ప్రజలమన్నన వడసెన్. ౧౨.

క. అతనిసతియును బడఁ గల। నాముల లో దన్నొక్కనిరి గెల్లు నతిని
ప్రీతి జనింపఁ జన్నంబు వఁ। బాత్రినిపంగుఁ గలుగ బనానుతి నొక్కరిని. ౧౩.

మత్తకోకిల. ఇట్టిసద్వంశప్రథానుల కీయహల్య జనించి తా
నిట్టులం బరభక్తితోడుత నెల్లనేల నెప్పునిన్
బట్టి పిడక కొల్చుచు న్నిజపావనం బసగ్యముం
బుట్టనీక చరించె నెల్లను బూజ్యభావము నొందగన్ . ౧౪.

క. అతిబాల్యంబున నే యా। యతివయుఁ గలస్తురంబు లందుబట్టెను స
న్నుతిపాత్రముగ నొనర్చెను। సతతము సజ్జనులు చూచి సంతసమందన్. ౧౫.

ఆ. పుష్పవృష్టిఁగా నె ఘుమెలోపల మంచి। తావిఁ గ్రమ్ముమాధ్యుఁ దరుణి గుణము
వత్సరములయందె వసుఁ జోన్నతి నొందె। సద్గుణిఁ బోఁ జూచి జనులు మెచ్చ. ౧౬.

సీ. బాలిక లెల్లరుం గలిసి వచ్చి యహల్యను జూచి ప్రీతితో
బాలరో రమ్ము మాకడకు బాగుగ నాటల నెల్ల నాడి నీ
లీలలు సల్పి సౌఖ్యముల లెస్సఁగఁ బొందుద మంచుఁ బిల్వ నీ
బాల సుశీల తా మధురభాషలతోడుత వారి కిట్లనున్. ౧౭.

ఆ. చెలియులార నేను శీఘ్రంబ వచ్చెదఁ। గాని యాటలాడు కాలమందు
నైనఁ గాని కల్లలాడఁ గూడదు సుండి। యాడితేని మిన్నఁ గూడ నెప్పుడు. ౧౮.

క. అని వారికి సద్వినయం। బనురాగము కల్గునట్లు లనుదినమును నా
కని బిల్చి హితముఁ జెప్పెను। వనితామణిచరిత మద్భుతావహము గదా. ౧౯.

క. వినతితో నాడెడుచెలులను। వినయోఁ బుట్టువుల దగిరిఁ దలఁచుము మనసా
మునిహితోపదేశముతో మా। విని వారల గౌరవించి నేర్పెను నీతుల్ . ౨౦.

ఆ. తరుణి సత్య మొప్పడఁ దప్పకుండుకై కాక। దైవభక్తిఁ గ్గి పెనచె మిగుల
నెట్టివస్తువైన నేకేటఁ గా నెంచి। పూజ చేయుచుండుఁ బార్వతికిని. ౨౧.

క. బాల్యంబుననే యీ। బాలామణి దైవభక్తిపరురాలై తా
లీలలనుండును గడకా। లంలని సేవించె నిక విచిత్రము గాదే. ౨౨.

తే. ఇట్టిసుగుణాలవాల్ల్లైన స్త్రీసుతకుఁ। జదువు నేర్పింపవలె నని జనకుఁ డాత్మఁ
దలఁచి యొజ్జలఁ బిలిచి యాతరుణిఁ జూపి। మోద మలరంగ నాపనికై మొదలు నాఁటి.

చ. తలఁగుదువవ్య మిం క్కుటకుఁ గూరిమితోడుత దెప్పుటంచు నేఁ
బిలిచినవాక్య మొద్దియనఁ బ్రీతిని దెల్పఁ జిత్తగింపుఁ డీ
వెలఁదికి సర్వవిద్యలను వేగము నేర్పు సమస్తశాస్త్రముల్
దెలుపుఁ డటంచు నే మిము విధేయత వేఁడుట్తై యటంచు బలికెన్. ౨౪.

ఆ. అతివచనముఁ ద్రిట్టు లాన తిచ్చిన గురుం। డధికసమ్మదమున నతనిఁ జూచి
పట్టె నింత చెప్పఁ బనియేల జదివింతు। నమలహృదయ నిజమహత్వ నను చు. ౨౫.

సీ. చదివింతుఁ గన్యను సంతోషమున నేను ప్రతిదినంబును నాదుపాఠశాల
కనుపుఁడే యని గురుం డాదరంబునఁ బల్కె నామాటలను విని యాదృష్టి నలరి
తాము చెప్పినరీతిఁ దరుణి నంపెదనంచు నతని కర్థానించి యనిపె నతఁడు
మరునాఁటినుండి యీమానవ యొజ్జలగాఢ శిరసావహించుచు శ్రద్ధమునను
జదువఁ దొడఁగెఁ బాఠశాలయందుఁ బ్రసన్నమౌన యాసచుఁ దదవదానసంబు
నొందుకొర్కెయైని నుండియుక తనకు మెచ్చునట్లు శీఘ్రమతిని. ౨౬.

తే. చదువ నేర్చెఁ బురాణముల్ స్వయముగాను। మిగులఁగొలఁది కాలములో నెమక వత్తాను
సీతమొదలుగాఁగలమంచిచెలులయొక్క। చరితము లెమ్మిద్దముగ నెప్పుఁడు జదువుచుండు.

క. పాతివ్రత్యంబున విఖ్యాతిని గన్న స్త్రీపుణ్యకాంతలకథలన్
బ్రీతిని విని వారలయట్లీతరుణి చరింపఁ దలఁచె చెచ్చినదై. ౨౮.

ఆ. ఈమెచరిత విన్న నీహిందుదేశంబు। నందుఁ గూడఁ బూర్వకాలమున నిట్టి
విద్య నేర్చినట్టి వెలఁదు లున్నా రను। మాట నిజము మనకుఁ దేటపడదె? ౨౯.

తే. ఎన్నరానట్టి సద్గుణ శ్రేణిఁ గలిగి। రమణి విలసిల్లె నద్గుణరాశి యనఁగఁ
గాని సౌందర్యవతి యామె కాదు సుందు। కాకపోయిన లోపంబు కలదె సతికి?

తే. సత్యమే దివ్యరూపంబు సతుల కిలను। సాటి లేనట్టి సద్గుణసమితి యొల్ల
స్వర్ణమయభూషణంబులై వన్నెఁ దెచ్చి। శాశ్వతానంద మొసఁగును సతులకును.

ఆ. కాన నీమగువకుఁ గలుగు సౌందర్యలో। పం బటంచు నిచటఁ బలుకఁ దగదు
స్త్రీల కుండఁ దగిన దేమైన గుణములఁ। జెలువ మందెఁ గానఁ దేజరిల్లెను. ౩౨.

క. దినదిన కలాగతి వర్ధిలు। తనయను వీక్షించి తండ్రి తగినవరునకున్
వనిత నొసంగి వివాహం। బొనరింపఁగవలె నటంచు నూహించె మదిన్. 33.

క. తొమ్మిదివత్సరములు గల। యమ్మకు వరుఁ డెంచ్చెఁ జేయ నెంచినవాఁడై
నెమ్మనమున యోచించెను। గొమ్మకుఁ దగినట్టివరునిఁ గూర్చుటకొఱకున్. 3౪.

ఆ. కాని తాను ధనముఁ గలవాఁడు గాకుండు। కారణమునఁ జేసి కన్నియకును
భాగ్యవంతుఁ డైనవరునిఁ దెచ్చుట కష్టతరమటంచు నతఁడు దలఁచి తుదను. 3౫.

క. శీలవరుఁడు గాక యున్నను। సతతము సద్ధర్మపరుఁడు సజ్జనహితుఁడున్
మతిమంతుఁ డైనబాలుని। వెతకుఁడి వరు ననుచు నప్పుడు వేఁడెను సఖులన్. 3౬.

క. సామాన్యులవలెఁ గా కీక్షీమంతుఁడు తనకుసుతను స్థితిపరుఁ డైనన్
బాపురన కియ్య ననుచును। వేమఱు సద్వరునికొఱకు వెదకుచు నుండెన్. 3౭.

సీ. ఈరీతి నతఁడు శ్రీమహేశులను సత్సంప్రదాయకుఁ డైన యుత్తమునికొఱకు
వెదకుచు నుండఁగ వెలఁదిపుణ్యంబునఁ బ్రాపించె మంచిసంబంధ మొకటి
యింపొరసంస్థాన మేలెడురాజైన మల్హరరావు మహితగుణుఁడు
యమరాఖ్యుఁడై చేసె మద్యపానంబునకుఁ బోవుచుండి యీనాతి యున్న
పురమునం దొక్కనాఁ డుండి పొలఁతి యొక్క। సుగుణంబుల నాటలాడుచుండ బాలనఁ
జెలిమికొని వచ్చి శ్రీగ్రంబ కళికితండ్రి। గాంచి యిట్లని పల్కె నాథుఁడు ప్రీతి.

ఆ. అనఘ మీసుపుత్రి నస్మదీయకుమారునకు నొసంగ నడుగుటకును వచ్చి
నాఁడ వెనఁ బాసు నాకోర్కె చెల్లించి। సుమతి నింకు నాకునుతన కెలమి.

క. అని రాజు పల్కు పల్కులు। విని ఘనుఁ డానందవార్ధి వేమారు తోఁగెన్
మనమునను బలఁచె నహహో। వనితామణి యెంత పుణ్యవతియో యనుచున్. ౪౦.

క. మనమునఁ గల్గినసంతసమును వెలికిం దెలియనీక మోదముతో రా
జును గని వందన మొనరిచి। యనఘా తమయాజ్ఞ వినుట కొప్పెదను గదా. ౪౧.

ఆ. తాము చెప్పినమాటఁ దల ధరించుచు నాకు। సుతను వేత్వరితముగాను నిచ్చి
నియ్యకొంటిఁ గాన నిఁక మీరు శుభలగ్నమునఁ బరిణయంబు జేయవలెను,

ఆ. అనుచు రాజుతోడ నతివినీతిని బల్కి। తనకుఁ బుడమి నతఁడు దలఁచె నిట్లు
వెదకఁబోయినట్టిలత వచ్చి పదములఁ। జుట్టినట్లు లుండెఁ జూడ నిపుడు. ౪౩.

క. రాజసుతునకును సతియై। భూజనసుతయైన మదీయపుత్రి సుఖమునన్
రాజభవనమున నుండం। గాఁ జేసిన దైవమునకుఁ గరములు మోడ్తున్. ౪౪.

తే. భాగ్యవంతుఁడె కాక యీబాలుఁ డధిక। సౌభాగ్యుఁ డనిపొగడ వింటి నాఁడు నిప్పుడు
అల్ల నామెను సద్గుణుం డెల్లఁ దొట్టి। ననుచు నానంద మొందె నిజాత్మయందు. ౪౫.

క. ఆనందరావు ప్రసవించెఁ దానందము తోడఁ జేసె నర్థించెద యా-
సూనున కందరు బల్కఁగ। మానసమున సంతసించె మల్హారిరావ్. ౪౬.

తే. క్షితిపతయని పుత్రి కా కున్నఁ జెలువ మిగుల। నధికగుణవతి కాన నిజాత్మజునకుఁ
బెనిగిన సతి యహా నటంను నాలందు మదని; దలఁచి సంతోషమున నేఁగెఁ దనపురికి.

తే. అంత మల్హారిరావు తా నరిగి పురికి। బంధువుల నెల్లఁ గన్గొని పలికెఁ బ్రీతి
వినుఁడి శుభవార్తఁ జెప్పెద వేడు కలర। ఖండురావున కొకమంచికన్య దొరకె.

తే. తొల్లి గౌతమబ్రాహ్మణ ప్రభాగమ్ము యయ్యు నన్ను నెక్కైను సద్గుణావళులచేత
వింటి యహాసిరుకల వృత్తాంత మెల్ల। వింటి నచటివారలు చెప్ప వీను లలర. ౪౮.

ఉ. ఈసుగుణాంబురాశి జను లెల్ల నుతింపఁగఁ బాత్రమై సదా
భాసురమైన సత్యమును బాయక సద్గుణజాలముల్ నిరా
యాసమునం దొలంగ నని యచ్చటివారలు చెప్ప వింటి నేఁ
జేసిన సత్కృతిన్ గలిగెఁ జేడె గోడలిగా గ్రహించుటల్. ౫౦.

క. అని చెప్పి బంధువులతో। జనహితుఁ డానందరావు సదనంబునకున్
జనుదెంచె శుభముహూర్తంబున వేగమె సుతునిఁ గూడి పొందుచు మరిలోన్.

సీ. అంత నానందరావు అధికసంప్రీతితో వియ్యాలవారికి విడిది నొసఁగి
వారి సన్మానించి వరపుత్రికకొల్చి మురువెంచె నని చాల నాత్మ నలరి
విధ్యుక్తముగ నుదా వేగంబ తనయను ఖండురావున కిచ్చి కడుముదమునఁ
బరిణయంబును మహావైభవంబునఁ జేసి తన కున్నదానిలోఁ దనయ కిచ్చి
సుతను బ్రీతితోడ సతియుఁ దానును జేరఁ। దీసి బుద్ధు లెన్నొ తెలుపఁ దలఁచి
యత్తమామలకును జిత్తంబు రంజిల్ల। సేవ చేయు మనుచుఁ జెప్పి మఱియు. ౫౧.

క. సతి యొనర్చిన పని। సతతము శిరసావహించి సల్పుము తల్లీ
గతి వేఱు గలదె సతికిన్। వ్యతిరిక్తము గాఁ జరించు వనితలకు భువిన్. ౫౩.

ఉ. తల్లిరొ ప్రాణనాథుని దైవసమానునిఁ గాఁ దలంచుచున్
బల్లిదుఁ డాదరించునటువంటిపనుల్ సరిగాని చేసి నీ
వల్లన మించినూర్గమున బాలనిఁ ద్రిప్పుచు సేవ్యతోడ వ
ర్ధిల్లు పతివ్రతామణులదివ్యకథల్ పఠియించు చెప్పుడున్. ౫౪.

తే. అత్తమామలఁ జూడుమీ యనవరతము। నక్కచెలియండ్రవలె నిష్ఠ లాత్మ మసుచుఁ
దక్కుఁ గలబంధుజనములదయకుఁ బాత్ర। రాలవై యుండు మమ్మ మేయాతిథ నీవు.

క. ఐశ్వర్య మున్న దని నీ। వీశ్వరునిన్ మఱవఁ గూడ దెపుడును దల్లీ
శాశ్వతమె యిహసుఖంబు లశాశ్వత మాఁ గాక పరమె శాశ్వతము సుమీ. ౫౬.

క. పరిజనముల నంపతి నీ। వరయుచు నిజబంధుపులగు లనపనిలెంబున్
బరమాప్త నమ్మి కొల్చుచుఁ। బరిపూర్ణానంద మొందు బ్రభలు సుమ్మీ. ౫౭.

క. అని యిట్లనేకవిధములఁ। దనయకు బోధించి యెల్ల సంగతులన్
జనకులు జను లెల్లరుఁ దమ తనయుల క్షేమప్రవృత్తిఁ దెలుపఁగ గొనిరిన్. ౫౮.

క. జననీజనకులు చెప్పిన। ఘనబుద్ధుల నాలకించి కడు భక్తిని వా
రిని గని వందనముల నిడి। వనితామణి శిరము వంచి వరుసఁ జనంగన్. ౫౯.

తే. చిన్నవోయినమోముతోఁ గన్నుదోయి। జలము నింపుచు సోదరసంఘమునకు
పోయి వచ్చెద నని చెప్పి పొలఁతి మఱియుఁ। జేరి కౌఁగిటఁ జేర్చి సఖీజనముల నెల్ల.

ఉ. తల్లియుఁ దండ్రియుం జెలులుఁ దక్కిన బంధుజనంబు లెల్లరున్
దల్లడమంది చిత్తమునఁ దన్విని గౌఁగిటఁ జేర్చి ప్రీతితోఁ
దల్లిరొ నిన్నుఁ బాసి యిఁకఁ దాళఁగఁ జాల మటంచుఁ గుందుచున్
జల్లఁగఁ బోయి రమ్మనుచుఁ జాలఁగ దీవెన లిచ్చి రర్మిలిన్. ౬౧.

తే. అంత మల్హారిరావు తా నరుగుదెంచి। పయనమై పోవుటకు వేఁడ బ్రహ్మానందమునను
బడఁతి నంపుఁడి యని పల్క వనితతండ్రి। తనయ నంపెను భూషణాంబరములతోడ.

క. భేరీమృదంగములతో। నారీమణి యత్తవారినగరికి నేఁగన్
గూరిమి జను లెల్లరును ద।దారవ మాలించి వచ్చి యాశ్చర్యమునన్. ౬౩.

మ. కని సంతోషము నొంది పల్కిరి మహాకారుణ్యుఁ డా దేవుని
గొనియాడం దగు బీదవానిసుత నీకొమ్మ న్మహారాజు భా
ర్యను గాఁ జేసెను భక్తవత్సలుఁడె కా యాశ్చర్య మేమున్నది
వనితారత్నము ధర్మచింత యిటులై వాసించుఁ బూర్ణస్థితిన్. ౬౪.

సిరితోఁ దులఁదూఁగెడువా। రౌరులకు సాయంబు చేయ నొప్పరుగాని యా
సిరియుఁ బరార్థపరత్వముఁ। గరముఁ గలుగునేని వారి ఘనము లనఁ దగదే. ౬౫.

ఆ. అయినఁ గాని ధర్మ మరయంగ సిరులచే। వెలయు నారికేళ విధితో మెసగ న
టంచుఁ దలఁపఁగూడ దణుమాత్ర మైనను। సిరులు లేమి ధర్మచింత విడను సె. ౬౬.

ఆ. మున్ను హీనజాతికన్నియయా నొకబాల। ధనవిహీన యయ్యు దానశీల
కానఁ బండ్లు నమ్మి కడుబీదవానికి। మేలు చేసి కాదె మెప్పు వడసె. ౬౭.

ఉ. కానఁ బరోపకారు లగుకారుణికోత్తము లెట్టులైననున్
మానక యర్హకృత్యముల మానవజాతికి వన్నెఁ దెచ్చుచున్
బూని తమంత కష్టపడి పొందినస్వల్పధనంబులోన నే
దానము లాచరించుచును ధార్మికులై నుతిఁ గాంతు రెప్పుడున్. ౬౮.

ఆ. అట్లు గాన నీమె యతినిర్మలాత్మయై। యుండు టొకటె కాక నిందునిరులఁ
గట్టునాని యొక్క కాంతాలలామయై। తనరె నీమెఁ బొగడఁ దరమె మనకు. ౧౯.

క. అని యిట్లనేకవిధముల। ననుకొని నుతియించి రీయహల్యసుకృతముఁ
గొని చూడఁ దగదె మనము। వినయగుణాన్విత యనంగ వెలసినయీమెన్.

సీ. అంత నిండూరునకు వార లరిగి వేగ। వైభవంబున నిలు సేర వధువు వరుని
వచ్చి దీవించి రచటివిద్వజ్జనములు। పౌరు లెల్లరు నానందభరితులైరి. ౨౧.

ఆ. పెండ్లియైనవెనుక వెలఁది యెప్పుడుఁ బుట్టి।నింటి కనుపకుండ నింతిమామ
తనగృహంబునందె యనయంబు నిలిపి తా। నిండుదయను జూచుచుండె నెపుడు.

ఆ. మామగారియొక్క మాట దాఁటక చాల। భక్తిఁ గలిగి యతనిభావ మెఱిఁగి
సంచరించి యీమె సత్కీర్తి వడసెను। సకలజనులుఁ జూచి సంతసింప. ౨౩.

సీ. పడఁతి యత్తయగు గౌతమీబాయి మిగుల। నేర్పుతో గృహకృత్యముల్ నిర్వహించుఁ
గాని కోపస్వభావంబు గలది కాన। బరుషవాక్యంబు లెప్పుడుఁ బల్కుచుండు. ౨౪.

ఆ. తనయత్తగారు చెప్పిన। పను లెల్లను నిర్వహించి భామామణి తా
ననయము నాయమ చిత్తముఁ। గనుఁగొని వర్తించుచుండెఁ గడువినయమునన్. ౨౫.

ఆ. అత్తగారు మిగుల నాగ్రహించినయెడఁ। దనసుమంజుభాష లను జలముల
నార్పుచుండు నామెయాగ్రహానలముఁ దా। నేమి చెప్పఁదాన లేమ నేర్పు. ౨౬.

తే. అతనికెడఁ గొన్నిదోషంబు లగపడినను। వానిఁ గల నైనఁ దలఁపక వనిత తాను
మంచిగుణము లేమిటో యని యెంచి చూచి దానిఁ దా నభ్యసింపఁగఁ దలఁచుచుండు.

ఆ. అటులయ్యు ఖ్యాతినొందినహారపబాయియగు నదా। బాయి యనఁగ నొప్పుభామినులను
నిక్కరీతి నైన నైక్యంబుతోఁ జూచి। కలసిమెలసి యుండుఁ గలికి యెపుడు.

ఆ. తరుణప్రాయమునఁనె యీ।కరణిని నత్తింట నుండి ఘనత వహింపన్
దిరముగనె యితరులకు నీ।ధరణి నహల్యకును దక్కఁ దథ్యము చుండీ. ౨౯.

ఆ. చిన్ననాఁటనుండి చెలువ తల్లియుఁ దండ్రి। విద్య నేరిపించి వెలఁది కెపుడు
నుపనిషత్సముల చూపి న్యాయంబుఁ దెలిపిన। కతనఁ గాదె కీర్తిఁ గాంచె నీమె.

తే. విద్య నేర్పింప సతులవివేకమునకుఁ। జెడుగు కల్గున టంచుఁ గుచ్ఛితపుఁదలఁపుఁ
గల్గి చెలులఁ నజ్ఞానాంధకారమునను। ద్రోయఁ జూతురు గొంద ఱన్యాయమునను.

తే. అట్టిమహానీయులకు నీయహల్యచరిత। సాక్షియై మానవతు లెల్లఁ జదువవలయు
ననుసుస్థిర పుచుయించు నటులఁ జేయఁ। దగినదై యుండు నని నేసుదలఁతుమదిని.

సీ. సొగతి నత్తింట సెల్లవారలకడ వినుతు లొందుచునుండ వెలఁది కపుడు
వచ్చెను బదునాల్గువత్సరంబు లపుడు వ్యక్తురా లాయెను వనిత యంత
గర్భముఁ దాల్చుటంబున సుదతిని భర్తనుఁ గలిపిరి పెద్దలు కడుముదమున
సతి యెప్పుడు లంగిన యాత్మేశ్వరునియందు భక్తిఁ జూపుచు నిజభావమందు

మాయమర్గంబు లెఱుఁగక న్యాయ్యమతిని। సతనియోగానుస్త్రినియై యనసూయ
జంద్రమతి సీత మొదలైనసతులమాడ్కి। పరపతివ్రతాతిలకమై పరఁగె నెలఁత.

క. ఇంతకు మును పీయమ నిజ। కాంతునిపై నెంతప్రేమఁ గల్గిన దైనన్
సుంతైనఁ బయికిఁ దెలుపక। స్వాంతమునం దతని దైవసమునిఁగఁ దలఁచెన్. ౧౪.

క. ఇఁకపై జడియక పతిపై। నకలంకం బైనప్రేమ నగపఱుచుచుఁ దా
సకలవిధంబులఁ బతియెడ। నకుటిలమతి సంచరించె నంగన యెపుడున్. ౧౫.

క. పరిచారికాళిచేతను। బరిచర్యలఁ జేయనీక భర్తకుఁ దానే
పరిచర్యఁ జేయుచుండెను। బరమాదర మొప్ప నీమె ప్రత్యహమందున్. ౧౬.

తే. అతఁడుచేయఁబూనినపని కనుగుణముగఁ। దానుబ్రోత్సాహమునరించి తనయుణిగయెపుడు
విభుని సత్యసంధునిఁ జేయ వినయముసను। దైవమును వేఁడుకొనుచుండెఁ దనమనమున.

ఆ. కోపమునను నాథుఁ డేపల్కుపల్కినఁ। గాని దానిఁ దనదుమానసమున
నిడక యోర్పుఁ గల్గి పడఁతి తా నతనితో। ననునయంపుమాట లాడుచుండు. ౧౮.

క. క్షీరోదకములకైవడి। నారీరత్నమును విభుఁడు నయ మొప్పంగాఁ
గూరిమిని గలిసియుండిరి। ధారుణిజను లెల్లఁ జూచి తగు నని మెచ్చన్. ౧౯.

ఉ. మానిని ప్రాణవల్లభుని మన్ననఁ గాంచుచు నెల్లవేళలన్
మానసమందు నీశ్వరుని మానక కొల్చుచు భక్తి మై సదా
జ్ఞానముఁ గల్గి పెద్దలను సాధుజనంబులఁ బ్రీతితోడ స
న్మానముఁ జేయుచున్ మిగుల మాన్యత నొంది చరించె నెంతయున్. ౨౦.

క. అన్నిగుణంబులలోపల। నెన్నం దగు దైవభక్తి హెచ్చుగ నను దా
నెన్నఁడు మఱవక దేవుని। సన్నుతు లొనరించుచుండె సతి కడుభక్తిన్. ౨౧.

క. జపములఁ జేయుచు నిరతము। విపులంబగుభక్తితోడ విగ్రహములఁ దా
నెపుడును బూజించుచు సత్కృపఁ బేదలఁ గాచి యీమె స్థిరకీర్తి గనెన్.

తే. మనుజు లల్పజ్ఞు లగుట నాత్మస్వరూపుఁ। డైనయీశ్వరు నుస్కిఁ దా మఱయలేక
బహువిధంబుల నూహించి పలువు రాత్మఁ। బెక్కు మతములేర్పఱిచిరిస్పృథివియందు.

తే. అట్టిమతములలో నెల్ల నాద్యమగుచు। భరతఖండములోపలఁ బ్రబల మగుచు
వెలయు హిందూమతంబందు వెలఁది మిగుల। నమ్మకముఁ గల్గి యుండెను నెమ్మనమున.

క. పరిపూర్ణ మైనభక్తిని। బరమాత్మునిఁ గొల్చు చెపుడు భామామణి తా
నరిషడ్వర్గంబుల సుస్థిరమతియై త్రుంచివైచె ధీనుత యగుచున్. ౨౫.

సీ. ఈరీతి జగదీశు నెల్లవేళలయందుఁ గొల్చి యాతనికృపఁ గొల్ల గొనియె
సకలజంతువులను సమభావమునఁ జూచె భూతదయారసబుద్ధి గల్గి

తనయు త్తమామలు దయతోడఁ దన కిచ్చుధనముతో బీదలఁ దనుపు చుండె
దాసదాసీజనతతిపైని నెన్నఁడుఁ గోపించి యెఱుఁగక కొమ్మ తాను
బరమశాంతస్వభావంబు పరిఢవిల్ల। గర్వవిరహిత యగుచు లోకమున వెలసి
సుగుణముల నేర్వఁ దలఁచెడుసుందరులకు। మగువ మార్గప్రదర్శిని యగుచు నిలిచె.

తే. ఇట్లు రెండేండ్లు జరగ నీయింతి తాను। గర్భము ధరించి సూనునిఁ గనియె నపుడు
పుత్రలాభంబు కలుగ నీపాలఁతిమామ। మొదలుగాఁ గలవార లామోదమందె. ౯౭.

తే. రాజవైభవ మలరంగ రమణి కపుడు। పురుడు పుచ్చిరి యంతటఁ బుణ్యతిథిని
నామకరణంబుఁ జేసెను నాతిమామ। మాలిరావని తనముద్దుమనుమనికిని. ౯౮.

ఆ. పుత్రుఁ డుద్భవింపఁ బుణ్యాంగనామణి। సంతసంబు నొంది సంతతంబు
నోరుల కప్పగించి యూరక యుండక। ప్రేమమునను దానె పెంచె సుతుని. ౯౯.

క. తనయుని ముద్దులఁ గనుఁగొనుచును సంతోషమున నుండ సుదతీరత్నం
బున కటుపై మూడేండ్లకు। జనియించెఁ గొమార్తె బంధుజను లలరంగన్. ౧౦౦.

తే. పెద్ద లంద ఱాలోచించి ముద్దుసుతకుఁ। బరమసంతోషమున ముక్తబాయి యనెడు
నామధేయంబు పెట్టి యానాఁడువారు। సకలవైభవలీలలు సల్పి రెలమి. ౧౦౧.

క. పుత్రీపుత్రులతో శుభ। గాత్రి మహావైభవమునఁ గాలము గడపెన్
ధాత్రి జనతతికి బిడ్డలు। నేత్రోత్సవ మిడుదు రనుట నిక్కంబు గదా. ౧౦౨.

క. సిరియును సంపద సద్గుణ। నిరతియుఁ గల దగుచు మిగుల నేర్పరియౌ నీ
గరిత యనిశము సుఖాబ్ధిని। దిరముగ నెంతయును మునిఁగి తేలుచునుండెన్. ౧౦౩.

తే. ఏమిటఁ గొదవ లేమి యాకోమలాంగి। సుగుణసంపద జను లెన్నఁ దగిన దయ్యెఁ
గాన నాపద లనిపి యాకలికిపైకి। వెలఁది ధైర్యంబుఁ గనుఁగొన విధి దలంచి.

తే. పంపెనో యన నాపదల్ పడఁతిపైకి। వచ్చి యలయింపఁ జొచ్చె నీవనిత నకట
మనుజులకుఁ గష్టసుఖములు క్ష్మాతలమున। సమముగా నుండు ననుమాట సత్యమరయ.

తే. ఇంతవఱ కీమెచరితంబు సంతసమున। నుడువఁ గల్గితిఁ గాని యాపడఁతి కికను
గలుఁగఁబోయెడుకష్టముల్ దెలుపుటకును। గొందలమునొందెడును నాదుడెందమిపుడు.

ఉ. కాని మహానుభావు లిలఁ గష్టపరంపరఁ జెందినప్పుడే
కానఁగ వచ్చు వారలకుఁ గల్గినధైర్యగుణాదు లెప్పుడున్
గాన మె పూర్వకాలమున గణ్యత నొందినవార లెల్లరున్
గానల కేగుటల్ మొదలుగాఁ గలకష్టచయంబు నొందుటన్. ౧౦౪.

తే. కాన నీమెసుకీర్తి లోకంబునందు। శాశ్వతము చేయఁ దలఁచి యీశ్వరుఁడు సతిని
గష్టములపాలు చేసెను గాన నెపుడు। నీశ్వరుని నిర్దయుండని యెంచరాదు. ౧౦౫.

తే. సకియ యీరీతి సుఖియించుసమయమందు। నువిదమామసై నెవ్వరో యుద్ధమునకు
గాలుద్రవ్వుటఁ జూచి యాకలికిభర్త। తండ్రితోఁ గూడి యనిచేయఁ దరలెనపుడు,

తే. శత్రుసైన్యంబు లధికమౌ చలము మీఱ। ఖండురావును బరలోకగతునిఁ జేసి
రకట తద్వార్త తెలిసినయాక్షణంబ। ముగ్ధ శోకాబ్ధిలోపల మునిఁగె మిగుల.

క. పతితోడిదె లోకం బని। సతతముఁ బతిసేవఁ జేయుసకియల కెల్లన్
బతి నెడఁబాయుటకంటెను। క్షితి వే ఱొకదుఃఖ మున్నె చింతింపంగన్. ౧౧౧.

క. తనవిభునిసద్గుణంబులు। మనమునఁ జింతించి దుఃఖమగ్న యగుచు నో
యనఘాత్త యొచటి కేగితొ। కనుఁగొన రావో యటంచుఁ గడుదుఃఖించెన్. ౧౧౨.

సీ. హాప్రాణనాయక యరిగితే ననుఁ బాసి నినుఁ జూడ కోర్వ నే నిమిషమైన
నీరాజ్య మేల నా కీసిరు లేటికిఁ బతి లేనియట్టివైభవము లేల
యే నోప సౌభాగ్యహీననై యుండుట కిదె సహగమన మే నిపు డొనర్తు
నని యహల్యాబాయి యనుకొన విని చెలుల్ మల్హారిరావుతో మగువతలఁపు
విన్నవింపంగ నతఁడు వేవేగ వచ్చి। కోడలిని గాంచి బల్కె నోకొమ్మ వినుమి
యాత్మహత్య మహాపాప మనుచుఁ బెద్ద। లనెడుమాట నెఱుంగవే యనుచు మఱియు

క. అమ్మా సతులకు సహగమ। నమ్మిల సద్గతి నొసంగు నాతిరొ గాని
గొమ్మ లకట కాలెడుకా। ష్ఠమ్ములలో దుముకఁ జూడ శక్యం బగునే. ౧౧౪.

ఆ. అది యటుండనిమ్ము ముదితరో నా కొక్క। సుతుఁడు కల్గి నేఁడు మృతిని బొం
దాన దుఃఖ మనెడుదావాగ్నిలోపల। వేఁగుచుంటి నీవు నేఁగితేని. ౧౧౫.

తే. ప్రాణమే భారమౌను నాబ్రతుకు కల్ల। నిలువ మిమ్మిర్వురను బాసి నిమిషమైనఁ
గాన నామేలు కోరెడుదానవేని। సాహసము చేయ వలదమ్మ సకియ నీవు. ౧౧౬.

క. సుతుఁడు మృతి నొందె ననియే। యతులితదుఃఖాబ్ధి నే నహర్నిశమును నో
యతివ మునిఁగితిని నీ వే। గతిఁ దలఁచితి వింక బ్రతుకఁ గల నే భువిలోన్, ౧౧౭.

తే. వంశపావనుఁ డైననామనోరసుతుండు। పోయె నని యాత్మలోఁ గడుఁ బొగులుచుఁ
మరల ధైర్యంబుఁ గంటి నీమంచినడత। నరసి నాముఖ్య గడపెద ననుచుఁ దల్లి.

క. పోయిన దె నిజ మహల్యా। బాయి యటంచును దలంచి పాయని ప్రేమో
పాయముఁ గలసుతుఁ డీ వని। వేయివిధంబులఁ దలంతు వెలఁదిరొ వినుమీ. ౧౧౯.

ఆ. కాన నాదుమాటఁ గా దన కెంతయు। నన్ను గౌరవించి నాతి నీవు
బ్రతికి నన్నుఁ గూడ బ్రతికించి యెపుడును। బుణ్యశీల పగుమి పుడమియందు. ౧౨౦.

క. అని పల్కుమామగారికి। వనితామణి భక్తితోడ వందన మిడి తా
వినయవిధేయతతో నా। తనిఁ గని పల్కంగఁ దొడఁగె దైన్యాకృతితో. ౧౨౧.

తే. అయ్య నాయందు మీకున్న నెయ్యమునను। బల్కుచున్నారుగాని యీపగిది నేఁడు
కలదె మీ రెఱుంగనిది లోకంబులోన। నైన నాపల్కు లాలింపు డాదరమున.

తే. విభుఁడు పరలోకగతుఁ డైన వెలఁదులకును। గానఁబడు నెన్నరానట్టికష్టచయము
గాన నార్యులు పతిఁ బాయుమానినులకు। సౌఖ్యకర మని చెప్పిరి సహగమనము.

క. మనలోఁ బతిఁ బాసినయా।వనితలు పడుపాట్లు కన్న వసుమతిలో నో
యనఘ సహగమనమే మే।లని తలఁచెద నామనమున నశ్రాంతంబున్. ౧౨౬.

క. ఘోరనరకం బనం దగు। ధారుణి వైధవ్యబాధఁ దప్పించుటకై
ధీరులచే సహగమనము। నారులకు విధింపఁబడియె నరనుతచరితా. ౧౨౭.

తే. అతివ లల్పజ్ఞురాండ్రు తా మగుట నెపుడు। జ్ఞానచింత నెఱుంగ కజ్ఞాన లగుచుఁ
బతివియోగదుఃఖాబ్ధిలోఁ బడి మునింగి। తేల లేరందు రనుమాట తెల్ల మరయ.

తే. కాన భర్తృవిహీనలకష్టములను। బాప నేరక యార్యు లీపగిదిఁ దాము
బహుదినంబులు యోచించి భావమందుఁ। జేసి రీయుపకారంబుఁ జేడియలకు. ౧౨౮.

తే. శాస్త్రసమ్మత మైనయీసహగమనము। చేయవలె నని యిపుడు నేసిద్ధపడితిఁ
గాని తమయాజ్ఞ వినఁదగుదాన నగుట। మానెదను జుండి నాపూన్కి మాన్యవినుత.

సీ. అని మామగారితో నతివినీతిని బల్కి యాతనియెడఁ గల యధికభక్తి
వలనఁ దా నిలిచెను వైధవ్యదశయందుఁ దరుణి యత్యధికమా ధైర్యమునను
నిఖిలలోకేశుని నెమ్మదిలో నమ్మి కావించె లోకోపకారములను
సుఖదుఃఖములయందు సారిది సమానమా స్వాంతంబునను నిల్చె సంతతంబు
ధర్మమార్గంబునందు వినిర్మలాత్మ। యగుచు సతి సంచరించునయ్యవసరమునఁ
బుత్రభావంబుతోఁ జూచుపాలఁతిమామ। యకట లోకాంతరంబున కరిగె నయయొ.

క. పతిఁ బాసి నట్టియాపద। నతిచతురత నిగ్రహించి యనుదినమును స
న్నుతిపాత్ర మైనపనులను। సతి చేయుచు నుండ మామ చనెఁ బరమునకున్. ౧౩౦.

తే. ఆపదలపైని నాపద లరుగుదెంచి। యతివధైర్యధనంబుఁ దా మపహరింపఁ
జెలియ యాతస్కరచయంబుఁ జెదరఁగొట్టి। నిలిపె ధైర్యధనంబుఁ దా నేర్పుతోడ.

చ. ఇరువదిమూఁడువర్షములయీడున నెన్నఁగరానియాపదల్
పరువడి వచ్చి చుట్టినను భామిని జంకక యించు కేనియుఁ
నిరతము భక్తవత్సలుని నిండుమనంబున నమ్మి కొల్చుచుఁ
గరము సుకీర్తి నెల్లపుడుఁ గాంచి చరించుచు నుండె నెంతయుఁ. ౧౩౨.

క. తాతయనంతరమునఁ దగ। నీతరుణిసుతుండు రాజ్య మేల వలసినం
జాత్రికశీలుఁ డగుట జను। లాతని నేలికగ నొల్ల మనిరి గ్రహింపఁ. ౧౩౩.

క. అని విని పూనా పేష్వా । లనవరత మహల్యాబాయి నంచితమతితోఁ
గనుఁగొను ప్రభువులు గావున । వనితసుతుని నేలు మనిరి వసుమతి దయతోన్.

క. ఘనబుద్ధిమంతురా లగు । వనితామణి మిగులఁ గష్టపడు నని ప్రభువుల్
జనసమ్మతి లేకయె తా । మొనగూర్చిరి యీమెసుతుని సర్వేశునిగాన్. ౧౩౫

క. అంతట నీయమసూనుఁడు । సంతసమునఁ బీఠ మెక్కి సకలజనులఁ దా
నెంతయు బాధించుటఁ గని । చింతిల్లుచునుండె నీమె చిత్తములోనన్. ౧౩౬

చ. పరమపతివ్రతామణికిఁ బామరుఁ డౌసుతుఁ డుద్భవించి తా
నరుల కనేకకష్టము లొనర్చుచు మాత యొసంగుబోధలన్
గరముఁ దిరస్కరించుచును, గాలము దుర్వినియోగ పుచ్చె నీ
ధర నవివేకులౌ సుతులు తల్లుల మన్నన చేయ నేర్తురే. ౧౩౭

తే. పరమపావని యైన యీపడఁతిగర్భ । వాసమున నిట్టిదుర్మార్గవర్తనుండు
జనన మొందుట చూడఁ జందనవనమునఁ । బుట్టుకంటకయుత మైనచెట్టుఁ బో

చ. కొడుకొనరించుదుష్క్రియలకుం బరితాపము నొందుచుండి యీ
పడఁతి నిజాత్మజుం డిలను పావనచిత్తముఁ గల్గియుండున
ట్లెడతెగ నట్టిభక్తిమెయి నీశ్వరుఁ బ్రార్థన చేయుచుండె నా
య్యెడఁ దనధైర్యలక్ష్మికిని నెంతయు వన్నియఁ దెచ్చి వర్తిలెన్. ౧౩౯

క. ధీరస్వాంత చుఁడీ యీ । నారీరత్నం బటంచు నరు లనుకొనుచున్
గూరిమిఁ జూడఁగ నీమెకు । మారుం డాఱునెలలకును మరణము నొందెన్. ౧౪౦

క. తనయుఁడు పరలోకమునకుఁ । జనె నని దుఃఖించెఁ గాని సతి యుల్లములో
జనకంటకుఁ డగునాతఁడు । చనుటయె మే లనుచుఁ దోఁచె జనతతి కెల్లన్.

తే. సహజ మగుప్రేమచే నీమె సంతతంబుఁ । బుత్రమరణంబునకు లోనఁ బొగులుచుఁ
నతివయుగ్రశాసన మిల నందఱికినిఁ । దెలుపుటకొ యన నపనింద కలిగె సతికి.

ఆ. దుష్టుఁ డైనసుతునిఁ ద్రుంచివైచినఁ గాని । ప్రజలసౌఖ్యమునకుఁ బ్రబలహాని
కలుగఁబోవు ననుచుఁ గలికి తాఁ దనయునిఁ । జంపె ననుచు నింద సంభవించె.

క. భూతదయార్ద్రగుణంబున । ఖ్యాతినిఁ గన్నట్టియీమె యణుమాత్రంబున్
బ్రీతినిఁ జూడక సుతుఁ జే । చేతనుఁ బరిమార్చె ననుట చిత్రము గాదే. ౧౪౪

క. ఇది సత్యమో యసత్యమొ । పదిలంబుగఁ దెలియఁగోరి పరువడిఁ గరమున్
సదయు లగుగ్రంథకర్తలు । వెదకి తెలిసికొని రనేకవిధముల నిజమున్. ౧౪౫

ఆ. నిజముఁ దెలిసి వార లెలఁత నిర్దోషిణి । యనుచు వ్రాసియుండి రదియు గాక
యన్యదేశవాసి యైన మాల్కమ్ దొర । వారు కూడ నిట్లు వ్రాసియుండె. ౧౪౬

క. న్యాయమతియా నహల్యా।బాయి తనదుసుతునిఁ బట్టి పరిమార్చ నటం
చీయపనింద ఘటించె న।హో యిది విన నాదుమదికి నద్భుత మయ్యెన్. ౧౪౭.

ఆ. పతియు మామ కూడఁ బరలోకవాసులై। నందులకె లతాంగి డెందమందుఁ
జింత నొందుచుండి చిన్నికుమారునిఁ। జంపి నైచె ననుట సత్య మగునె! ౧౪౮.

ఆ. సామజంబు మొదలు దోమపర్యంతంబు। జీవజంతువులకు నేవిధంపు
హాని చేయకుండుమాని నీతిలకంబు। సుతునిఁ జంపె ననుట చోద్య మరయ. ౧౪౯.

తే. మహి నహింసయె పరమధర్మం బటంచు। నెంచి క్రిమికీటకాదుల కించుకైనఁ
బాధ చేసి యెఱుంగనిపరమసాధ్వి। నిజకుమారునిఁ జంపి తా నిలువఁగలదె! ౧౫౦.

ఆ. నిఖిలభూతములను నెయ్యంబుతోఁ గాంచు।నట్టియీమెపైని పట్టినింద
మోపినట్టివారు పాపాత్ము లనవచ్చు। సందియంబు లేదు సత్యముగను. ౧౫౧.

ఆ. అని యాంగ్లేయుఁడు వ్రాసిన।ఘనమగుసాక్ష్యంబు గలుగఁ గాంతామణి తాఁ
దనయుని వధియింపఁగ లే।దని వేఱుగఁ జెప్ప నేల యత్యధికముగన్. ౧౫౨.

తే. ఏది యెట్లైనఁగాని యీయింతిసుతుఁడు। పరమదుర్గారుఁ డౌటచేఁ బ్రజలకెల్ల
సంతత మసౌఖ్య మగుమాట సత్య మగును। గనుక నే దేవుఁ డీతని నని పె జివికి.

క. జనవాక్యము కర్తవ్యం। బనుమాట నిజంబు చేయ నాతని దేవుం
డనిపెను బరలోకంబున। కనునటు లీకొమ్మపుత్త్రుఁ డపుడు గతించెన్. ౧౫౪.

మాలీరావు గతించిన।కాలంబున రాజ్య మేలఁ గలవారలకై
చాలఁగ యోచించుచు జను। లీలలనగుఱించి కుంది రెంతయు మదిలోన్. ౧౫౫.

ఆసమయంబునం దందఱివారెల్ల నతివసూనుఁడు పోయినట్టివార్త
పునహాకుఁ బ్రభువులై యనఘులై యున్నట్టి మాధవరా వనుమహితగుణుని
తమ్ముఁడౌ రాఘోబదాదగారికిఁ దెల్పి రంతట నొకనాఁ డహల్యయొక్క
మంత్రి తాఁ దనలోనఁ దంత్రంబుఁ జేయఁగాఁ దలఁచి వేగంబునఁ గలికకడకు
వచ్చి యామెను గన్గొని వందనమిడి। మఱియు దుఃఖోపశమనమౌ మాటలాడి
తనమనోభావ మెఱిఁగింపఁ దలఁచియిట్లు।విన్నవింపంగఁ దొడఁగెఁ దావినయమునను.

తే. తల్లి సద్గుణంబులపాలవల్లి వినుఁడి। తా మెఱుంగనినీతి యాధరణి లేదు
శావ శోకాబ్ధిలోనుండి గట్టుఁ జేరి। జ్ఞానదృక్కునఁ జూడుఁ డీజగము నెల్ల. ౧౫౬.

సీ. చూచిన సర్వసంపదలుఁ జూల్కనఁగా మదిఁ దోఁచు నెప్పుడున్
యాచన చేయ జ్ఞానధన మూర్విని శాశ్వతమై కనంబడున్
శిశుగుణుండు నాఁ బరఁగి నేర్పున జ్ఞానధనంబు దొంగిలం
చునట్టిమోహుఁ డనుచోరునిఁబట్టి వధింపఁ గల్గెడున్. ౧౫౭.

తే. కాననేఁడు తాము మానసంబున దుఃఖ। మహ్ని నార్పి జ్ఞానవర్షమునను
దమధరిత్రి యేలఁ దగినవా రెవ్వరో। యరయవలయుఁ జుండి యాప్త వేగ. ౧౫౯

క. మీ రాఁడువారు కావున। నీరాజ్యం బేల నేర రెట నైనను స
చ్చారిత్రుని గుణవంతుని। ధీరుని నొకపిల్లవానిఁ దెచ్చుకొనవలెన్. ౧౬౦

తే. అతఁడు పెరిఁగినదాఁక నే నధికభక్తి। రాజ్యతంత్రంబు నడిపెద రమణి యింద
కించుకైనను శంకింప కెచటనైనఁ। బిల్లవానినిఁ గొనితెండు వేగమునను. ౧౬౧

క. అని గంగాధరశాస్త్రియె। యనుమాటల విని యహల్య యాతని మోమున్
గని యిట్లు తెలుపఁదొడఁగెను। దనమదిలో నున్నయట్టితలఁపు నతనికిన్. ౧౬

తే. అయ్య దుర్భరం బైనదుఃఖాగ్నిలోనఁ। బొరలుచుండియు నెప్రుడు మీబోఁటివా
కలుపుదుఃఖోపశమనవాక్యములను విని। చింతఁ దొలఁగించుచుంటి నాచిత్తమంద

క. జరగినకార్యంబునకున్। మరి మరి దుఃఖింప నేల మన మెల్లరమున్
ధర శాశ్వతులమె యని నా। కరయఁగ నొకధైర్య మబ్బెనయ్య మహాత్మా. ౧౬

తే. సిరియు సంపద ధరణి నస్థిరములంచు। దృఢముగా నమ్మి మదిలోన దుఃఖరహిత
నగుచు ధర్మమార్గంబున నవని నేలఁ। దలఁచియున్న దానను నేనె ధన్యచరిత. ౧౬

క. ఇతరులసూనునిఁ గైకొన। నతఁ డతిదుర్మార్గుఁ డగుచు ననవరతంబున్
క్షితిని నధర్మము నడపినఁ। గుతుకము చెడి దుఃఖమునను గుందవలసెడున్. ౧౬

ఆ. ఏను రాజ్యమేలు టెఱుఁగకుండినయెడఁ। దప్పకుండ నొరులతనుజుఁ దెచ్చు
కొనుట యిప్పు డట్టిపనియేల నేనె యీ। రాజ్య మేలఁగలను రాణి నగుచు. ౧౬

క. అని చతురోపాయంబునఁ। దనమంత్రికిఁ దెలియఁజెప్పి తరుణీమణి యా
తనిఁ బంపిన నతఁ డప్పుడు। చనె మనమునఁ గినుకఁ బూని సతిపై మిగులన్. ౧౬

క. గంగాధరయశవం తీ। సంగతి విని తనదుకోర్కి సమకూడమిచే
నంగనస్వాతంత్ర్యమునకు। భంగము కలిగింప నెంచె భావములోనన్. ౧౬

తే. తెలివ యొకపిల్లవానినిఁ దెచ్చుకొనిన। నామె నొకచోట నుంచి యాయుర్భటన
సాయ మొనరించునట్లుండి సంతతంబు। ధనము కైంకర్య మొనరింపఁదలఁచె మన

తే. తాను జెప్పినమాటలఁ దరుణి వినని। కారణంబున మదిలోనఁ గ్రౌర్య మూని
యామె నవమానపఱుపఁ దా నాత్మ నెంచి। వడి రఘోబాకు నొకలేఖ వ్రాసె నిట్టు

తే. హోళకరువారి రాజ్యము యుక్తి మీఱఁ। బాలనముచేయువార లెవ్వారు లేమి
దా మనాయాసముగ వచ్చి తత్క్షణంబ। కైకొనఁగవచ్చు నీరాజ్యగరిమ నెల్ల. ౧౬

ఆ. కొమ్మ మామగారు కుగ్రామమగు హోళ। యందుఁ బుట్టి పెరిఁగినందువలన
నతనితరమువారి కందఱికిని హోళ। కరు లటన్న పేరు కలిగెఁ జుండి. ౧౭

తే. అనుచు వ్రాసినయాలేఖ నతఁడు చదివి। పరమసంతోషమునఁ బొంగి పరుషశక్తి
తలఁపనితలంపుగా నబ్బెఁ దనకటంచు। యుద్ధ మొనరింప రాఘోబ యరుదెన్

తే. అతఁడు దుర్మార్గవర్తనుం డగుటవలన। నాసనొందుచుఁ బరరాజ్య మపహరింప
వేగఁ బయనమై వెడలెఁ దా వెలఁదితోడఁ। బోరి రాజ్యంబు గైకొని పోదమనుచు.
క. సేనలఁ గూర్చుకొని యతఁడు। మానినితోఁ బోరవచ్చుమాట నెవరో తా
మీనాతికిఁ దెలిపిన విని। తా నిలిచె సతీలలామ ధైర్యముతోడన్. ౧౧౬.
ఆ. ధైర్యమునను జేడె తలఁగక సుంతైన। నన్నిటికిని దేవు నాత్మ నమ్మి
తెలిపె భోసలాదిదేశాధిపతులకు। సకలవృత్త మపుడె సవినయమున. ౧౧౭.
క. తనరాజ్య మొరులచేఁ గై। కొనఁబడ నున్నదని వ్రాసి గొబ్బున సతి వా
రిని వేఁడుకొనియె దీనతఁ। జనుదెంచి సహాయపడుఁడి సరగున ననుచున్. ౧౧౮.
ఆ. కలికిపైనిఁ గల్గుగౌరవాధికతచే। రాజవర్యు లెల్ల రమణి కపుడు
సాయపడుదు మనుచు సానునయంబుగఁ। జెప్పిపంప సంతసించె వనిత. ౧౧౯.
సీ. అంతట నొక్కనాఁ డింతి తా సభచేసి భాషించె నిటు రోషభాషణములఁ
బ్రభువులా పేష్వాలు ప్రమసి ధనాశచే నరుదెంచి యీరాజ్య మపహరింప
వచ్చెద రని వింటి వారి కీయన్యాయ్యవర్తనం బరయంగఁ బాడి యౌనె
యబల గదా యీమె నవలీల ననిలోన గెలిచెద మని వారు తలఁతురేమొ
పట్టి దామాట తమబోఁటివారి నెల్ల। నిగ్రహింపంగఁ గలను నా నేర్పుకొలఁది
సేనయును జాలఁగలదు నా చెంతఁగూడఁ। గాన నింకకై వారికే కలుగఁగీడు. ౧౨౦.
తే. అహహ యేమని చెప్ప నయ్యవసరమున। వీరరసపూరితములైన వెలఁదిపల్కు
లందఱును విని విస్మయం బంది మదినిఁ। జూడ మింతధైర్యముగలసుదతి ననిరి. ౧౨౧.
తే. అతివపల్కినధీరవాక్యంబు లెవరో। చెప్పఁగా వినికూడఁ దాఁ జెనఁటియగుచు
నన్న కీవార్త తెలుపక యతివపైకి। వెడలె రాహోబ యనిచేయ వేగమునను. ౧౨౨.
తే. అదిగో యేఁబదివేలసైన్యములతోడ। వచ్చె రాహోబ యని చెప్ప వనిత వించు
ధైర్యకవచంబు ధరియించి తలఁకులేక। యనిపె నొకవార్త యిట్లని యతనికపుడు.
క. అయ్యా నాతో యుద్ధం। బియ్యెడఁ గావింప మీర లేతెంచితి రీ
కయ్య మొనరించుటకు నే। నియ్యకొనియె యున్నదాన నేపు దలిర్పన్. ౧౨౩.
ఆ. ఏనుఁగూడ సేన లెన్నియో కూరిచి। యున్నదానఁ జూండు యుద్ధమునకు
గెలిచి మిమ్ము నాకుఁ గలసొత్తు దక్కించు। కొందు లవము లేదు సందియంబు. ౧౨౪.
ఆ. అట్లు నేను గెలువ నవనిజు లెల్లరుఁ। బరిహసింపఁగలరు కరము మిమ్ము
దాన మీకు మిగులఁ దలవంపు లగుఁజుండు। నాదుపల్కు నిజము మేదినీశ. ౧౨౫.
తే. అటుగాక మీరు నన్నే। యటమటమున గెల్చిరేని యదియును మీ కె
ట్టికిని గీర్తి నొసంగదు। పటుతరమగు నిందయొకటి ప్రాపించుఁ జూడీ. ౧౨౬.
క. చెలువలతోఁ బోరుట యీ। యిలలో ధర్మంబె యరయ నేరికినైనన్
ఫలముల నొప్పించినయెడఁ। గలుగదె యపకీర్తి యోక్షితీశులకైనన్. ౧౨౭.

ఆ. ఆఁడువార లేడ యని చేయు శేడనితలఁతురేమొ మున్ను తరుణియైన
సత్యభామతోడ సమరంబు గావించియోడిపోయెఁ గాదె యొక్కయసుర. ౧౪౯

ఉ. కావున నింతులందుఁ బొడగానఁగవచ్చెడు శౌర్యధైర్యముల్
కేవల మల్పసారంబ్రదనుచుఁ గీర్తికి నర్హత లేదటంచు స
ద్భావము వీడి పూరుషులు భామలఁ జుల్కన చేయఁ జూతు రీ
భూవలయంబునం దధికబుద్ధినిఁ గల్గినవార లుండరే. ౧౫౦

ఆ. కానఁ జెలువలందుఁ గలనిరసనభావమునను నన్ను గెలిచి మోదమునను
బొదమనుచు మీరు బుద్ధి నెంచితిరేమొ కాని జయము మీకుఁ గలుగఁబోదు. ౧౫౧

క. అని వీరాలపంబుల వనితామణి చెప్పి పంప భయకంపితుఁడై
జననాయకుండు సిగ్గునఁ దనతలను ధరాతలంబుఁ దాఁకఁగ వంచెన్. ౧౫౨

ఆ. లజ్జ నొంది మదిని లలనశౌర్యము నీతిధర్మవర్తనంబు దయయు మొదలు
సర్వసుగుణములకు సంతోషమందుచుఁ బ్రభువు సతికిఁ జెప్పి పంపె నిట్లు. ౧౫౩

క. అమ్మా మీ కెన్నియొ కష్టమ్ములు గలుగుట నెఱింగి సరగున వ్యాపా
రమ్ముల నటు విడిచి యిటులు మిమ్ములఁ గనవచ్చినాఁడ మిగుల వగచుచున్. ౧౫౪

తే. కానఁ దమరాజ్యమెల్ల నేఁ గైకొనుటకు వచ్చుచున్నాఁడ నని తమభావమందుఁ
దలఁపవల దని తరుణికిఁ దెలిపి పంపె నపజయము గల్గఁ దనకని యవనివిభుఁడు. ౧౫౫

ఆ. తరుణి కిట్లు దెలిపి తనదుసైన్యము నెల్ల వెనుక కనిపి తాను వేగమునను
గొమ్మయున్నయెడకుఁ గూరిమితో వచ్చి యాదరమునఁ బల్కె నామె కిట్లు. ౧౫౬

క. తల్లీ మీ రిహసుఖములు కల్ల లటం చెఱిఁగి ముక్తికరమై మది రం
జిల్లఁగఁ జేసెడుపరసుఖ ముల్లంబునఁ గోరుకొనుట యుచితము సుండీ. ౧౫౭

క. ఎక్కడిపుత్రీపుత్రకు లెక్కడిబంధువులు మిత్రు లెక్కడివా రిం
దొక్కరు శాశ్వతు లగుదురె మక్కువపడి చెడుటెకాక మనవారనుచున్. ౧౫౮

క. ధర్మంబె ప్రాణబంధువు ధర్మమె యైశ్వర్యకరము ధర్మమె సుఖమున్
ధర్మమె ముక్తికి మార్గము ధర్మమునకు సాటి కలదె ధరనొకటైనన్. ౧౫౯

తే. ధర్మపరతయె ముక్తికి దారి యనుచు నిర్మలాత్ములై చాల నీతిఁ గల్గి
యీశ్వరుని నమ్మువారెపో శాశ్వతంపుఁ బదవి నొందెడువార లీవసుధలోన. ౧౬౦

చ. చదువుచు ధర్మశాస్త్రములు సాదరలీలను నెల్లవారికిన్
విదితముగాఁగఁ దెల్పుచు వివేకముగల్గి చరింపుమార్గమున్
సదయత బీదసాదలను సత్కృపతోడుతఁ గాంచుచెప్పుడున్
ముదమున రాజ్య మేలినను మోదయుతం బగు విశ్వమంతయున్. ౧౬౧

క. కావున జరగినదానికి। నేవిధ మగుచింత మాని యీశ్వరు నెపుడున్
భావమున నిలిపి యాతని। సేవించుచు ధర్మ మెపుడుఁ జేయుము తల్లీ. ౨౦౨.

క. ఈరాజ్య మెల్ల మీ రిఁక। ధీరతతో నేలుకొనుచు దీనుల దయతో
నారసి సంసారం బను।పారావారంబు నీఁది పారముగనుఁడీ. ౨౦౩.

తే. అనుచు వైరాగ్య ముదయింప నతివ కతఁడు। ధర్మముల నెల్ల బోధించి తత్త్వ ణంబ
తరలె నింహూరుపురినుండి తనదు పురికి। నంత రాజ్యంబు గైకొనె నింతి తాను. ౨౦౪.

తే. ధైర్యశౌర్యాదిగుణములఁ దనరి యుండి। తరుణి తనరాజ్య మెంరలకు దక్క నీక
నేర్పుతో శత్రుసైన్యంబు నిగ్రహించెఁ। జూడఁ బోదు మె యిటువంటిసుదతినిలను.

క. పట్టాభిషిక్తయై సతి। పట్టణ మేలుటకు రాఁగఁ బ్రజ లెల్లరు నిం
కెట్టియిడుమలును మనలకుఁ। బుట్ట వనుచు సంతసమునఁ బొంగిరి కరమున్. ౨౦౫.

పదియేడునూర్లపై న౫।వదియైదవవత్సరమున వనితామణి తా
ముదమునఁ బీఠం బెక్కెను। సదమలులై జనము లెల్ల జయఘోష మిడన్. ౨౦౬.

ఇల దుర్బలులకు రాజులె। బల మనుశ్రుతివాక్యసరణిఁ బ్రజ లెదలోనన్
దలఁతురు రాజులు కరుణా।కలితులు గావలయు ననుచుఁ గర మనురక్తిన్. ౨౦౭.

కాన నీయహల్య కరుణాబ్ధి యౌట న।న్యాయ మడఁచి మిగుల న్యాయముగను
దమ్ముఁ జూచు ననుచుఁ దమలోన సంతోష।భరితు లైరి యచటిపౌరవరులు.

తనబంధుఁ డగుతుకోజీ। యను సద్గుణవంతు నొకని నంగన తాఁ గై
కొని మంత్రి పథ మొసంగెను। దనకుఁ దగిన మంత్రి యనుచుఁ దలఁచి మనమునన్.

మగువ తా నతని నమాత్యునిఁ గాఁ గొని కఱపె హానికి రాజకార్యసరణి
భామ నాతఁడు మాతృభావంబుతోఁ జూచి యామె చెప్పినమాట కడుగుదాఁట
కుండి నమ్రతతోడ నువిదశత్రుల పైకి దండెత్తి వారల దర్ప మడఁచి
పరరాజులను గెల్చి పడఁతిరాజ్యమునందుఁ జోరభయాదులౌ క్రూర మయిన
భయములను బాపి యుద్ధసంబంధ మైన।పనుల నెఱవేర్చుచుండె నాఘనుఁడు తాను
దక్కఁ గలకార్యముల నెల్లఁ దరుణి తానె। నిర్వహించుచు నుండెను నేర్పుతోడ.

ప్రాణనాథునిఁ బుత్రునిఁ బనిచి దివికిఁ। దగుదు నని పీఠ మెక్కితి ధరణి నేల
కట నావంటిక్రూరురా లవనిఁ గలదె। యినుముతోఁ జేసె నాగుండె నీశ్వరుండు.

క. అనుచు నీమె వగవ నాసమయంబున। సతికి లోన నెవరొ సదయు లగుచుఁ
జెప్పినట్లు తోఁచెఁ బరమ సుజ్ఞానంపుఁ।బల్కు లిట్లు వినుఁడి ప్రమదమునను.

క. ... చింతిల మగువా। కాటికిఁ బోనట్టివారు గలరె ధరిత్రిన్
... నరయఁగ మానవ।కోటికిఁ దప్పనిది కాదె కూలుట ధరణిన్. ౨౧౪.

క. కావున నైసర్గిక మగు। చావున కెదలోనఁ గుంది సంతతమును నీ
వీవిధమున నుండిన నిను। గేవల మవివేకిని యని కృతమతు లనరే. ౨౧౫.

ఉ. చచ్చినవారి కేడువక చాలవివేకము గల్గి మానవుల్
నిచ్చలు ధర్మమార్గమున నేర్పరులై తగ సంచరించి తా
మెచ్చుట కెట్టు లుండినను నీశ్వరు నమ్మి భజింప వారినిన్
మెచ్చును రెల్లవారలును మే లొనఁగూర్చును దేవదేవుఁడున్. ౨౧౬.

క. చచ్చినసుతుఁ డొక్కఁడె నీ। కెచ్చోటను గన్న సూను లెందఱొ కల రీ
పిచ్చిని విడి వడి సమతను। గ్రచ్చఱ నిలజనులఁ జూడఁ గాఁ దగు మగువా. ౨౧౭.

క. అని పల్కినపల్కులఁ దా। విని విస్మయ మంది మది వివేచించి తుదన్
దనయంతర్వాణి యిటులు। వినిపించెఁ గదా యటంచు వెలఁది యెటింగెన్. ౨౧౮.

ఆ. తెలిసి యంతరాత్మ తెలిపినవిధ మెల్ల। సత్య మనుచు నమ్మి సామి నెపుడుఁ
జిత్తమందు నిల్పి చెలువ స్వకృత్యముల్। నిర్వహింపఁ దొడఁగె నీతిరతిని. ౨౧౯.

సీ. పొలఁతి సూర్యోదయంబునకుఁ బూర్వమె లేచి మును కాల్యకరణీయములను జరపి
యంత స్నానము చేసి యధికభక్తిని దేవతార్చనం బొనరించి దేవుగ్రామంపు
సకలలోకాధారు సర్వజ్ఞు సర్వేశు భక్తమందారు విపద్విదారుఁ
బాయకుండఁగ నిల్పి భక్తితో బహువిధసాధనంబులచేత జపము చేసి
షడ్రసోపేత మైనభోజనము చేసి। పిదపఁ బండితోత్తములను బిలువనంపి
భక్తిరసపూరితము లైనపద్యములను। వివిధధర్మముల్ వారిచే వినును బ్రీతి. ౨౨౦.

ఆ. ప్రాలుమాల కెపుడుఁ బడఁతి తాఁ దలఁచిన। దెట్టికార్య మైనఁ బట్టుదలను
జేసి కాని నిద్రఁ జెంద కుండును జుండి। నీతి సోమరులకు నేర్పు ననఁగ. ౨౨౧.

క. తనజాతి మాంసభక్షణ। మున కెడ మిచ్చునది యైన ముద్దియ తిన ద
య్యెను మాంసం బెన్నఁడుఁ దా। ఘనవిప్రాంగనను బోలి కడు శుచిత మెయిన్

క. తనవిభుఁడు చన్న వెనుకను। దనభూషణంబు లెపుడు ధరియింపక తె
ల్లనివస్త్రమును ధరించుచు। వనితామణి జరుపుచుండె వైధవ్యవశన్. ౨౨

సీ. కలికి నిత్యము రెండుగంటలవేళను రాజకార్యము దీర్ప రాజసభకు
నరుదెంచి యందు నన్యాయంబు లేకుండఁ బ్రజలకలహములఁ బాపి దయను
స్వయముగా రాజ్యసంబంధమౌ పను లెల్ల నెఱవేర్చుకొని వచ్చి నిలయమునకు
మగుడ సాయంకాల మగుడు నీశ్వరుఁ గొల్చి యతనిప్రసాదంబు నంది పిదప
దుది ఫలాహార మొనరించి నిదురఁ బోవు। రెండుజాములరాత్రికి నిండుమదిని
గాల మీరీతిని వృథాగఁ గడప కెపుడు। సార్థక మొనర్చె మానవజన్మ మహా

తే. రమణి బ్రాహ్మణస్త్రీ వలె రాత్రులందు । నన్నము భుజించుటను మాని యెన్నరాని
వ్రతము లొనరించుచుండె సద్భక్తితోడ । విప్రవర్యుల రక్షించె విపులముగను.

సీ. అమలమౌ సద్బుద్ధు లన్నిటి కన్నను దానశీలత్వమును దయయు సతికి
నధికమైనందున నంగనామణి యన్నదానంబులును వస్త్రదానములును
సకలదానంబులు సత్పాత్రులను జూచి చేయుచు సత్కీర్తిఁ జెందుచుండెఁ
బలుక్షేత్రములు గల భరతఖండమునందుఁ గావించె దేవతాకార్యములను
బ్రాఁత దేవాలయములను బాగుపఱిచి । దేవతాక్షేత్రములయందు దివ్యమైన
తనదు నామంబు జను లెల్లఁ దలఁచునట్లు । లేదయో యొకతనచిహ్న మేరుపఱిచె.

చ. చదువుల కున్కిపట్టను మఁ జాల నుతింగను వారణాసిలోఁ
సదయుఁడు విశ్వనాథుఁ డనుసామి వసించెడియాలయంబు నీ
ముదితయె కట్టి యిచ్చె నని ముద్దియసచ్చరితంబులన్ జగ
ద్విదితము గాఁగ వ్రాసిరి కవీశ్వరు లీమె నుతించుచెంతయున్. ౨౨౭.

క. అన్నాతురులకు నీయమ । యన్నముఁ బెట్టింపఁ దలఁచి యాదరమునఁ దా
నన్నము నిడుసత్రంబుల । నెన్నియొ కట్టించి మించె హెచ్చినకీర్తిన్. ౨౨౮.

ఆ. తరుణి దీనజనుల దయఁ జూచుటే కాక । పశువు పక్షి మొదలు బహువిధంపు
జంతుకోట్ల కెల్ల సంతతంబు ననంత । మైనమే ళ్ళొనర్చె నధికదయను. ౨౨౯.

తే. పక్షు లరుదెంచి పొలములపైని వ్రాలఁ । గాంచి కతివాత్మ లైనట్టికాఁపువాండ్రు
రాళ్ళతోఁ గొట్టుటను జూచి రమణి మిగులఁ । దల్లడం బొంది మదిలోనఁ దలఁచె నిట్లు.

ఉ. ఎంతదయావిహీను లని యెన్నఁగ వచ్చును వీరి నయ్యయో
యింతయు జాలి లేక తమకూరతఁ బక్షులపైనిఁ జూపి నొ
ప్పింతురు జీవజంతువులఁ బ్రీతిని జూడక మూఢచిత్తులై
యింతట నైన వీనిశ్రమ లెల్ల నివారణ మేను జేసెదన్. ౨౩౧.

క. అని తలఁచి పంటచేలను । గొని పులుఁగులకొఱకు విడిచెఁ గోమలి దయ యీ
వనితామణియై పుట్టెనొ । యని సంశయ మంది లోకు లద్భుత మందన్. ౨౩౨.

క. నో రెఱుఁగనిపక్షులఁ గని । నారీమణి జాలి నొందినదియై వానిన్
గూరిమి నరసె నహో సతి । నేరీతి నుతింపఁ దగునొ యే నెఱుఁగఁ జుఁడీ. ౨౩౩.

క. కనివిని యెఱుఁగము । మును పక్షులకొఱకు ధాన్యము నొసఁగి దయ వా
రిని బ్రోచినవార్త నిదే । వినఁ గలిగినవార మీమె విమలచరిత్రన్. ౨౩౪.

సీ. పదునేడుకోట్లపై మాడలక్షల । ధనము గల్గియుండి తనదు మదిని
గొప్ప మెఱుఁగ కెపుడుఁ గడు నేర్పు గల్గి తద్ధనమువలనఁ బుణ్యధనముఁ బెంచె.

క. సతి యెయ్యది నిజమని తన। మతి నమ్మెనొ దానినెల్ల మానక యెపుడు
న్నతకృత్యముల నొనర్చుచు। సతతము సద్గోష్ఠి గల్గి సన్నుతి కెక్కెన్. ౨౩౭

క. వనితామణి దయ నిరతముఁ। దనదుశిరోభూషణముగఁ దాల్చినదై తా
ఘనకార్యము లొనరించెను। దనవర్తన మెరుఁగులు సేర్వఁ దగియుండునటుల్. ౨౩౮

సీ. దయ కున్కిపట్టుగాఁ దాఁ గానిపించియు నుగ్రశాసన యద్యొ నువిద మిగులఁ
దనసేవకావళి తనయాజ్ఞ మీఱుచుఁ దప్పు చేసినయెడ దయఁ దలఁపక
ఘోరశిక్ష విధించి వార లెప్పుడుఁ దప్పుదారిఁ బోవక యుండఁ దండనంబుఁ
జేసి వారికి మేలు చేయఁ దలంచుచు భయభక్తులను జూపి బాగు పఱచి
బందిపోటు లొనర్చెడువారిఁ జూచి। మీకు నన్నపానాదులు లేక యున్న
నిచ్చెదను బీళ్ళఁ గొన్నిటి నిపుడు మీకుఁ। గైకొనుండని పల్కెను గలికి దయను.

ఆ. మఱియు వారి కిట్లు మగువ యాజ్ఞాపించెఁ। బ్రజల మోసపుచ్చి బందిపోట్లు
చేయకుండి మఱియుఁ జేయువారలలోనఁ। జేర మనుచు బాస చేయుఁ డీరు.

క. వేయేల రాజ్యమందున। నీయమ పాలించునప్పు డేవిధమగు న
న్యాయము జరుగమి జను లా। పాయము గని యుండి రెదలఁ బ్రమదం బొప్పన్.

క. అంతటఁ గొన్నిదినంబుల। కింతికిఁ గలసుగుణజాల మెల్లెడఁ దెలియన్
సంతస మందుచు నొకకవి। కాంతామణిఁ గూర్చి యొక్క కావ్యము చేసెన్.

తే. కావ్యమును దీసికొని వచ్చి కవివరుండు। పేడె కర్పించి లాభంబుఁ బొందఁ దలఁచి
నెలఁతకడ వచ్చి నిలిచి వినీతితోడఁ। గరయుగంబులు మోడ్చి తాఁ బరమభక్తి.

ఉ. అమ్మ మిము న్నుతించుటకు నర్హతఁ జాలనివాఁడ నయ్యు లో
కమ్మున మీప్రవర్తనము గణ్యత నొందుటఁ గాంచి నాదుచి
త్తమ్మున మీగుణావళినిఁ దప్పక సంస్మరణంబుఁ జేయఁ బా
పమ్ములు నాశమౌ ననుచు వ్రాసితిఁ జండి భవచ్చరిత్రమున్. ౨౪౩

క. అని పల్కి కావ్య మొసఁగిన। వనితామణి స్తుతులఁ జదివి బహుకోపముతో
ననుఁ బొగడఁ దగదు నీ వాఘనుఁ జగుపరమాత్ముఁ బొగడు కడుభక్తి మెయిన్.

శా. అయ్యా నీ విటు సన్నుతింపఁ దగదే నల్పజ్ఞురాలం జుమీ
నెయ్యం బొప్పఁగ సర్వకారణికునిన్ నీచిత్తమం దుంచి నీ
వెయ్యేరీతుల నాతనిం దలఁప నీయిష్టంబు చేకూఱునో
యయ్యారీతుల నాతనిన్ బొగడి నిత్యానందమున్ బొందుమీ. ౨౪౫

క. సకలాధారుండై భువి। సకలముఁ బుట్టించి పెంచి సమయించెడు న
వ్యక్తకలంకు నొకనిమాత్రమె। యకుటిలమతి సన్నుతింప నగు నెల్లరకున్. ౨౪౬

తే. కాన సుజ్ఞాని వగుచు నోకవివరేణ్య! సకలసద్గుణజాలంబు సర్వసాక్షి
యమలవిజ్ఞానమూర్తి యాద్యంతశూన్యుఁ దైనసామి నుతింపుమా యధికభక్తి.

క. ఆతనిఁ గొనియాడిన నీ పాతకములు తొలఁగు జన్మపావన మగు వి
ఖ్యాతి లభించును సుగుణ! ప్రాతము నినుఁ బాయకుండు భయమెు నశించున్.

క. ధర నవివేకు లెఱుంగరు పరమాత్ము నుతింపఁ గల్గుపరమానందం
బరయుఁ బరార్థపరుల్ సుస్థిరమతులై వెలయుధర్మశీలురు దక్కన్. ౨౪౯.

క. అని పల్కి యాతఁ డొసఁగిన తనపైని రచింపఁబడినతత్కావ్యంబున్
గొని నదిలోఁ బడ్వైచెను వనితామణి యీమె పరమపావని కాదే. ౨౫౦.

క. స్తుతిపాఠంబుల కెన్నఁడు మతి నుప్పొంగెడుగుణంబు మానినియొద్దన్
వెతకినఁ గనఁబడనందున సతిధన ముపయోగపడియె సత్పాత్రములన్. ౨౫౧.

క. తనరాజ్యమందు నిర్వురు వనితలు తమనందనులును ప్రాణేశ్వరులున్
జనిపోవుక తనఁ దమధనములను దన కియ్యంగఁ జూచి ముద్దియ పల్కెన్. ౨౫౨.

తే. ఏల నా కొసంగితి రిప్పు డీధనంబుఁ గారణము దెల్పుఁ డన విని వారు భక్తి
నతివకడ నిల్చి ముకుళితహస్తలగుచు విన్నవింపంగఁ దొడఁగిరి వెలఁది కిట్లు. ౨౫౩.

తే. అమ్మ మాయొద్దఁగల ధన మనుభవింప నెవ్వరును లేరు కావున నీధనంబు
మీరు కైకొండు వేగంబ మేముపోయి వారణాసిని నివసియించువార మిఁకను.

తే. పుత్రులను వల్లభులను గోల్పోయి యిచట నొంటరిగ నుండఁజాలమోయువిదవేగ
కాశికాపురిఁ జేరి నిష్కలుషమూర్తి యైనవిశ్వేశ్వరునిఁ గొల్తు మచటనుండి. ౨౫౪.

తే. అమ్మ యీధనం బెల్ల మీయనుపమాన మైన కరుణాతిశయముచే నబ్బె మాకుఁ
గాన వీసొమ్ము మీరలే కరుణతోడఁ గైకొనుఁడు పోయెదము మేము కాశి కిపుడు.

ఆ. అనుచు వారు పల్క నంగనామణి వారిఁ బరమకరుణఁ జూచి పలికె నిట్లు
సంతసంబు గల్గె సతులార మీ రిప్పు డాదిదేవుఁ గొల్తు మనుట వాసు. ౨౫౫.

క. కాని పరమాత్మ మీరలు ధ్యానించుటకొఱకు దూర మగుపురమునకున్
బో నేల జగము నిండిన వానిని వెదకుచును గుడ్డివారలభంగిన్. ౨౫౬.

క. సర్వవ్యాపకుఁడై భువి సర్వంబున నిండియుండు సర్వేశుఁడు తా
సర్వము శాశ్వతమని యెడు గర్వమువిడి కొలువ నతఁడు కరుణించుఁ జుఁడీ. ౨౫౭.
మును ప్రహ్లాదునిఁ బ్రోవను ఘనుఁ డసుభగవంతుఁ డుక్క కంబమునందున్
జననంబై నరసింహుం డను పేరిటఁ ద్రుంపలేదె యాతనితండ్రిన్. ౨౬౦.

క. ఈయితిహాసము చాలదె పాయనికృపతోడ స్వామి భక్తుల కెపుడున్
సాయ మొనర్చుచు నెల్లెడఁ బాయక నివసించియుండువాఁ డని చాటన్. ౨౬౧.

తే. పరమయోగ్యులకో యనసై ధరణి మున్ను। తీర్థయాత్ర లేగ్పించిరి ధీరవరులు
గాని సుజ్ఞాన మెఱుఁగనికపటచిత్తు। లెటకుఁబోయిన సర్వేశు నెఱుఁగలేరు. ౧౭౨

క. తమలోనిశత్రుగణముల। విమలమతిం ద్రుంచి సర్వవిధధర్మములన్
గ్రమముగ జరిపెడు మనుజులు। దమలోఁ గనఁగలరు మోక్షదాయకు నెపుడున్.

తే. కాన మీ రిప్పు డలకాశికాపురికిని। నేగ నావశ్యకంబు లే దీశ్వరుండు
సర్వగతుఁడై సునాత్ముఁడై సర్వసాక్షి।యగుచు వెలుఁగొందుఁ గానమీయాత్మయందు.

తే. మీపతులు సంగ్రహించినమీధనంబు। నేను గైకొన నేర్తునే నీతి మాలి
వట్టియన్యాయ మిది నాకు వలదు ధనము। గైకొనుఁడు పొందు మీయిండ్లకడకు వేగ

ఆ. ధనముతోడ మీకుఁ బనిలేకయున్నను। ప్రాణనాథు లైనవారిపేరు
ధరణి నిల్చువట్లు ధర్మకార్యంబులఁ। జేసి కీర్తిఁ గనుఁడి శీఘ్రముగను. ౧౭౫

ఆ. అనుచుఁ జెప్పి వారి నంపివైచె నహల్య।పరులసొత్తు గడ్డిపఱకవలెను
జూడవలయు ననెడుసుజ్ఞాన మెఱిఁగిన। వెలఁది యాటఁజేసి వేగమునను. ౧౭౬

సీ. ఈరీతిని నహల్య యెల్లసద్గుణముల కాటపట్టగుచుఁ దా ననవరతముఁ
దనరాజ్యమం దుండుజనుల కేబాధలు లేకుండఁ జూచు చ నేకమైన
పుణ్యకార్యంబులఁ బుడమిపై నొనరించి నిఖిలాపదబ్ధుల నిస్తరించి
సర్వేశ్వరుని సదా సంస్మరించుచునుండి యఖిలంబు నాతనియాజ్ఞ యనుచుఁ
బరమధార్మికురాలయి పరఁగుతఱిని। బడఁతియల్లుండు పరలోకవాసుఁ డయ్యె
నట్టిదుర్వార్తవించుఁ దానాక్షణంబ। కూఁతుఁ గనఁబోయె దుఃఖాగ్నిఁ గుమిలి వుడిసి

తే. పోయి పుత్రికామణిఁ జూచి పొలఁతి తాను। జింతచే నోట మాట వచింపలేక
కొంతవడి సేదదేరి తాఁ గూఁతుఁ గాంచి। పలికె దుఃఖోపశమనమాపలుకు లిట్లు.

తే. తల్లి దుఃఖింప నేల యీధరణియందుఁ।బుట్టి సర్వంబుఁ బదపడి గిట్టుటయును
భగవదాజ్ఞ యటం చని భావమందుఁ। దలఁచి ధైర్యంబునొందుట దగును మనకు.

క. ఎన్నిదినంబులు వగచిన। నెన్నఁడు రాఁబోరు దివికి నేఁగినవారల్
చిన్నికుమారి ప్రపంచం। బెన్నఁగ నాటక మటంచు నెఱుఁగుము తెలివిన్. ౧౮౦

క. అని జనని యాదరించిన। విని ముక్తాబాయి మిగుల వినయముతోడన్
జననిని గనుఁగొని యిట్లనెఁ। గనుదోయిని జలము నింపి కడుదుఃఖితయై. ౧౮౧

క. ప్రాణసమానుఁడగు నిజ।ప్రాణేశునిఁ బాసి యిలను బ్రతుకుటకన్నన్
బ్రాణేశునితో నేఁగుట।యే ణాక్షికి ధర్మ మనుట నెఱుఁగవె తల్లీ. ౧౮౨

తే. అనుడు గుండె జల్లనియె నహల్యకపుడు। కంప మొందెను దేహంబు గాల్పువడ్డ
మనసు వికలత నొందఁగ మగువ మరలఁ। దనయ నీక్షించి పల్కెను దైన్యమునను

చ. కనుము భవత్వియోగశిఖి తప్పక నాహృదయంబుఁ జేరి నా
మనసు దహింపఁజేయు నికఁ మానుము నీవిభుతోడ నేగటల్
జనని యభీష్టము న్నిగల సన్మతిఁ దీర్చుటయు న్మహిస్థలిన్
ఘనమగు సద్గ్రమే యగును గావున న న్గరుణింపు మిత్తఱిన్. ౨౭౫.

క. నినుఁ జూచి దుఃఖమెల్లను। దునుమాడితి నీవు గూడఁ దొలఁగెద నన్నన్
మనసు నిలుపఁగ వశంబే। తనయా నను విడిచిపోవఁ దగునే నీకున్. ౨౭౬.

ఆ. అనుచుఁ దల్లి పల్క నాత్మజ యిట్లనె। వినుము మాత నాదువిన్నపంబు
మును జనకుఁడు భ్రాతయును బోయి రిప్పుడు। పతియుఁ గూడఁ బోయెఁ బరమునకును.

తే. ఒకతనూజుఁడు గల్గియు నకట యాతఁ। డరిగె లోకాంతరంబున కమ్మ వినుమి
యుండఁబోని గోలుపోయి నే నిలను బ్రతికి। సార్థకత యేమి చెప్పుమా సత్యముగను.

ఆ. తల్లి నిన్నుఁ జూచి ధరణి నుండెదనన్న। నలువ దేండ్లప్రాయ మరిగె నీకు
నీవు చన్న వెనుక నెయ్యంబుతో నన్ను। నరయువార లెవ్వ రవనిలోన. ౨౭౯.

తే. కరుణఁ జూచెడువార లెవ్వరును లేమి। గౌరవముతోడ బ్రతుకుట కష్టతరము
గౌరవము చెడ్డవెనుక నిక్కము జనులకు। నాత్మహత్యయె మేలుపో యరసిచూడ.

క. కావున నే సహగమనము। గావింపఁ దలంచియుంటిఁ గరుణను నీ వో
పావని నను గృపఁ గని యా। దేవుఁడు రక్షించునట్లు దీవింపు తగన్. ౨౮౧.

క. అని చెప్పి తనదుజననికిఁ। జని ముక్తాబాయి ప్రాణసముఁ డగుపతితో
నొనరిచి సహగమనముఁ దా। జననిని దుఃఖాబ్ధిలోన సరగున ముంచెన్. ౨౮౨.

క. ముద్దులసుత చనె నని యా। ప్రొద్దును జింతించి లోనఁ బొగులుచునుండన్
ముద్దియ దేహంబున రుజ। యద్దయు బాధించె నట్టితటి నయ్యయయో. ౨౮౩.

క. ఎన్నఁగఁ జాలని తాపము। లెన్నియొ గుమిగూడి వచ్చి యీయమధృతినిన్
గ్రన్నన హరియింపఁగఁ దా। నన్నియుఁ బరిమార్చె ధైర్య మనుఖడ్గమునన్. ౨౮౪.

సీ. ఇత్తెఱంగి ముప్పదియేండ్లు లీయమ రాజ్యపరిపాలనముఁ జేసి ప్రజలవలన
నతివ విశుద్ధపుణ్యశ్లోక యనియెడుగౌరవాధిక్యంబు గాంచుచుండి
వసుధలో నన్యాయ్య వర్తను లగురాజు లందఱుఁ గని సిగ్గు నొందునట్టు
లిల నేలి యన్యాయ మెట్టిదో యెఱుఁగక సత్కీర్తిఁ గాంచుచు సంతతంబు
నింతు లెల్లరుఁ దమలోన నిట్టివనిత। వెలసి తమజాతివారిఁ బవిత్రపఱిచె
ననుచు గర్వంబు నొందున ట్లనవరతము। మెలఁగుచుండంగఁ జావు సమీపమయ్యె.

ఆ. పదియు నేడునూర్లపైఁ దొంబదేనవ। యబ్దమున నహల్య యకట మృత్యు
వపహరించె లోక లందఱుఁ దమ పెన్ని। ధాన మఱిగినట్లు తల్లడిల్ల. ౨౮౬.

క. దేవగుణంబు లనేకము। లీవనితకుఁ గల్గియుండు టెల్లరు గని యా
పావని జగదంబయె తా। నీవిధమున నవతరించె నిల నని రెంచుక్. ౨౫

ఆ. అంబ లోకమాత యవతారమై భువి। నేఁడు మనల విడిచి నిర్గల మగు
తనదులోకమునకుఁ దరలె నం చని రంత। చెఱువక్కీర్తి వేఱ చెప్ప నేల? ౨౬

క. అంతట నొకయాలయమున। సంతసమున నీమెత్రిమ స్థాపించి లగక్
సంతతము మహారాష్ట్రు ల। దెంతయు భక్తిని భజించి రేమని చెపుదుక్. ౨౭

క. ఎందఱో రాజులు గల రా। యిందూరుప్రరంబు దొల్లి యేలినవారల్
సుందరివలె సత్కీర్తినిఁ। బొందినవా రొకరు లేరు బుద్ధిఁ దలంపక్.

తే. అబలయై పుట్టి యీయమ యవని యొల్ల। నింత ధర్మంబుతో నేలి యున్నసుగుణ
జాలములఁ గల్గియుండుట సత్యమగునె। యతిశయోక్తులు గా కని యందు రేమొ

ఆ. అట్లు దలఁపఁ గూడ దణుమాత్రమైనను। సతి సుశీల యనుట సత్యమగును
దరుణియుగ్రతకును దగురీతి వర్ణింప। లేమిఁ జింత గల్గె నామనమున. ౩౦

క. వనిత యయి పుట్టి యీసతి। ఘనత వహించినది కానఁ గాంతలకైనిక్
మనగ్రంథము లారోపిం। చిననింద లసత్య మని వచింపం దగుఁ గా. ౩౧

ఉత్సాహము. కొమ్మ యాటె కాక గొల్లకులమునందుఁ బుట్టియుక్
నెమ్మనమున దేవదేవు నిల్పి భక్తిఁ గొల్చి దో
షమ్ము లంట కుండఁ గాంచె సర్వసద్గుణావళిక్
సమ్మదమునఁ జదువుఁ డీమెసచ్చరిత్రఁ జేడియల్. ౩౨

మత్తకోకిల. కూర్మితోడుతఁ జద్వి మీరలు కొమ్మరీతిని సర్వదు
ష్కర్మముల్ దెగటార్చి యెప్పుడు సత్యవాక్యము లాడుచుక్
ధర్మమార్గమునం జరించుచు దైవము న్మది నిల్పుఁ డీ
నిర్మలుం డగుస్వామి మీ కిల నిత్యసౌఖ్య మొసంగెడుక్. ౩౩

శ్రీ

సాధురక్షకశతకము.

ఇది

శ్రీమతి, కొటికలపూడి - సీతమ్మచే

రచియింపఁబడినది.

మొదటి కూర్పు.

చెన్నపురి:

శ్రీ చింతామణి ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1903.

దీనివెల రూ. 0- 2- 0.

E8 --1--04.
రాజ ... ఆంధ్రభాషా
నిలయము హనుమకొండ
WARANGAL వరంగల్

సాధురక్షకశతకము.

ఉ. శ్రీ విలసిల్లఁగా జగముఁ జిత్రముగాఁగ సృజించి పెంచుచున్
జీవదయాపరుం డని సుశీలురచే నుతిగన్నయట్టియో
దేవర నీదుశాసనము దివ్యతరంబుగఁ జెల్లఁ గాక యీ
భూవలయంబులోపలఁ బ్రభూ శరణాగతసాధురక్షకా. ౧

ఉ. హాయిగ నీగుణావళి నహర్నిశమున్ దలపోసి లోన నా
ప్యాయము నొందఁ గోరి యిటు లల్లితిఁ బద్యశతంబు దీని లోఁ
బాయని ప్రేమతోడ నొకపచ్చలహారముగాఁగఁ గొంచు నన్
వేయివిధాలఁ బ్రోవఁ గదవే శరణాగతసాధురక్షకా. ౨

ఉ. పిల్లలు పల్కుపల్కులను బ్రీతిని బ్రాజ్ఞులు తప్పుపట్టన
ట్లెల్లెడ నున్నతప్పులను నేవను జూడక పండితోత్తముల్
చల్లనిచూపుతోడ నిది చక్కఁగ దిద్ది క్షమింతు రంచు నా
యుల్లములోన నమ్మితి నహో శరణాగతసాధురక్షకా. ౩

ఉ. చక్కనికావ్యకన్యకను జాల నలంకృతి చేయ లేమిచే
నెక్కువితాలాతాంగిఁ గని యెల్లకవీశ్వరు లెంతయేనియున్
బక్కున నవ్వి పోదు రనుహాయనిభీతిని బొంది యుండియున్
జిక్కితిఁ జాపలంబునకు శ్రీశరణాగత. ౪

ఉ. భావములోన నిన్నెపుడు భక్తిని గొల్చుచు నుండునట్టినీ
సేవకు లార్తి నొంది మము శీఘ్రమె ప్రోవు మటంచు వేఁడ సం
భావనతోడ వారల నపారకృపామతిఁ బ్రోచునట్టినీ
వే వెర వంచు నమ్మితి మహిన్ శరణాగత. ౫

క. భూమిని గల్గుమానవు లపూర్వము లైనటువంటికార్యముల్
వేమఱుఁ జేసి చూపుచు వివేకము గల్గి చరింపఁ గల్గుటల్
స్వామి భవత్కృపామహిమ బాగుగఁ దెల్పెడుఁ గాన సర్వదా
యీమహి నిన్నె నమ్మితిఁ గదే శరణాగత. ౬

ఉ. వింతగఁ గోరు నెంతయు నభీష్టఫలప్రద నీదుసృష్టి యా
వంతయు మార్పు నొందక యనంతసుఖావహమై జనాళి కే
వంతయుఁ గల్గనీక నిరపాయకరంబుగ నుంటఁ జూడఁగా
నెంతటిదాన నిన్బొగడ నే శరణాగత.

ఉ. బాపురె పాపజాలములపాల్పడి కష్టపడంగ నోప నీ
దాపునఁ జేర్చికొమ్మని సదా నిను భక్తిని గొల్చుచున్న నే
యాపద నంట నీయక హృదంతరమందు వసింపుమయ్య యో
పాపహరుండ వేగమె కృపన్ శరణాగత.

ఉ. చాలఁగ నెల్లవేళల నశాశ్వతసౌఖ్యము లాస చేసి నేఁ
గాలము వ్యర్థపుచ్చితిని గా యిఁక నైనఁ బరంబుఁ గోరి స
చ్ఛీలతఁ బ్రొద్దు పుచ్చి నిను శీఘ్రమె చేరువిధంబుఁ జూపుమా
చాలఁ గృపారసంబిడి వెసన్ శరణాగత.

ఉ. అయ్యయొ లోకసౌఖ్యముల నన్నిటి నాదటఁ గోరి వాని నే
నెయ్యెడఁ బాసి యుండుట సహింపక నిన్నుఁ దలంపకుంటి నో
యయ్య యశాశ్వతంబు లగునట్టిసుఖంబుల గాసిఁ జెందు నా
కియ్యెడ జ్ఞానదాన మిడవే శరణాగత.

ఉ. దేవర నే సువిద్యలను దేటి పవిత్రత నొంది వేగమే
యేవిధి నైన సత్క్రియల నెంతయు భక్తిని నాచరించి నీ
సేవకురాలనై నిను సుశీలతఁ జేరి శుభంబు నొందున
ట్లీవిక నన్నొనర్పఁ గదవే శరణాగత.

ఉ. తల్లియుఁ దండ్రియు న్గురువు దైవము సర్వము నీవె యంచు నా
యుల్లములోన నమ్మితిని నో పరమేశ్వర భక్తవత్సలా
కల్లలు గావు నానుడులు గాదన కెంతయు నాదరింపుమీ
చల్లనిచూపుతో నను వెసన్ శరణాగత.

ఉ. భూమిని గల్గుసర్వము నభోమణియున్ శశితారకాదులున్
స్వామి భవద్గుణామృతము బాగుగఁ ద్రావఁగ నిచ్చు నాకు నిం
కేమి కొఱంత నిన్నె మది నెప్పుడు నమ్మి భజింతు నయ్య యో
ధీమహితా కృపాజలనిధీ శరణాగత.

ఉ. ఎల్లెడ నిండి యుండి పరికింపఁగ రూపము లేక సర్వదా
చల్లనిదృష్టితో సుజనసంతతి వర్ధిలఁ జేయు దీవు ని

సాధురక్షక శతకము.

న్నెల్లపుడు న్దలంతు మది నెంతయుఁ బాయనిభక్తితోడ నా
యుల్లము శుద్ధి చేయఁ గదె యో శరణాగత.

ఉ. భూతదయార్ద్రభావమును భూరివివేకము ధర్మచింతయున్
నీతియు సత్యసంధతయు నిత్యము నామదిఁ బాయకుండ సం
ప్రీతి నొనర్చి కావవె పవిత్రుఁడ వైనమహానుభావ నా
నేత వటంచు నమ్మితిని నే శరణాగత.

ఉ. ఓపరమేశ! యోవరద! యోసుగుణాకర! దీనరక్షకా!
పాపి నటంచు నాయెడ నపారపుఁగిన్క వహించకుండ నీ
దాపునఁ జేర్చికొందు వని తప్పక నామదిలోన నమ్మితిన్
బ్రాపయి నిల్చి కావవె కృపన్ శరణాగత.

ఉ. స్వామి మదీయమానస మసారపుసౌఖ్యములందుఁ జిక్కి నా
కేమిలో అంత భోగము లనేకము గల్గె సుఖింతు నంచు ముం
దేమయి పోదునో యనుచు నించుక యెంచదు తెల్వి లేమిచే
నోమహనీయ జ్ఞాన మిడుమో శరణాగత.

ఉ. కాయ మశాశ్వతం బనుచు గట్టిగ నమ్మి నినుం భజించి యా
ప్యాయన మొందఁ గల్గెడునుపాయము దెల్పు మటంచు నిన్ను నే
